ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఏప్రిల్ 7, 2026 | సంపుటి - 22 | సంచిక 190 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

- అమలు దిశగా కీలక అడుగులు వేస్తున్నాం
- పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేళ ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 6(నినాదం):**

భారతీయ జనతా పార్టీ కీలక ఎజెండా లైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం, ఒకే ఎన్నికలను అమలు చేసే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దీనిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయని, సానుకూల పురోగతి కూడా కనిపిస్తోందని పేర్కొన్నారు. భాజపా 47 వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన వర్చువల్‌గా పాల్గొని మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ల అంశాన్ని 1994లోనే భారతీయ జనతా పార్టీ లేవనెత్తిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు.




### నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల పక్రియ

అర్హులందరికీ కార్డుల జారీ

సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్.ప్రియాంక

హైదరాబాద్, నినాదం: జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల పక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. 2



### 9మంది పోలీసులకు ఉరిశిక్ష

మధురై కోర్టు సంచలన తీర్పు

తమిళనాడులో తండ్రీకకొడుకుల లాకప్‌డెత్ కేసులో..

చెన్నై, నినాదం:లాకప్ డెత్ కేసులో మధురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బాధ్యులైన 9మంది పోలీసుకలు ఉరిశిక్ష విధిస్తూ తీర్పుని ఇచ్చింది. తమిళనాడులోని తూతుకుడి జిల్లా సాతాన్‌కుళంకు చెందిన తండ్రీ కుమారుల లాకప్ డెత్ కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు వెలువరించింది.




2

### రాష్ట్రపతి వద్దకు అమరావతి బిల్లు

పరిశీలన అనంతరం సంతకం చేసే అవకాశం

న్యూఢిల్లీ, నినాదం: రాజధాని అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు`2026.. సోమవారం రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది.

### పన్నుల ఎగవేతపై సీరియస్

రెవన్ పోర్టల్ అభివృద్ధికి నిర్ణయం 2

## హార్ముజ్ జలసంధిని వెంటనే తెరవండి

## లేదంటే ఇరాన్‌ను సర్వనాశనం చేస్తాం



- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వార్నింగ్ • టెహ్రాన్‌పై తీవ్రపదజాలంతో విమర్శలు • లెక్కచేయకుండా ప్రతిదాడులకు దిగుతోన్న ఇరాన్

*అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై బూతులతో రెచ్చిపోయారు. తాను ఎంతగా హెచ్చరించినా హార్ముజ్ జలసంధిని ఇరాన్ తెరవకపోవడంతో ట్రంప్ తీవ్ర ఆవేశానికి లోనయ్యారు. ఈ సందర్భంగా తన సోషల్ మీడియా అకౌంట్ ట్రూత్ వేదికగా ఇరాన్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు.*

**వాషింగ్టన్,ఏప్రిల్ 6(నినాదం):**

హార్ముజ్ జలసంధిని తెరవకుంటే ఇరాన్‌పై భీకర దాడులు తప్పవని హెచ్చరించారు. మంగళవారం పవర్ ప్లాంట్ డే. బ్రిడ్జి డే. అన్నీ కలిపి ఇరాన్‌లోనే జరుగుతాయి. దీనికేదీ సాటిరాదు. హార్ముజ్ జలసంధిని తెరవండి. లేకుంటే ఇరాన్‌లో కాదు. నరకంలో ఉన్నట్లే. చూస్తూ ఉండండి. అల్లాను ప్రార్థించండి అంటూ ట్రంప్ పేర్కొన్నాడు. అంతేకాదు.. ఇందుకోసం రాయలేని రీతిలో బూతు పదాల్ని వాడాడు. హార్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాల్సిందే అని ఇరాన్‌కు ఇప్పటికే ట్రంప్ హెచ్చరిక జారీ చేసిన సంగతి తెలిసిందే. తాను చెప్పినట్లు చేయకపోతే ఇరాన్‌లోని బ్రిడ్జిలు, పవర్ ప్లాంట్లపై దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. 2లో..

### ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ

దాడుల్లో టెహ్రాన్ ఇంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ మృతి



టెహ్రాన్, నినాదం: ట్రంప్ బెదిరింపుల వేళ ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ తగిలింది. అమెరికా`ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రివల్యూషనరీ గార్డ్స్ ఇంటెలిజెన్స్ చీఫ్ మజీద్ ఖాదేమీ మరణించారు. ఈ విషయాన్ని ఐఆర్‌జీసీ ధ్రువీకరించింది. 2లో..

### యుద్ధం ముగించే దిశగా చర్యలు

- 45రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన
- అంతర్జాతీయ మీడియాలో కథనాలు
- అమెరికా రెస్క్యూ ఆపరేషన్ సాహసోపేతం
- ట్రంప్‌కు నెతన్యాహు ప్రశంసలు
- ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులు నిలిపివేత
- ఎయిర్ ఇండియా వెల్లడి

2



## ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా

- తుమ్మడిహట్టి నిర్మించి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం
- బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి
- ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన
- త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు
- పర్యాటకంగా, పారిశ్రామికంగా జిల్లా అభివృద్ధి
- జిల్లా అభివృద్ధిని విస్మరించిన గత పాలకులు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- పిప్రిలో రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ

వివరాలు 2

**ఆదిలాబాద్,ఏప్రిల్ 6(నినాదం):**

గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు పిప్రి నుంచే

### బాసర జ్ఞానసరస్వతి క్షేత్రానికి నూతన వైభవం

- బాసర జ్ఞానసరస్వతి ఆలయ విస్తరణ
- రూ.225 కోట్లతో అధునాతనంగా పునర్నిర్మాణం
- ఆధునీకరణ పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన
- ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహణ
- మనవడికి అక్షరాభ్యాసం చేయించిన సీఎం



**నిర్మల్ ప్రతినిధి, బాసర, (నినాదం):**

దక్షిణ భారతదేశంలోనే అత్యంత విశిష్టమైన, చదువుల తల్లి కొలువైన ఏకైక పుణ్యక్షేత్రం బాసర జ్ఞాన సరస్వతీ ఆలయ అభివృద్ధిలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆలయ విస్తరణ, ఆధునీకరణ పనులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం అత్యంత వైభవంగా శంకుస్థాపన చేశారు.

### థార్ ఎడారిలో ముడిచమురు ఉత్పత్తి పెంపు

- పశ్చిమాసియాయుద్ధ సంక్షోభం నేపథ్యంలో..
- భారత ప్రభుత్వం కీలక నిర్ణయం



వివరాలు 2

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 6(నినాదం):**

అమెరికా`ఇరాన్ యుద్ధ సమయం వల్ల చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఏర్పడింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలు పెట్రోల్, డీజిల్ కోసం అల్లాడుతున్నాయి.

### ఓటర్ జాబితా అప్‌డేట్‌కు గడువు

సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం 2

న్యూఢిల్లీ, నినాదం: పశ్చిమ బెంగాల్ ఓటరు లిస్ట్ అప్‌డేట్‌కు సుప్రీం కోర్టు ఒకరోజు గడువు విధించింది. సమగ్ర సవరణ (ఎసఐఆర్)ను పునఃపరిశీలించాలని ప్రత్యేక విస్తృత పునర్విచారణ ట్రైబ్యునల్స్‌ను ఆదేశించింది.

### మోసాల్లో ఆరితేరిన గోల్డ్ రాజా

- కోట్లలో లాభాలు అంటూ పెట్టుబడులు
- లెక్కలు చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్న వైనం
- తోటి వ్యాపారుల ఫిర్యాదుతో బయటపడ్డ బాగోతం
- హంగులు చూపించి అందర్నీ మోసం చేశారంటూ గగ్గోలు
- చైర్మన్ నాకే దక్కుతుందంటూ మరికొందరి దగ్గర వసూళ్లు
- ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్న లిక్కర్ డాన్ వ్యవహారం

**ఇల్లందు, ఎప్రిల్ 6(నినాదం):**

మనోడు వచ్చాడంటే హంగులు, రంగురంగుల కార్లు.. జిగేల్‌మని మెరిసే ఆభరణాలు ఇవన్నీ చూసి ఎవరైనా అవాక్కవాల్సిందే..!! కానీ అసలు బాగోతం బయటకొస్తే కానీ తెలీదు అది గోల్డ్ కాదు.. వసూళ్లు చేసి పెట్టుబడుల పేరుతో దండుకుని అనుభవించేదని..!! ఇతగాడి బాగోతం పోలీస్ స్టేషన్‌కు చేరగా, ఆ సంగతి తెలిసిన ఇల్లందు జనం ఒక్కసారిగా నివ్వెరపోయారు. ఆయనే కొండపల్లి గణేష్ అలియాస్ సిండికేట్ గణేష్, అలియాస్ లిక్కర్ డాన్ అలియాస్ బంగారు రాజా. ఈయన చేసిన మోసాలు.. చెప్పిన మాటలు.. చేస్తున్న చేష్టలన్నీ స్వతహాగా బిజినెస్ పార్ట్నర్స్ వెల్లడించిన తీరును చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఒకటి కాదు రెండు కాదు కోట్ల రూపాయలు సన్నిహితులు, స్నేహితులు, వ్యాపార భాగస్వాముల నుంచి రాబట్టుకొని లిక్కర్ దందాతో మొదలైన గణేష్ వ్యాపార సామ్రాజ్యం రియల్ ఎస్టేట్, ఇసుక, నేడు మీడియా రంగంలో సైతం ప్రవేశించి చక్రం తిప్పే స్థాయికి ఎదిగిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

5



కొండపల్లి గణేష్.

## రైస్ మిల్లు బాధ్యులపై పోలీసుల చర్యలు

### గజ్జెల నరేష్ సహా ఏడుగురిపై కేసు

### ఎట్టకేలకు వివరాలు వెల్లడించిన పోలీసులు

**కాగజ్ నగర్, ఏప్రిల్ 6(నినాదం):**

కాగజ్ నగర్ వేంపల్లిలో గల దుర్గాభవాని రైస్ మిల్లులో గత నెల 31 న రేషన్ బియ్యాన్ని స్మగ్లింగ్ చేస్తూ దాని బాధ్యులు పట్టుబడ్డారు. ఈ మేరకు గజ్జల నరేష్, పప్పుల వెంకటేశ్వర్లు, వజ్రమ్మ, వేణుగోపాల్, కొప్పుల హిమబిందు, కాచం శోభారాణి, తోడూరు కవిత అహకారం కాళిదాసు మొదలగువారిపై అదేరోజు చీటింగ్,7 ఆఫ్ ఇ ఆక్ట్ కింద కేసులు నమోదుచేసినట్లు సోమవారం పోలీసులు తెలిపారు.

- రేషన్ బియ్యం పట్టివేత
- పోలీసు, ఎన్ ఫోర్స్మెంట్ అధికారుల దాడులు
- వేరువేరు ఘటనల్లో 21.18 క్వింటాళ్ల బియ్యం లభ్యం
- 3 ఆటోలు సీజ్, ముగ్గురి రిమాండ్
- అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు
- కాగజ్ నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ హెచ్చరిక



కాగజ్‌నగర్‌లోని రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పోలీసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు.ఇందులో భాగంగా మొత్తం 21.18 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మూడు ఆటోలను సీజ్ చేసి, ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఆదివారం సాయంత్రం నిర్వహించిన తనిఖీల్లో మూడు ఆటోల్లో అక్రమంగా తరలిస్తున్న 18 క్వింటాళ్ల బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. స్థానిక కార్డుదారుల నుంచి తక్కువ ధరకు సేకరించి మహారాష్ట్రకు తరలిస్తున్న ముఠాను గుర్తించారు.వీరిలో సయ్యద్ సికిందర్ అలీ, షేక్ ఖాజా మొహినుద్దీన్, షేక్ ఆరిఫ్‌లను అరెస్ట్ చేశారు. వీరిని సోమవారం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. ఇక గోల్ మార్కెట్ ప్రాంతంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేసి, నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన 3.18 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో మహమ్మద్ సర్ఫరాజ్‌పై 6-A కేసు నమోదు చేసి, నివేదికను పై అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వహీదుద్దీన్ మాట్లాడుతూ పేదల కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అక్రమాలపై సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు.



## ఆదిలాబాద్‌కు గోదావరి నీరు పారిస్తా

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని ఆయన చెప్పారు. ఆదిలాబాద్ ప్రజలు అమాయకులే కాదు.. నిరంకుశత్వంపై పోరాడిన వీరులంటూ జిల్లా వాసులపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ముఖ్యమంత్రి, పలువురు మంత్రులు పర్యటించారు. ఈ సందర్భంగా రూ.695 కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రగతి పాలన బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే హద్దులు మారుస్తాం. కాళేశ్వరం కూలేశ్వరం అయ్యింది. గత పాలకులు తుమ్మిడిహెట్టిని పక్కనపెట్టి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్‌కు నీళ్లిస్తాం' అని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆదిలాబాద్ దూరంగా ఉంది. కేసులు, అక్రమ నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాడే అధికారంలోకి వచ్చాం. విపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా కాంగ్రెస్ ప్రభుత్వం చూడదు. బీజేపీ, బీఆర్ఎస్ మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. గతంలో ముఖ్యమంత్రి వస్తుంటే విపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేసేవారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధులు ఇస్తున్నాం. మేం పార్టీలు చూడకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలు చూడటం లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు. కానీ మేం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులే కాదు. నిరంకుశత్వం వి□ద్ధ పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. రేషన్‌కార్డులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు,కొండా సురేఖ, ఎంపీ గోడం నగేశ్, స్థానిక ఎమ్మెల్యే పేలే మహేశ్వర్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలు

ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కట్టుబడి ఉందని తెలిపారు. 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు జరిగే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తామని మోదీ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ హయాంలో ఎమర్జెన్సీ, ప్రతిపక్షాలపై దాడులు వంటి ఎన్నో అణచివేతలు భాజపా కార్యకర్తలు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉత్సాహపరిచేలా పలు అంశాలను పేర్కొన్నారు. మన కార్యక్రమం చురుగ్గా ముందుకెళుతోంది. ఉమ్మడి పౌరస్మృతి, జమిలి ఎన్నికలపై తీవ్రంగా చర్చలు జరుగుతున్నాయి. మంచి పురోగతి కనిపిస్తోంది. అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి భాజపా కట్టుబడి ఉంది. బ్రిటీష్ కాలం నాటి చట్టాలను రద్దు చేశాం. కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. జనరల్ కేటగిరీలో 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం, అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటివి చేపట్టాం అని ప్రధాని మోదీ అన్నారు. 'ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని చాలా మంది వాదించారని, కానీ దాన్ని చేసి చూపించామని ప్రధాని మోదీ అన్నారు. ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని భావించారని, కానీ రద్దు చేసి చూపించామని అన్నారు. అలాగే, ఎన్డీయే కూటమి కూడా 25 ఏళ్ల పూర్తి చేసుకుందని ప్రధాని మోదీ అన్నారు. ప్రజల కోసం, జాతి ప్రయోజనాల కోసం ఈ కూటమి పని చేస్తోందన్నారు.

## నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ

దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూటినీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రిడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్‌లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

## 9మంది పోలీసులకు ఉరిశిక్ష

తొమ్మిది మంది తమిళనాడు పోలీసులకు మరణశిక్ష విధించింది. 2020 జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన సమయానికి మించి మొబైల్ షాప్ నడిపారన్న ఆరోపణలతో యజమాని జయరాజ్, ఆయన కుమారుడు బెనిక్స్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కస్టడీలో ఉన్న వారిని తీవ్రంగా హింసించడంతో ఇద్దరూ చనిపోయారు. ఈ ఘటనకు పాల్పడిన తొమ్మిది మంది పోలీసులపై ఉన్నతాధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. కొవిడ్ కారణంగా 2020లో దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించిన విషయం తెలిసిందే. అదే ఏడాది జూన్ 19న లాక్‌డౌన్ సమయంలో అనుమతించిన దానికంటే ఎక్కువ సేపు మొబైల్ షాప్ తెరిచి ఉంచినందుకు స్థానిక వ్యాపారి జయరాజ్, అతడి కుమారుడు బెనిక్స్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వారిద్దరినీ సత్తాన్‌కులం పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి.. ఆ తర్వాత జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. జూన్ 23న కొన్ని గంటల వ్యవధిలో ఇద్దరూ మరణించారు. పోలీసులు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టి హింసించడం వల్లే వారు చనిపోయారని కుటుంబసభ్యులు ఆరోపించారు. దీంతో ఆ సమయంలో డ్యూటీలో పోలీసులను సీబీఐ అధికారులు అరెస్టు చేసి, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో తండ్రీ కుమారులపై పోలీసులు మోపిన అభియోగాలు కూడా అబద్ధమని తేలింది. ఈ కేసులో ఒక మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన వాంగ్మూలం కీలకంగా మారింది. తండ్రీకొడుకులపై రాత్రంతా దాడి జరిగిందని.. స్టేషన్‌లోని బల్లలు, లాఠీలపై రక్తపు మరకలు ఉన్నాయని ఆమె వెల్లడించింది. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు సీసీటీవీ రికార్డింగ్‌లు ప్రతిరోజూ ఆటోమేటిక్‌గా డిలీట్ అయ్యేలా పోలీసులు సెట్ చేసినట్లు అధికారులు గుర్తించారు. పోలీసులు పెట్టిన హింస వల్లే తండ్రీకుమారులు మరణించినట్లు ధ్రువీకరించారు. నాటి నుంచి ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది.

## రాష్ట్రపతి వద్దకు అమరావతి బిల్లు

న్యూఢిల్లీ, నినాదం: రాజధాని అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించే దిశగా కీలక ముందడుగు పడింది. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు`2026.. సోమవారం రాష్ట్రపతి భవన్‌కు చేరుకుంది. లోక్ సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది. పరిశీలన, న్యాయ నిపుణులతో సంప్రదింపుల అనంతరం రాష్ట్రపతి ఆమోదం తెలపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం అనంతరం ఇది చట్టరూపం దాల్చనుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ 2026 బిల్లుకు పార్లమెంట్ ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. సుమారు ఐదు గంటల పాటు లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లుపై చర్చలు జరిగాయి. ఎలాంటి సవరణలు లేకుండానే బిల్లుకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. ఉభయ సభల ఆమోదం తర్వాత లోక్‌సభ సచివాలయం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపింది. ఇవాళ రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి పరిశీలనలో ఉంది. రాజ్యగ నిబంధనల ప్రకారం న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం రాష్ట్రపతి సంతకం చేయనున్నారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత హిందీ, ఆంగ్ల భాషల్లో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది.

## పన్నుల ఎగవేతపై సీరియస్

**హైదరాబాద్ ఏప్రిల్ 6(నినాదం):**

పన్నుల ఎగవేతను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సీఎస్ నేతృత్వంలో రెవెన్యూశాఖ విభాగాల కార్యదర్శులతో అధ్యయన కమిటీని నియమించింది. ఆదాయం తెచ్చే శాఖలన్నింటినీ కలిపి 'రెవన' పోర్టల్ అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. శాఖల మధ్య డేటా మార్పిడి, పర్యవేక్షణకు పోర్టల్ రూపకల్పనపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. స్థానిక సంస్థలు వినోదపు పన్ను వసూలు, యూపీఐ, పీవోఎస్ లావాదేవీలపై నిఘా పెట్టేలా కొత్త చట్టం ఏర్పాటు తదితర అంశాలపై అధ్యయనం చేయనుంది. 30 రోజుల్లో ప్రాథమిక, 60 రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వనుంది.

# బాసర జ్ఞానసరస్వతి క్షేత్రానికి నూతన వైభవం

సుమారు రూ.225 కోట్ల భారీ అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనుల ద్వారా బాసర క్షేత్రాన్ని అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించింది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ ముఖ్యమంత్రి స్వయంగా పారతో భూమిని తవ్వి ఈ చారిత్రాత్మక నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.

**మూడు రెట్లు పెరగనున్న ఆలయ విస్తీర్ణం**

ప్రస్తుతం బాసర ఆలయ ప్రాంగణం కేవలం 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఉంది. దీనివల్ల వసంత పంచమి, దేవీ నవరాత్రుల వంటి పర్వదినాల్లో భక్తుల రద్దీని నియంత్రించడం అధికారులకు కష్టతరంగా మారుతోంది. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు, ఆలయ విస్తీర్ణాన్ని ఏకంగా 60 వేల చదరపు అడుగులకు పెంచాలని ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసింది. ఇందులో భాగంగా నూతనంగా గర్భాలయ శిఖరాలు, విశాలమైన అర్ధమండపాలు, మహా మండపాలతో పాటు భక్తులు ప్రదక్షిణలు చేసేందుకు వీలుగా అత్యంత సుందరమైన మాడవీధులను నిర్మించనున్నారు. భక్తులకు అవసరమైన క్యూ కాంప్లెక్స్‌లు, విశ్రాంతి గదులు, ఇతర మౌలిక సదుపాయాలను కూడా ఈ నిధులతోనే పూర్తి చేయనున్నారు.

**గోదావరి పుష్కరాల నాటికి పూర్తి కావాలి - సీఎం ఆదేశం:**

వచ్చే ఏడాది రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ లోపే ప్రధాన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. "పుష్కరాల నాటికి బాసరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు. ఆలయ పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా అంతే ముఖ్యం" అని ఆయన అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి పర్యవేక్షణ కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖకు సూచించారు. శంకుస్థాపన అనంతరం అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందజేస్తూ, రేవంత్ రెడ్డి హయాంలోనే అమ్మవారికి ఇలాంటి గొప్ప సేవలు అందడం శుభపరిణామమని కొనియాడారు.

**ప్రముఖుల సమక్షంలో చారిత్రాత్మక ఘట్టం**

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. వీరితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎంపీలు జి. నగేష్, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, వెడ్మ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విఠల్, అంజిరెడ్డి మరియు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. స్థానిక నేతలు ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీహరి రావు, నారాయణ రావు పటేల్, గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ కూడా ఈ వేడుకలో భాగస్వాములయ్యారు. బాసర పర్యటన ముగించుకున్న అనంతరం ముఖ్యమంత్రి బృందం ఆదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామంలో నిర్వహించే ఇతర అధికారిక కార్యక్రమాలకు బయలుదేరి వెళ్లింది. ఈ భారీ ప్రాజెక్టుతో బాసర క్షేత్రం తెలంగాణకే కాక దేశానికే ఒక మకుటాయమానంగా నిలవబోతోంది.



**బాసరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనుమడి అక్షరాభ్యాసం:**

**చదువుల తల్లి సన్నిధిలో అక్షర స్వీకారం**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బాసర పర్యటన అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రారంభమైంది. సోమవారం ఉదయం కుటుంబ సమేతంగా బాసర చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ అధికారులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి తన మనుమడు రియాన్ష్ (అలియాస్ రుద్ర దేవ్)కు జ్ఞాన సరస్వతీ అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాసం చేయించారు.ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ మహారాజ్ పర్యవేక్షణలో ఈ వేడుక శాస్త్రోక్తంగా జరిగింది. చిన్నారి రుద్ర దేవ్‌తో పలక, బలపం పట్టించి అక్షరాలు దిద్దించారు. ఈ అపూర్వ ఘట్టాన్ని ముఖ్యమంత్రి దంపతులు, వారి కుమార్తె నైమిశా రెడ్డి , అల్లుడు ఎంతో భక్తిశ్రద్ధలతో వీక్షించారు. అక్షరాభ్యాసం అనంతరం వేద పండితులు ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ వేడుకలో రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బొజ్జు పటేల్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. మనవడి అక్షరాభ్యాసం ముగించుకున్న అనంతరం ముఖ్యమంత్రి ఆలయ విస్తరణ పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# హార్ముజ్ జలసంధిని వెంటనే తెరవండి

తీవ్రంగా గాయపడిన తమ ఎఫ్`15 యుద్ధ విమాన సిబ్బందిని ఇరాన్‌లోని పర్వత ప్రాంతాల నుంచి రక్షించామని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. పగటి పూటే.. దాదాపు ఏడు గంటలపాటు శ్రమించి ఈ రెస్క్యూ ఆపరేషన్ చేశామన్నారు. పౌరులకు, విమానాలకు ఎక్కువ ప్రమాదం ఉండే ఇలాంటి ఆపరేషన్ చాలా అరుదని చెప్పారు. అయితే, ట్రంప్ హెచ్చరికను ఇరాన్ తేలికగా తీసుకుంది. మరోవైపు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తున్నాయి. ఇరాన్ కూడా కువైట్, బహ్రెయిన్‌లోని చమురు కేంద్రాలపై దాడులు చేస్తోంది. అలాగే, తమ దేశంలోని పౌర కేంద్రాలపై దాడులు చేస్తే తాము కూడా మరింత బలంగా దాడి చేస్తామని ఇరాన్న ఇప్పటికే హెచ్చరించింది. ఇంకోవైపు ఇజ్రాయెల్ దళాలు లెబనాన్ రాజధాని అయిన బీరుట్‌పై దాడులు చేస్తున్నాయి. అలాగే, ఆదివారం అమెరికాకు చెందిన యుద్ధ విమానాల్ని కూల్చివేశామని ఇరాన్ తెలిపింది. సీ`130 అనే రెండు రవాణా విమానాల్ని, రెండు బ్లాక్ హ్యాక్ అనే హెలికాప్టర్లను కూల్చినట్లు తెలిపింది. మరోవైపు అణు ఆధారిత విద్యుత్ క్షేత్రాలపై దాడుల వల్ల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సివస్తుందని ఇరాన్ ఆందోళన వ్యక్తం చేసింది. రేడియో ధార్మిక పదార్థాలు భూ, జలాలు, వాతావరణంలోకి విడుదలయితే ఇరాన్‌తో పాటు ఇరాన్ ఆవల కూడా మానవ, పర్యావరణ విపత్తులకు దారితీయవచ్చునని పేర్కొంది. అందువల్ల అమెరికా, ఇజ్రాయిల్ తమ దేశంలోని అణు విద్యుత్ స్థావరాలను లక్ష్యం చేసుకొని చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండించాల్సిందిగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియా గుటెర్రెస్‌కు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఒక లేఖ రాశారు. ఈ లేఖను ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఇరాన్‌లో పని చేస్తున్న ఏకైక అణు విద్యుత్ ప్లాంటుపై పదే పదే జరుగుతున్న దాడులు పశ్చిమాసియాలో మానవ, పర్యావరణ ప్రమాదాలకు దారితీస్తాయని అరాగ్చీ హెచ్చరించారు. బుషెహర్ స్థావరంపై జరుగుతున్న దాడులను సహించలేని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. రేడియో ధార్మిక పదార్థాలు కలుషితమైతే ఇరాన్ సరిహద్దులకు ఆవల కూడా తీవ్ర పరిణామాలు తప్పవని ఆందోళన వ్యక్తం చేశారు. బుషెహర్ ఎ□`లాంటుపై నాలుగుసార్లు దాడి జరిగిందని సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్ ద్వారా ఆయన తెలియజేశారు. రేడియో ధార్మిక పదార్థాలు విడుదలైన పక్షంలో టెహ్రాన్ కంటే గల్ఫ్ సహకార మండలి సభ్య దేశాలకే ముప్పు ఎక్కువ అని చెప్పారు. ఇరాన్ యుద్ధం కారణంగా పెరుగుతున్న చమురు ధరలతో లాభాలు దండుకుంటున్న ఇంధన కంపెనీలపై పన్నులు విధించాలని ఐదు యూరోపియన్ దేశాల ఆర్థిక మంత్రులు సూచించారు. ఈ మేరకు జర్మనీ, ఇటలీ, స్పెయిన్, పోర్చుగల్, ఆస్ట్రియా దేశాల ఆర్థిక మంత్రులు ఈయూ కమిషన్‌కు ఓ లేఖ రాశారు. 'మన మంతా సంఘటితంగానే ఉన్నామని, చర్య తీసుకునేందుకు సిద్ధమేనని సంకేతం పంపడానికి ఇలాంటివి అవసరం' అని వారు అభిప్రాయపడ్డారు. చమురు కంపెనీలపై భారీగా పన్నులు విధించడం ద్వారా సామాన్య ప్రజలపై భారం తగ్గుతుందని వారు తెలిపారు. దక్షిణ లెబనాన్‌లో ఐరాస శాంతి పరిరక్షక కేంద్ర కార్యాలయానికి చెందిన 17 నిఘా కెమేరాలను ఇజ్రాయిల్ ధ్వంసం చేసింది. కోస్తా ప్రాంతంలోని నఖురా పట్టణంలో ఏర్పాటు చేసిన ఈ కెమేరాలను ఇజ్రాయిల్ దళాలు ధ్వంసం చేశాయని లెబనాన్‌లో ఐరాస తాత్కాలిక దళాల (యునిఫిల్) ప్రతినిధి కండిస్ అర్డియల్ తెలిపారు. పట్టణంలో తిష్ట వేసిన ఇజ్రాయిల్ సేనలు అక్కడి భవనాలను పెద్ద సంఖ్యలో నేలమట్టం చేశారని ఆమె అన్నారు.

## ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ

అయితే ఆయన ఎక్కడ హతమయ్యాడనేది వెల్లడించలేదు. టెహ్రాన్‌లోని నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని సోమవారం ఉదయం ఈ దాడులు చోటుచేసుకున్నాయి. అమెరికన్`జియోనిస్ట్ శత్రువు తెల్లవారుజామున జరిపిన క్రిమినల్ టెర్రరిస్ట్ దాడిలో తమ ఇంటెలిజెన్స్ చీఫ్ మేజర్ జనరల్ మజీద్ ఖాదేమీ మరణించారని, ఆయన తన ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక వ్యక్తి అని ఐఆర్‌జీసీ వెల్లడించింది. గత ఏడాది జూన్ 12న ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో జనరల్ మమహ్మద్ కజేమీ మరణించడంతో ఆయన స్థానంలో మజీద్ ఖాదేవి బాధ్యతలు చేపట్టారు. ఇజ్రాయెల్`అమెరికా సోమవారం నాడు జరిపిన భారీ దాడుల్లో 25 మందికి పైగా మరణించారు. ప్రతిగా ఇజ్రాయెల్, గల్ఫ్ అరబ్ పొరుగుదేశాలపై ఇరాన్ క్షిపణి దాడులు జరిపింది. ఫిబ్రవరి 28 ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించడంతో ఆ దాడుల్లో ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించారు. అనంతరం ఇరాన్ అత్యున్నత భద్రతాధికారి అలీ లారీజాన్ మరణం ఇరాన్‌కు మరో గట్టిదెబ్బ అయింది. మార్చి 17న నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్, ఆయన కుటుంబ సభ్యులను అమెరికా`ఇజ్రాయెల్ సంయుక్త బలగాలు మట్టుబెట్టాయి. అమెరికా`ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తీవ్రమైంది. ఈనెల 6లోగా హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవాలని, లేదంటే ఇరాన్‌ను సర్వనాశనం చేస్తామని ట్రంప్ డెడ్‌లైన్ విధించారు. గడువు ముగుస్తుండటంతో ఇదే చివరి అవకాశం అంటూ ట్రంప్ మరో
రోజు గడువును పొడిగిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు.

## యుద్ధం ముగించే దిశగా చర్యలు

న్యూఢిల్లీ, నినాదం:
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరదించే కాల్పుల విరమణ ప్రతిపాదనలను యూఎస్, ఇరాన్ పరిశీలిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరు వర్గాలు 45 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించేలా ముసాయిదా ప్లాన్‌ను మధ్యవర్తులు సిద్ధం చేసినట్టు మీడియా సంస్థ యాక్సియోస్ తెలిపింది. రెండు దశల్లో ఈ ప్లాన్‌ను అమలు చేసేలా ప్రణాళికలు రెడీ అయినట్టు పేర్కొంది. ఇరు దేశాల మధ్య రాజీ కుదిర్చేందుకు పాకిస్థాన్, ఈజిప్టు, తుర్కియే, గల్ఫ్ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, యూఎస్ ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్‌తో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ చర్చలు జరుపుతున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయని రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. ఇరాన్ విదేశాంగ శాఖా మంత్రితో కూడా ఆసిమ్ మునీర్ కాల్పుల విరమణపై చర్చిస్తున్నట్టు పేర్కొంది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హోర్ముజ్‌ను తెరిచేందుకు ఇరాన్ సిద్ధంగా లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒత్తిడులు, తుది గడువులను సహించేది లేదని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. హోర్ముజ్ జలసంధి విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదట్లో ఇరాన్‌కు ఏప్రిల్ 6ను డెడ్‌లైన్‌గా విధించారు. హోర్ముజ్‌ను తెరవకపోతే ఇరాన్‌లో నరకం కనిపిస్తుందని ఇష్టారీతిన తిడుతూ డెడ్‌లైన్‌కు ఒక రోజు ముందు ట్రంప్ ఓ పోస్టు పెట్టారు. ఈ తుది గడువును మరో 20 గంటల మేర పొడిగిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో 45 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన తాజాగా తెరపైకి వచ్చింది.

**అమెరికా రెస్క్యూ ఆపరేషన్ సాహసోపేతం**

పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ, అమెరికా చేపట్టిన సాహసోపేతమైన రెస్క్యూ ఆపరేషన్‌పై అంతర్జాతీయంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదంలో చిక్కుకున్న అమెరికాకు చెందిన ఎఫ్`15 యుద్ధ విమాన సిబ్బందిని సురక్షితంగా కాపాడిన తీరును ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు కొనియాడారు. ఇరాన్ సరిహద్దుల సమీ□-పంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో, సాంకేతిక కారణాల వల్ల లేదా శత్రు దాడుల వల్ల అమెరికాకు చెందిన ఒక ఎఫ్`15 యుద్ధ విమానం ప్రమాదా



నికి గురైంది. అయితే, అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో అమెరికా సైన్యం మెరుపు వేగంతో స్పందించి, ఇరాన్ గగనతలాన శోధించి ఆ విమానంలోని సిబ్బందిని ప్రాణాలతో కాపాడిన సంగతి తెలిసిందే. ఈ విజయంపై నెతన్యాహు స్పందిస్తూ.. ఇది అమెరికా సైనిక సామర్థ్యానికి, అధ్యక్షుడు ట్రంప్ ద□ఢ నిశ్చయానికి నిదర్శనమని పేర్కొన్నారు. 'అమెరికన్ మిషన్ అత్యంత కచ్చితత్వంతో జరిగింది. పైలట్లను సురక్షితంగా తీసుకురావడంలో చూపిన ప్రతిభ అసాధారణం' అని ఆయన ప్రశంసించారు. ఈ క్లిష్ట సమయంలో అమెరికాకు ఇజ్రాయెల్ అండగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు.

**ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులు నిలిపివేత**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల ద□ష్ట్యా ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. మే 31 వరకు ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌కు వెళ్లే సర్వీసులను, అక్కడి నుండి వచ్చే అన్ని విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ప్రయాణికులు, విమాన సిబ్బంది భద్రతను దష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా వెల్లడించింది. ఈ కాలంలో ప్రయాణానికి ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న వారికి పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని, లేదా ఒకసారి ఉచితంగా ప్రయాణ తేదీని మార్చుకునే వెసులుబాటు కల్పిస్తామని ప్రకటిచింది. మే 31 తర్వాత అప్పటి పరిస్థితులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది.
థార్ ఎడారిలో

## ముడిచమురు ఉత్పత్తి పెంపు

మన దేశంపై పెద్దగా ప్రభావం లేకున్నా, దీర్ఘకాలం ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం భారత్ కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ఈ నేపథ్యంలోనే భారత్ తన 'థార' ప్రణాళికను అమలు చేస్తోంది. థార్ ఎడారి ప్రాంతంలో ఉన్న చమురు క్షేత్రాల నుంచి ముడి చమురు ఉత్పత్తిని పెంచింది. రికార్డ్ స్థాయిలో 1202 బ్యారెళ్ల ముడి చమురును జోధ్ పూర్ ఆయిల్ ఫీల్డ్స్ నుంచి ఉత్పత్తి చేస్తోంది. గతేడాది ఇక్కడి నుంచి రోజుకు 705 బ్యారెళ్ల ఉత్పత్తి మాత్రమే జరిగేది. ఈ సంక్షోభం నేపథ్యంలో గతేడాది కన్నా 70 శాతం అధిక చమురు ఉత్పత్తిని పెంచింది. ఆయిల్ ఇండియా, జైసల్మేర్‌లోని బఘేవాలా చమురు క్షేత్రం నుండి ముడి చమురును ట్యాంకర్ల ద్వారా గుజరాత్‌లోని మెహసానాలో ఉన్న ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ ప్లాంట్లకు రవాణా చేస్తుంది. అక్కడి నుండి, ఆ ముడి చమురును పైప్‌లైన్ ద్వారా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న కోయాలి ర్ఫి□నైరీకి రవాణా చేస్తారు. 2025`26 ఆర్థిక సంవత్సరం ఆయిల్ ఇండియా తన రాజస్థాన్ ఫీల్డ్ నుంచి 43,773 మెట్రిక్ టన్నుల ముడి చమురును ఉత్పత్తి చేసింది. ఈ ఏడాది 32,787 మెట్రిక్ టన్నుల కన్నా ఎక్కువ ఉత్పత్తి చేస్తోంది. థార్ ఎడారిలోని చమురు ఈ సమయంలో కీలకంగా మారుతోంది. బికనేర్`నాగౌర్ సబ్ బేసిన్‌లో ఉన్న బఘేవాలా చమురు క్షేత్రం భారతదేశంలోని కొన్ని చమురు క్షేత్రాల్లో ఒకటి. ఆయిల్ ఇండియా 19 బావులలో సీఎస్ఎస్ కార్యకలాపాలను పూర్తి చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే సుమారుగా 72 శాతం పెరుగుదల. 1991లో ఈ ప్రాంతంలో చమురును గుర్తించారు. 200.26 చదరపు కి.వి□ విస్తీర్ణంలోని థార్ చమురు క్షేత్రంలో 52 బావులు ఉండగా, 33 పనిచేస్తున్నాయి. ఆయిల్ ఇండియా 2018లో తొలిసారిగా సీఎస్ఎస్ టెక్నాలజీని ప్రారంభించింది. ఈ క్షేత్రం నుంచి భారీ స్థాయిలో వెలికితీతకు వీలవుతుంది.

## ఓటర్ జాబితా అప్‌డేట్‌కు గడవు

న్యూఢిల్లీ, నినాదం: పశ్చిమ బెంగాల్ ఓటరు లిస్ట్ అప్‌డేట్‌కు సుప్రీం కోర్టు ఒకరోజు గడువు విధించింది. రాష్ట్రంలో నిర్వహించిన ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎసఐఆర్)ను పునఃపరిశీలించాలని ప్రత్యేక విస్తృత పునర్విచారణ ట్రైబ్యునల్స్‌ను ఆదేశించింది. ఓటరు లిస్ట్ నుంచి పేర్లను తొలగించడానికి న్యాయాధికారులు ఇచ్చిన కారణాలతో సహా మొత్తం పత్రాలను పరిశీలించి, నిష్పక్షపాతంగా విచారణ జరపాలని సూచించింది. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపునకు వ్యతిరేకంగా దాఖలైన అప్పీళ్లను నిర్ణయించేందుకు ట్రైబ్యునళ్లు అనుసరించాల్సిన విధానాలను సూచించేందుకు.. ముగ్గురు మాజీ న్యాయమూర్తులతో ఒక ప్యానల్ ఏర్పాటు చేయాలని కలకత్తా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంఆదేశించింది. □ట్రైబ్యునల్స్ పనితీరుకు సంబంధించిన పరిపాలనాపరమైన అంశాలనూ పర్యవేక్షించాలని సూచించింది. ఓటర్లు ఆన్‌లైన్‌లోనే కాకుండా ఆఫ్‌లైన్‌లోనూ తమ అప్పీళ్లను దాఖలు చేయడానికి వీలుగా రసీదులు జారీ చేయాలని జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయాన్ని ఆదేశించింది. మరోవైపు ఓటర్ల జాబితాలోని పేర్లు తొలగించడం లేదా కొత్త పేర్లను చేర్చడంపై వచ్చే అప్పీళ్లను విచారణ చేయడానికి 19 అప్పీలేట్ □ట్రైబ్యునల్స్ ఏర్పాటు చేసినట్లు సుప్రీం కోర్టుకు ఎన్నికల సంఘం తెలియజేసింది


SHRIRAM Finance

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, అరుమ్ Q parc, Gen 4/1, TTC, థానె బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (**శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమైనారు, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది**), కంపెనీల చట్టము 2013 క్రింద ఒక కంపెనీగా నమోదై మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ కార్యకలాపాలతో వ్యవహరిస్తు ఆర్‌బి వద్దకూడా నమోదైన **నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు బ్రాంచ్ ఆఫీస్: సిద్దిపేట,** (ఇకమీదట మేము/ కంపెనీ/ రుణదాతగా వ్యవహరించబడును) నుండి ఆర్థిక సహాయములను పొందియున్నారు. కానీ పొందిన రుణ సహాయముకు సంబంధించి గడువు తేదీలోగా అసలు మరియు వడ్డీ చెల్లించుటలో రుణగ్రహీతలు/ హామీదారులు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి** సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత తేదీతో డిమాండ్ నోటీస్ జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు అనుషంగీక ఖర్చులు, ధరలు, ఛార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై ఒప్పందరేటు ప్రకారం తదుపరి వడ్డీతో క్రింద తెలిపినట్లు చెల్లించవలసిందిగా కోరడమైంది.
సదరు నోటీసులు వారి ఆఖరిగా తెలిసిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది.

| రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు | ఎన్‌పిఎ తేది. | డిమాండ్ నోటీసు తేది |
| --- | --- | --- |
| **1) కేదారి శారద భర్త. శీ.శ్రీనివాస్ రెడ్డి,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: హోటల్ వర్కర్ (రెడ్డి గారి వంటిల్లు), ఇం.నెం.2-25, మెయిన్ రోడ్, దుబ్బాక, మెదక్, సెల్: 9618990592, పిన్ కోడ్: 502108. **మరియు** : కేదారి శారద భర్త. శ్రీనివాస్ రెడ్డి వద్ద, వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: హోటల్ వర్కర్ (రెడ్డి గారి వంటిల్లు), ఓపెన్ ప్లాట్ నెం. 44, 161.50 చ.గ.లు లేదా 135.03 చ.మీ.ల, సర్వే నం. 137/1ఇఇ, 137/2ఇఇ, 139/1, 139/2, & 140/2ఎ, పెద్దకోడూర్ గ్రామంలో చిన్నకోడూర్ మండలం, సిద్దిపేట జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా: సిద్దిపేట, ఉప జిల్లా: సిద్దిపేట. | 07.06.2022 | 11.03.2026 |
| | రావలసిన బకాయి మొత్తం | రుణ మొత్తం |
| | Rs.24,40,770/- | Rs.10,00,000/- |
| **2) కేదారి శ్రీనివాస్ రెడ్డి తండ్రి. రామలింగా రెడ్డి,** వయస్సు: 58 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం (టీ పాయింట్), ఇం.నెం.2-25, మెయిన్ రోడ్, దుబ్బాక, మెదక్, సెల్: 6301167704, పిన్ కోడ్: 502108. | | |
| **3) అలుగువెల్లి నరేష్ తండ్రి. తిరుపతి,** వయస్సు:34, సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, ఇం.నెం.11-1-105, అబడి జమ్మికుంట, జమ్మికుంట, కరీంనగర్, 2వ చిరునామా: ఇం.నెం.11-1-109, జమ్మికుంట, జమ్మికుంట, కరీంనగర్, సెల్: 9652553031, పిన్ కోడ్: 505122. | | |

**SIDP2TF2109090001- స్థిరాస్తి వివరణ : (ఆస్తి హోల్డర్ పేరు: కేదారి శారద,** సిద్దిపేట రూరల్ వద్ద సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో **డాక్యుమెంట్ నెం.1455/2021 గా రిజిస్టర్డ్ చేయబడిన తనఖా డీడ్ తేది.09.09.2021)** సబ్ జిల్లా సిద్దిపేట గ్రామం, రిజిస్ట్రేషన్ జిల్లా సిద్దిపేట, సిద్దిపేట జిల్లా, చిన్నకోడూరు మండలం, పెద్దకోడూరు గ్రామం వద్ద సరే& నెం.137/1ఇఇ, 137/2ఇఇ, 139/1, 139/2 & 140/2ఎ లోని 161.50 చ.గ.లు లేదా 135.03 చ.మీ.ల విస్తీర్ణం, ఖాళీ ప్లాట్ నెం.44. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల ఖాళీ ప్రదేశం, **పడమర:** 21 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 45, **దక్షిణం:** ప్లాట్ నెం. 43.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యవడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది, విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతల మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

**సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన అతని సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయరాదని రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

**తేది : 06.04.2026**
**ప్రదేశం: సిద్దిపేట**

**సం/- అధీకృత అధికారి,**
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

# మారుమూల గ్రామాల అభివృద్ధే పోలీసుల ప్రధాన లక్ష్యం

## మారుమూల ఆదీవాసీ గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించిన ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్






**భద్రాద్రి ఏజెన్సీ ప్రతినిధి (నినాదం)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని మారుమూల గ్రామాల్లో పోలీసులు నిర్మించిన కమ్యూనిటీ హాల్స్‌ని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సోమవారం ప్రారంభించారు. చర్ల మండలంలోని కుర్నపల్లి, బత్తినపల్లి, చెన్నాపురం, అలాగే దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప, ముల్కనపల్లి గ్రామాల్లో నివసించే ఆదీవాసీల పలు కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాళ్ళను నిర్మించినట్లు ఏఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా చర్ల మండలం బట్టిగూడెంలో జరిగిన గ్రామోత్సవ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారథ్యంలో ఏజెన్సీ ప్రాంత వాసుల అభివృద్ధే లక్ష్యంగా పోలీసుశాఖ పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని ప్రతి మారుమూల గ్రామానికి విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలను అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే వారికి ఈ కమ్యూనిటీ హాళ్ళను నిర్మించినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి సమస్యలున్నా పోలీసుశాఖ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్ల సిఐ రాజువర్మ, దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య, చర్ల ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ, సీఆర్పీఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

**మణుగూరు ఏప్రిల్ 6 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో కొన్ని సంవత్సరాలుగా నిర్మాణ దశలో ఉన్న పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో పరిసరాలను పరిశీలించి నిర్మాణ పనుల ఆలస్యంపై అధికారులు అడిగి పూర్తి వివరాలు సేకరించారు. గత కొంతకాలంగా అనేక కారణాలతో నిర్మాణం పనులు తొలి దశలోనే నిలిచిపోవడం జరిగింది. ఆ తర్వాత పోలీస్ స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో పనులు పూర్తి చేసేందుకు పోలీస్ అధికారులు కాంట్రాక్టర్లు సమన్వయంతో పోలీస్ స్టేషన్ నిర్మాణాన్ని దాదాపు పూర్తి దశకు తీసుకొని రావటం జరిగింది. పోలీస్ స్టేషన్లో అన్ని వసతులతో కూడిన సౌకర్యాలతో నిర్మాణ పనులను చేపట్టడం జరిగినట్లు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులు జిల్లా ఎస్పీకి వివరించడం జరిగింది. ముఖ్యంగా పోలీస్ స్టేషన్లో వెహికల్ పార్కింగ్, ముద్దాయిలను ఉంచే గదులు, ఆయుధాలు దాని ఉంచే గదులు సిబ్బంది విశ్రాంతి తీసుకునే గదులు అన్ని శాస్త్రీయ ప్రకారంగా నిర్మాణం చేపట్టడం జరిగినట్లు సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ రవీందర్‌రెడ్డి, సిఐ నాగబాబు, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై శ్రావణ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల వేటకు చిక్కి.. కటకటాల్లోకి కామాంధుడు

**24 గంటల్లో క్లూ, 48 గంటల్లో పోలీసుల అదుపులోకి నిందితుడు**
**కామాంధుడి గత చరిత్ర నేరమయమే**
**గ్రామ పోలీసు వ్యవస్థలో డొల్లతనం**
**గ్రామంలో ఓ పెద్ద ముందు తప్పును అంగీకరించిన నిందితుడు**





**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం):**
గత కొద్ది రోజులుగా జిల్లాలో బాలిక అత్యాచారం హత్య సంఘటన సంచలనం రేపింది. ఇట్టి కేసును ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులకు 24 గంటల్లో క్లూ లభించడంతో 48 గంటల్లోనే నిందితుడు పోలీసులకు చిక్కాడు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నాడు ఎస్పీ డాక్టర్ వినీత్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కేసుకు సంబంధించిన పూర్వాపరాలను వెల్లడిస్తూ గత నెల మార్చి 31న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు పేట రూరల్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 58/ 2026 యూ/ఎస్ 137 (2) 103(1) 65(2) 303(2) బి.ఎన్.ఎస్ సెక్షన్ 3 ఆర్ /డబ్ల్యు 4 ఫోక్సో యాక్ట్ 2012 కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతదేహం పోస్టుమార్టం నివేదికలో బాలికపై లైంగిక దాడి ఆపై హత్య చేసినట్లు వెల్లడైందన్నారు. ఈ ఘటనపై ఎస్ డి పి ఓ నల్లపు లింగయ్య, డి సి ఆర్ బి డి ఎస్ పి ఏ. మహేష్ ల పర్యవేక్షణలో 8 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. నిందితుడు బక్క నరసింహులు (42) అమ్మిరెడ్డిపల్లి గ్రామంలోని తన నివాసంలోనే పట్టుబడినట్లు ఎస్పీ తెలిపారు. అనంతరం విచారించగా తనే ఈ నేరం చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. కేసుకు సంబంధించి కీలక ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. గతంలో 2014వ సంవత్సరంలో 199/2014 పేట పోలీస్ స్టేషన్లో అత్యాచారం కేసు కూడా ఈ నిందితుడి పై నమోదైనట్లు తెలిపారు. అయినా నిందితుడులో మార్పు రాలేదని వెల్లడించారు.

**గ్రామ పోలీసు వ్యవస్థ పూర్తిగా ఫలమైందా..?**
గ్రామ పోలీసు వ్యవస్థలో.. గ్రామానికి ఒక పోలీసును నియమించి ఎప్పటికప్పుడు గ్రామాల్లోని పరిస్థితులను ఉన్నతాధికారులకు చేరవేసే విధంగా కార్యాచరణ చేపట్టినప్పటికీ రాను రాను అట్టి వ్యవస్థ పూర్తిగా విఫలమవుతూ వచ్చిందని గ్రామాల్లోని ప్రజలు తెలిపారు. ఇట్టి విషయాన్ని ప్రెస్ మీట్ లో ఎస్పీని విలేకరులు ప్రశ్నించగా సమాధానం ఇస్తూ అవును కొంతవరకు విఫలమైనట్లు ఒప్పుకున్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలను ఎందుకు నిర్మూలించలేకపోతున్నారని ప్రశ్నించగా అట్టి బాధ్యత పూర్తిగా పోలీసు వారిపై కన్నా ఎక్సైజ్ శాఖ పైనే ఉందని అన్నారు. అయినప్పటికీ రహదారి పొడవున ఉన్న దాబాలు అక్రమ సిట్టింగులను ఇప్పటికే నిర్మూలించామని అన్నారు. పూర్తిగా మద్యంపై ఉక్కు పాదం మోపలేమని రాష్ట్ర ఖజానాకు నష్టం జరిగే అవకాశాలు లేకపోలేదు అన్న సంకేతాలు ఇచ్చారు.

**నిందితుడు నేరాన్ని అంగీకరించింది పోలీసులతో కాదా..? మరి ఎవరితో...?**
పోలీసుల అదుపులో అనుమానితుడిగా నిందితుడు ఉన్నప్పటికీ ఎంతకీ ఒప్పుకోక పోగా, సినిమా ట్రాజడీలో గ్రామానికి చెందిన ఓ పెద్దమనిషితో ఈ ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించినట్లు గ్రామంలో ప్రజలు చర్చించుకోవడంతో వెల్లడైంది. నిందితుడు బక్క చిన్న నరసింహులు కు రెండు పెళ్లిళ్లు అయినట్టు ఒక భార్య కొన్నేళ్ళ క్రితమే ఈ వ్యక్తి చేష్టలతో విసిగి విడాకులు తీసుకోగా, మరో భార్య ఈ వ్యక్తి యొక్క విషయాలు తెలియక పెళ్లి చేసుకొని భరించలేక తలెత్తుకు తిరగలేక ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తుల కథనం ద్వారా వెల్లడైంది. గ్రామాల్లో ఇలాంటి నేర చరిత్ర ఉన్నటువంటి వ్యక్తులపై గ్రామ పోలీసుల నిఘా కరువు అవడంతో ఇలాంటి సంఘటనలు మళ్లీమళ్లీ పునరావృత్తం అవుతున్నాయని పోలీసుల నిఘా వైఫల్యాలు కొట్టొచ్చినట్లు కానవస్తున్నాయని ప్రజా సంఘాలు ముక్తకంఠంతో చాటుతున్నాయి. జిల్లాలో నెలలోనే రెండు ప్రాంతాల్లో మైనర్లపై ఇలాంటి అగైత్యాలు చోటు చేసుకోవడంతో చిన్నారుల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఎట్టకేలకు నిందితుడిని అరెస్టు చేసి న్యాయమూర్తి ముందు హాజరు పరిచి కటకటాల వెనక్కి నెట్టిన పోలీసులు. కేసును తొందరగా చేదించిన పోలీసులపై ప్రజలు ప్రశంసల జల్లులు కురిపించారు. ఎస్ డి పి ఓ నల్లపు లింగయ్య, డి సి ఆర్ బి డి ఎస్ పి ఏ. మహేష్ ల ఆధ్వర్యంలో కేసును అత్యంత చాలెంజిగా తీసుకుని ఛేదించడం జరిగిందని ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. మహిళలు బాలికలపై జరిగే నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రియాజ్, ఎస్ డి పి ఓ ఎన్. లింగయ్య, సిఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

**నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం**
**ప్రజలకు అవగాహన కల్పించిన మెడికవర్ ఆసుపత్రి వైద్యులు**




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 6(నినాదం):**
ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న వరల్డ్ హెల్త్ డే జరుపుకుంటున్న సందర్భంగా డబ్ల్యూ హెచ్ ఓ పిలుపునకు అనుగుణంగా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, నిజామాబాద్‌కు చెందిన వైద్యులు ప్రజలకు కొరకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి జనరల్ ఫిజిషియన్ డా. ఆనంద్ మాలు మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలిలో మార్పుల వల్ల మధుమేహం, రక్తపోటు, హృదయ సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సరైన ఆహారం, వ్యాయామం, మానసిక ప్రశాంతత ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు. మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా, నిరంతర వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా శరీరానికి తగినంత నీరు తీసుకోవడం, జంక్ ఫుడ్‌ను తగ్గించడం అవసరమని తెలిపారు. అనంతరం ఫిజిషియన్ డా. అంజలి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. ఒత్తిడిని తగ్గించేందుకు యోగా, ధ్యానం చేయాలని సూచించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకూడదని, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఆరోగ్యం వ్యక్తిగతమైనదే కాకుండా సామాజిక బాధ్యత కూడా అని వైద్యులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ స్వామి, డియంఎస్ డా.యజ్ఞ మార్కెటింగ్ హెడ్ వినయ్ పాల్గొన్నారు.



## నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 6, (నినాదం):**
ఎమ్మెల్యే డా,, చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు దామరగిద్ద మండలం ఆశన్ పల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవ రెడ్డి, ఎ ఎం సి డైరెక్టర్లు శరణప్ప, నర్సప్ప, మండల అధ్యక్షులు బాల్ రెడ్డి, పి ఏ సి ఎస్ మాజీ చైర్మన్ ఈదప్ప, గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, నాయకులు రవీంద్ర రెడ్డి, సురేందర్ రెడ్డి, భగవంతు, నవీన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో , ఏ ఈ పంచాయత్ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.



## దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదలకు మిగులు భూములు పంచాలి

**తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్**

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 6 (నినాదం)**
తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో యూనియన్ లెటర్ ప్యాడ్ ద్వారా వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జి. నర్సింలు జిల్లా కోఆర్డినేటర్ మరియు ఇటిక్యాల మండలం కోఆర్డినేటర్ ఎం వినోద మాట్లాడుతూ జోగులంబ గద్వాల జిల్లాలో వివిధ గ్రామాలలో వ్యవసాయ కూలి పనిపై ఆధారపడి కూలి పని చేసి దారిద్ర రేకున దిగువున ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన స్థిరాస్తి లేనివారు వారికి ప్రభుత్వ మిగులు భూములను పేద కుటుంబాలకు పంపిణీ చేయాలి డిమాండ్ చేశారు. మరియు ఇంతకుముందు ప్రభుత్వ అసైన్మెంట్ ల్యాండ్ సీలింగ్ భూములు ఎన్నో సంవత్సరాల నుండి పొజిషన్లో ఉండి పంటలు పండించుకుని వారి కుటుంబాలను పోషించుకుంటున్న వారికి ప్రభుత్వము పట్టా చేసి పాసుబుక్కులు వెంటనే ఇవ్వాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయమ్మ సునీతమ్మ అంజనమ్మ భీమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పన్ను చెల్లించండి 5 శాతం రాయితీ పొందండి

**పురపాలక కమిషనర్ రాజయ్య**




**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 6 ( నినాదం):** వడ్డేపల్లి పురపాలకసంఘంలోని ప్రజలు 2025 -2026 ఆర్థిక సంవత్సరమునకు ఆస్తి పన్ను చెల్లించే యజమానులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5% శాతం రాయితీ కల్పించిందని వడ్డేపల్లి మున్సిపల్ కమిషనర్ రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఈ సదావకాశాన్ని వడ్డేపల్లి పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలు పన్నులు చెల్లించి వడ్డేపల్లి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

# సమాధుల స్థలానికి రహదారి లేక తీవ్ర ఇబ్బందులు

**పరిష్కారం కోరిన మధిర ఆర్ సి ఎం చర్చి సభ్యులు**



**మధిర, ఏప్రిల్ 6 (నినాదం):**
మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ సి ఎం చర్చికు చెందిన సమాధుల స్థలానికి సరియైన రహదారి లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆర్సిఎం చర్చి మధిరకు చెందిన రెవరెండ్ ఫాదర్ రమేష్, చర్చి సంఘ పెద్దలు మరియు యువత కలిసి మధిర తహసిల్దార్ ను కలసి వినతి పత్రం సమర్పించారు. చర్చి సభ్యులు వెల్లడించిన వివరాల ప్రకారం సమాధుల స్థలానికి వెళ్లేందుకు సరియైన రహదారి లేకపోవడంతో ప్రస్తుతం ప్రజలు రైల్వే ట్రాక్ ను దాటి వెళ్ళవలసిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఎవరైనా మరణించిన సందర్భంలో అంత్యక్రియలు నిర్వహించడానికి వెళ్లే సమయంలో కుటుంబ సభ్యులు, పెద్దలు, మహిళలు మరియు చిన్న పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ఇటీవల మధిర పరిధిలో 3 వ రైల్వే లైన్ ఏర్పాటు చేయడంతో పరిస్థితి మరింత కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేసారి అనేక ట్రాకులు ఉండటం వల్ల దాటడం ప్రమాదకరంగా మారిందని, ఎప్పుడు రైళ్లు వస్తాయో తెలియక భయంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఈ పరిస్థితి ఎలాంటి ప్రమాదాలకు దారి తీస్తుందోనని భయం కూడా ఉందని తెలిపారు. ఇలాంటి సున్నితమైన సందర్భాలలో ఆలస్యం జరగటం, ప్రమాదాల ఉప్పు ఉండటం వల్ల ప్రజలు మానసికంగా కూడా ఒత్తిడికి గురవుతున్నారని వారు పేర్కొన్నారు. సమాధుల స్థలానికి వెళ్లడం ఒక మానవత అవసరం కాగా, కనీస సదుపాయాలు లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. అందువల్ల సమాధుల స్థలానికి తక్షణమే సురక్షితమైన రహదారి, అవసరమైతే ప్రత్యేక మార్గం లేదా అండర్ పాస్/ఓవర్ బ్రిడ్జి వంట సదుపాయాలను ఏర్పాటు చేయాలని వారు అధికారులను విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గండమాల ప్రసాద్, రెంటపల్లి ఫ్రాన్సిస్, నీలం రమేష్, వేల్పుల శివ, చేపూరి మార్యాదాస్, మాజీ ఎంఈఓ ప్రభాకర్, బుల్లెద్దు రాజేంద్ర, 3 వ వార్డు కౌన్సిలర్ బెజ్జం రాజు, చావల నాగభూషణం, బట్టు మరియన్న, భరత్, జీవన్, రామాల జయరాజు, వేల్పుల బన్నీ, మేడిపల్లి కిషోర్, కొంగలప్రసాద్, బొబ్బిళ్ళపాటి బాబురావు, రామాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. యువత కూడా భారీగా పాల్గొని తమ మద్దతు తెలిపారు. స్థానికులు ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలనీ, లేనిపక్షంలో మరింత ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**మధిర, ఏప్రిల్ 6 (నినాదం):**
సోమవారం మధిర పట్టణంలో మరియు రూరల్ అధ్యక్షులు శివరాజు సుమంత్, గడ్డం శ్రీహరి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గల్లా సత్యనారాయణ రావడం జరిగింది. స్థానిక లడక్ బజారులో మరియు ఎస్సీ కాలనీ11,12,17,18 వార్డులలో ఉన్నటువంటి పార్టీ దిమ్మెల వద్ద జెండాను ఆవిష్కరించడం జరిగింది. తర్వాత పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ 47 సంవత్సరాలు దేశం కోసం, ధర్మం కోసం, ప్రజల శ్రేయస్సు కోసం, నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తల కృషి నేటి బిజెపి అని--భారతీయ జనతా పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, ఒక సిద్ధాంతం, ఒక దేశభక్తి ఉద్యమం అని అంత్యోదయ లక్ష్యంతో చివరి వ్యక్తికి న్యాయం చేయాలని లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతుంది అని అన్నారు. భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ మూడుసార్లు అధికారం చేపట్టి వికసిత భారత లక్ష్యంగా భారతదేశాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు అందరికీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రామిశెట్టి నాగేశ్వరరావు, కుంచం కృష్ణారావు, జిల్లా నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, మర్సకట్ల స్వర్ణాకర్, చిలివేరు సాంబశివరావు, బాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, అర్జున్ , మండల నాయకులు పబ్బతి సురేష్, పగడాల నాగేంద్రబాబు, చక్రవర్తుల వరదరాజన్, బొడ్డు మాధవ సాయి, దుగ్గిదేవర మణికంఠ, గడ్డం భవాని, బొడ్డు రామకృష్ణ, దార్ల ప్రభుదాస్, ఎండి గౌసుద్దీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రేణుక చౌదరి నిధులతో సిసి రోడ్లు శంకుస్థాపన



**మధిర, ఏప్రిల్ 6 (నినాదం):**
మాజీ కేంద్ర మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి నిధులతో మధిర మండలం నిదానపురం గ్రామంలో 5లక్షల 50 వేలరూపాయల నిధులతో సీసీ రోడ్ల శంకుస్థాపన. నిదానపురం గ్రామ నాయకులు జల్లేపల్లి ప్రసాద్ సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నిదానపురం గ్రామంలో రేణుక చౌదరి నిధులతో జవ్వాజి ఆనంద్ రావు మరియు గ్రామ సర్పంచ్ వెంపటి రత్నకుమారితో కలసి శంకుస్థాపన చేశారు. జవ్వాజి ఆనంద్ రావు మాట్లాడుతూ రేణుకా చౌదరి కృషితో గతంలో మధిర టు నిదానపురం వరకు బీటీ రోడ్ల నిర్మాణం చేపించారని, స్కూల్ బిల్డింగు మంజూరు చేశారని, గతంలో సిసి రోడ్లు ఇచ్చారని, మరలా ఇప్పుడు నిదానపురం గ్రామంపై ఉన్న అభిమానంతో రేణుక చౌదరి 2 రోడ్లకు ఐదు లక్షల 50 వేలు నిధులు మంజూరు చేశారని జవాజి ఆనందరావు తెలియజేశారు. రేణుక చౌదరి ప్రధానంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్లపూడి అప్పారావు, మాజీ సర్పంచులు బాధాకృష్ణారెడ్డి, గుండా వీరారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్.కె జాకీర్, చల్లా వెంకట్ రెడ్డి, ఏ సామిరెడ్డి, ఎస్ కే సలాం, తదితరులు పాల్గొని ఎంపీ రేణుక చౌదరికి, జవ్వాజి ఆనంద్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.



## పోలీస్ ప్రజావాణికి 32 ఫిర్యాదులు

**ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 6 (నినాదం) :**
నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 32 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించు కుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ వెల్లడించారు.

## డాక్యుమెంట్లు పోయినవి

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 6 (నినాదం)**
జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన టి. శ్రీకాంత్ తండ్రి టి.ప్రసాదు ఇంటి నెంబర్ 24 -122 ఎస్సి కాలనీకి సంబంధించిన 9169/2025, మరియు 9172/2025, డాక్యుమెంట్లు పోయినయి. టి శ్రీకాంత్ ఎస్సీ కాలనీలోని ఇంటి దగ్గర నుండి గద్వాలకు వెళ్లాలని డాక్యుమెంట్లు తీసుకొని తన బైక్లో పెట్టుకున్నాడు కొత్తబస్టాండ్ లోకి వెళ్లిన తర్వాత బండి కవర్లో డాక్యుమెంట్ చూడగా అవి పడిపోయినట్లు గ్రహించాడు. దారిలోనే పడి ఉంటాయని మళ్లీ తిరిగి తన ఇంటి దగ్గరికి రెండు మూడు సార్లు తిరిగినా చాలామందిని అడిగిన డాక్యుమెంట్లు దొరకలేదు. ఎవరికైనా నా యొక్క డాక్యుమెంట్లు దొరికినా, ఎవరి దగ్గరైనా చూసినట్లు తెలిసినా నా యొక్క ఫోన్ నెంబర్ 9703563346.కు ఫోన్ చేయగలరని మనవి.

# డీసీసీ కార్యవర్గంలో అన్ని కులాలకు అవకాశం

**టీపీసీసీ చీఫ్ ఆమోదంతోనే జిల్లా కమిటీ ప్రకటన.. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**

**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తున్న, జెండా మోసిన వారికి , అన్ని కులాల వారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గంలో ఎంపికచేసినట్లు డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఆయన 73 మందితో కూడిన డీసీసీ కమిటీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలు తీసుకొని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆమోదంతో డీసీసీ కమిటీని ప్రకటించినట్లు తెలిపారు. డీసీసీ ఉపాధ్యక్షులుగా వేముల కృష్ణయ్య, బి. మధుసూదన్ రెడ్డి ఎన్.లక్ష్మి నారాయణ, ఎం.వెంకట నర్సింహరెడ్డి, పోలేపల్లి యాదయ్య, సయ్యద్ మిన్హాజుద్దీన్, విష్ణువర్ధన్ రెడ్డి లను ఎంపిక చేసినట్లు తెలిపారు. కోశాధికారిగా జి.రాజేందర్ రెడ్డి, అధికార ప్రతినిధులుగా కంచిని లక్ష్మణ్, బాల నర్సింలు, జీడీ నారాయణలను ఎంపిక చేశామని, అదే విధంగా జిల్లా ప్రధాన కార్యదర్శులుగా 21 మంది, జిల్లా కార్యదర్శులుగా 22 మంది, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా 19 మందిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.




**నేడు టీపీసీసీ అధ్యక్షుడి రాక..**
మంగళవారం జిల్లాకు వస్తున్నట్లు సంజీవ్ ముదిరాజ్ వెల్లడించారు. మొదటిసారిగా ఆయన జిల్లాకు రానుండడంతో స్థానిక మెట్టుగడ్డ నుంచి ఘనంగా స్వాగతం పలుకుతామని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు పార్టీ కార్యాలయంలో కార్యవర్గంతో సమావేశం, ఆనంతరం షాలీమార్ పంక్షన్హాల్లో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమవుతారని ఆయన తెలిపారు. సమావేశంలో టిపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు కంచిమి లక్ష్మణ్, గోనెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మోసాల్లో ఆరితేరిన గోల్డ్ రాజా

## కోట్లలో లాభాలు అంటూ పెట్టుబడులు

- లెక్కలు చెప్పకుండా తప్పించుకు తిరుగుతున్న వైనం
- తోటి వ్యాపారుల ఫిర్యాదుతో బయటపడ్డ బాగోతం
- హంగులు చూపించి అందర్నీ మోసం చేశారంటూ గగ్గోలు
- చైర్మన్ నాకే దక్కుతుందంటూ మరికొందరి దగ్గర వసూళ్లు
- ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్న లిక్కర్ డాన్ వ్యవహారం






**ఇల్లందు, ఏప్రిల్, 6 (నినాదం)**

మనోడు వచ్చాడంటే హంగులు, రంగురంగుల కార్లు.. జిగేల్‌మని మెరిసే ఆభరణాలు ఇవన్నీ చూసి ఎవరైనా అవాక్కవాల్సిందే..!! కానీ అసలు బాగోతం బయటకొస్తే కానీ తెలీదు అది గోల్ కాదు.. ◌ప్పనాల నుంచి వసూళ్లు చేసి పెట్టుబడుల పేరుతో దండుకుని అనుభవించేదని..!! ఇతగాడి బాగోతం పోలీస్ స్టేషన్‌కు చేరగా, ఆ సంగతి తెలిసిన ఇల్లందు జనం ఒక్కసారిగా నివ్వెరపోయారు. ఆయనే కొండపల్లి గణేష్ అలియాస్ సిండికేట్ గణేష్, అలియాస్ లిక్కర్ డాన్ అలియాస్ బంగారు రాజా. ఈయన చేసిన మోసాలు.. చెప్పిన మాటలు.. చేస్తున్న చేష్టలన్నీ స్వతహాగా బిజినెస్ పార్ట్నర్స్ వెల్లడించిన తీరును చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఒకటి కాదు రెండు కాదు కోట్ల రూపాయలు సన్నిహితులు, స్నేహితులు, వ్యాపార భాగస్వాముల నుంచి రాబట్టుకొని లిక్కర్ దందాతో మొదలైన గణేష్ వ్యాపార సామ్రాజ్యం రియల్ ఎస్టేట్, ఇసుక, నేడు మీడియా రంగంలో సైతం ప్రవేశించి చక్రం తిప్పే స్థాయికి ఎదిగిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**బాగోతం బయటపడిందిలా..**

ఇల్లందుకు చెందిన బానోత్ గోపీచంద్ వద్ద దాదాపుగా రూ.70లక్షల పైగా పెట్టుబడుల కోసం తీసుకున్నాడు. తన వాక్‌చాతుర్యంతో స్నేహితులు, సన్నిహితుల నుండి కూడా కోట్ల రూపాయలు పెట్టుబడి రూపంలో పెట్టించాడు. అలా తీసుకున్న డబ్బులతో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాడు. దాదాపుగా 152 మందిని ప్రస్తుతం తనకున్న మద్యం వ్యాపారంలో లైసెన్స్ దక్కించుకునే సమయంలో భాగస్వాములుగా చేసుకొని ఒక్కొక్కరి దగ్గర నుంచి లక్ష నుంచి రెండు లక్షల పైగా పెట్టుబడులు పెట్టించాడు. పెట్టుబడులు పెట్టిన నాటి నుండి నేటి వరకు వ్యాపార లావాదేవీల విషయంలో ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం, కలవకపోవడంతో వారిలో అనుమానాలు మొదలయ్యాయి. దీంతో ఖమ్మంకు చెందిన వైన్ షాప్ భాగస్వామ్య వ్యాపారులు స్వయంగా ఆయనపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పాటు వారికి జరిగిన జరుగుతున్న అన్యాయం గురించి వెల్లడించారు. దీంతో మనోడి బాగోతం బహిర్గతమయ్యింది.

**నేనే చైర్మన్ అంటూ మరికొంత మందికి ఎగనామం..!?**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన భార్య 23వ వార్డు నుండి పోటీ చేసి గెలిస్తే చైర్మన్ అవుతుందని అందుకోసం కొంత పెట్టుబడి కావాలని కొందరి వద్ద నుంచి లక్షల రూపాయలు తీసుకువచ్చినట్లు వారి సైతం త్వరలో పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. తామే చైర్మన్ కాబోతున్నామని లక్షల రూపాయల డబ్బు, విచ్చల విడిగా మద్యం పంపిణీ చేసిన నగదు సైతం కొందరు వ్యక్తుల నుండి సేకరించిందేనని చర్చించుకుంటున్నారు. తీరా చైర్మన్ పదవి దక్కకపోవటంతో ఆ వ్యక్తులకు ముఖం చాటేసారని, వారు సైతం త్వరలో న్యాయం చేయాలంటూ పోలీస్ శాఖ ముందుకు రానున్నట్లు సమాచారం.

**ప్లాన్ ప్రకారం తప్పించిన స్కూల్ యజమాని..!?**

పోలీసులకు చిక్కకుండా ముందస్తు సమాచారం ఇచ్చి తప్పించిన పట్టణంలోని ఒక పాఠశాల యజమాని. లిక్కర్ డాన్‌తో సంబంధాలు కలిగిన ఓ పాఠశాల యజమాని తన చేసిన ఉడత భక్తి సహాయానికి పోలీసులకు చిక్కకుండా సమాచారం తప్పించినట్లు సమాచారం. వందల మందిని మోసగించిన వ్యక్తికి విద్యాబుద్ధులు చెప్పే ఒక పాఠశాల ఏర్పాటు చేసుకున్న ఈ యజమాని ఆయనకు వత్తాసు పలకడం తప్పించుకొని తిరగడానికి సహకరించడం పట్ల బాధితులు అసహనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఎస్సీ ఎస్టీ కేసు నమోదు.. పరారీలో గణేష్

కొండపల్లి గణేష్ తమను మోసం చేశారని, దాదాపుగా 70 లక్షలకు పైగా మద్యం వ్యాపారంలో పెట్టుబడులు పెట్టగా అందుకు సంబంధించిన లెక్కలు చూపించాలని పలుమార్లు ప్రశ్నించినప్పటికీ సమాధానం చెప్పకుండా దాటవేశారని గోపీచంద్ తెలిపాడు. తనను మోసం చేయడమే కాకుండా, దూషించడం, అవమానించడంతో పోలీసులను ఆశ్రయించినట్టు ఫిర్యాదు పేర్కొన్నాడు. సొమ్ము ఒకరిది సోకు మరొకరిది అన్న చందంగా వ్యాపార భాగస్వాముల సొత్తుతో రంగురంగుల కార్లు, హంగులతో అమాయకులను ఆకర్షించి మోసం చేశాడని ఇల్లందు వాసులు చర్చించుకుంటున్నారు. గోపీచంద్ ఫిర్యాదుతో లిక్కర్ డాన్ గణేష్ అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా తప్పించుకొని తిరుగుతున్నట్టు సమాచారం. ఎవరిని మోసం చేయకుంటే ఎందుకు తప్పించుకొని తిరగాలని భాగస్వాములు ప్రశ్నిస్తున్నారు.



# ఫుడ్ సేఫ్టీ కార్యక్రమంపై అవగాహన

## ర్యాలీ ప్రారంభించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం, ఏప్రిల్ 6(నినాదం ):**

నాణ్యమైన ఆహారం తీసుకోవడం వల్లనే మానవుని జీవన ప్రమాణం పెరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియం లో ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే ను ఘనంగా నిర్వహించారు. తొలుత అయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆహార భద్రత ప్రమాణాలపై ప్రజలు మరియు ఫుడ్ వ్యాపారుల్లో అవగాహన కల్పించేందుకు అవగాహన కలిపించాల్సిన అవసరం ప్రతీఒక్కరి పైన ఉందన్నారు. ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకుంటున్నప్పటికీ ప్రజల్లో ఆదరణ పొందలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కొద్దిసేపు స్టేడియం లో కొంతమందితో ఆహారపు అలవాట్ల గూరించి మాట్లాడించారు. ఆహార నాణ్యత కు సంబంధించి నీఖచ్చిగా వ్యవహరించకపోతే భవిష్యత్తులో తీవ్రమైన దుష్ప్రభావాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనికోసం సంబంధిత శాఖ అధికారులు నిరంతరం ప్రజల్లో అవగాహనా కార్యక్రమాలు చేపటరాలని సూచించారు. అనంతరం కార్యక్రమాన్ని నిర్వహించిన సిబ్బందిని అభినందించారు. అనంతపురం సర్దార్ పటేల్ స్టేడియం నుండి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు నిర్వహించబడింది. ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ఫుడ్ సేఫ్టీ సిబ్బంది, ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు ఆహార భద్రత ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి ఐ ఏ ఎస్, ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో, గౌరవనీయులైన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.శ్రీనివాస్ రెడ్డి నెతృత్వంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, జిల్లా ఆసువత్రుల కోఆర్డినేటర్ రాజశేఖర్ గౌడ్, యువజన మరియు క్రీడా శాఖ అధికారి శ్రీ సునీల్ రెడ్డి, జిల్లా ఫుడ్ ఇనిస్పెక్టర్ కిరణ్ కుమార్, సూపర్ వైజర్ జడ్ ఎస్ జయపాల్, బిట్టా ప్రవీణ్ కుమార్, మరియు ఫుడ్ సేఫ్టీ విభాగం ఖమ్మం అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించేందుకు ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

పలువురు అధికారులతో పాటుగా ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..




## అక్రమ ఇసుకపై పోలీసుల దాడులు..

# రెండు ట్రాక్టర్లు సీజ్

**కోహెడ, ఏప్రిల్ 06 (నినాదం) :**

మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. కూరేల్లా గ్రామ శివారులోని మోయ తుమ్మెద వాగు వద్ద ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో కోహెడ పోలీసులు తనిఖీలు చేపట్టారు.పోలీసులను గమనించిన వెంటనే అక్కడున్న వారు పరారయ్యేందుకు ప్రయత్నించగా, ఇసుకతో లోడ్ చేసిన రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఇసుక రవాణాకు ఎటువంటి అనుమతులు లేవని తేలింది.పట్టుబడిన వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పి. అభిలాష్ హెచ్చరించారు.

## ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర

# పబ్లిసిటీ కార్యదర్శిగా కుంబాల రవి నియామకం

**దుబ్బాక, ఏప్రిల్ 6:( నినాదం)**

ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర పబ్లిసిటీ కార్యదర్శిగా కుంబాల రవిని నియమించారు. ఈ నియామకాన్ని ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ సంస్థ జాతీయ అధ్యక్షుడు ఎస్. రాజు ఉస్తాద్. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వైద్యనాథ్ ఆదేశాల మేరకు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ సంస్థ అడ్వైజర్ బిట్ల వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ ప్రొడక్షన్స్ సంస్థ ట్రెజరర్ కడమంతి ముత్తయ్య చేతుల మీదుగా కుంబాల రవికి గ్రామ సర్పంచి గుర్రాల శ్రీనివాస్ సమక్షంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుంబాల రవి మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని అంబేద్కర్ భవన్‌ను కేంద్రంగా తీసుకుని సంస్థ కార్యకలాపాలను విస్తరించి, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను బలోపేతం చేయడం, సామాజిక వివక్షను నిర్మూలించడం, సమానత్వాన్ని స్థాపించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే, ఎస్సీ సమాజంపై జరిగే అన్యాయాలు, అవమానాలు, దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు మరియు సంక్షేమ పథకాల సమర్థ అమలుకు ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.




షెడ్యూల్ కులాల విద్యా, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే విధంగా పోరాటం చేస్తామని అన్నారు. ఈ బాధ్యత తనపై మరింత నిబద్ధతను పెంచిందని, తనను ఎంపిక చేసిన సంస్థ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా సమస్త అడ్వైజర్ బిట్ల వెంకటేశ్వర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ "జై భీమ్" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.





## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించండి

## మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి ఆదేశం

**మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 6 (నినాదం):**

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ చంద్రావతి తో కలిసి కలెక్టరు (177) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కార్ విద్యాలయంలో పండిట్ దీన్ దయాల్

# ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ శిబిరం

## ప్రశిక్షణ మహాబియాన్ శిబిరానికి హాజరైన బిజెపి ముఖ్య నేతలు







**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం)**

మేడ్చల్ జిల్లా పరిధిలో సంస్కారా విద్యాలయం లో (125 డివిజన్ గాజులరామారం) పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహభియన్ 2026 మండల ప్రశిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంనికి భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, మాజీ బిజెపి మేడ్చల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ విక్రమ్ రెడ్డి, అంజపురి శ్రీనివాస్, విక్రం రెడ్డి, సుంకర మౌనిక, నందనం దివాకర్, జయశ్రీ, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, రాష్ట్రం మున్సిపల్ సెల్ కొ కన్వీనర్, గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ శిక్షణా శిబిరంలో పలు విధాలైన క్రమశిక్షణ పార్టీ అభివృద్ధికి సంబంధించిన వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనారు.





# భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తాం

## రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

**చేవెళ్ళ ఏప్రిల్ 06(నినాదం)**

రేడియల్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని మంచన్‌పల్లి, ధర్మర్లపల్లి, పెద్దవేడు, హైతాబాద్, సోలిపేట గ్రామాలలో రేడియల్ రోడ్ -2 కోసం భూసేకరణకు సంబంధించిన పునరావాస పథకం నిమిత్తం గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భూమిని కోల్పోయిన రైతులతో మాట్లాడి, రేడియల్ రోడ్ ప్రాజెక్ట్ వల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు. చాలా మంది రైతులు సానుకూలంగా స్పందించినప్పటికీ, మెరుగైన నష్టపరిహారం కోసం డిమాండ్ చేస్తున్నారు. రెడిగల్ సర్వేలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు సమన్వయం పాటించి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధికారి పార్థసింహా రెడ్డి తాసిల్దార్ అన్వర్ ఆయా గ్రామాల సర్పంచులు రైతులు రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఆర్టీసీ డిపోలు సందర్శించిన

# టీజీఎస్ఆర్టిసి విసి & ఎండి. వై. నాగిరెడ్డి





**మధిర, ఏప్రిల్ 6 (నినాదం):**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి ఐపీఎస్ సోమవారం రోజు మదిరెడ్డి పోలీసు సందర్శించారు. ఈ సందర్భంగా మధిర లో నిర్మాణం లో ఉన్న నూతన బస్టాండ్ పనులను పరిశీలించి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం తాత్కాలిక బస్టాండ్, డిపో గ్యారేజీని సందర్శించి, నిర్వహణ విధానంపై సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎండితోపాటు కరీంనగర్ జోన్ ఈ డి పి సోలోమన్, ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరామ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, అదేవిధంగా మధిర డిపో మేనేజర్ ఆర్ రామయ్య, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ దినోత్సవం

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 6 (నినాదం)**

సోమవారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఫుడ్ సేఫ్టీ దినోత్సవాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్ సంధ్య కిరణ్మయి తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్.బి) బి.నర్సింగారావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ర్యాలీ లో నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్ స్లొగన్స్ తో... పురవీధుల గుండా, పాత డీఎంహెచ్వో ఆఫీస్ నుండి ఓల్డ్ బస్టాండ్ బస్టాండ్ వరకు ఇట్టి ర్యాలీని కొనసాగించారు. సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన ఆహార పదార్థాలను కొనుక్కోవాలని, ఆహార పదారాలు కొనుక్కునేటప్పుడు ప్యాకెట్ చినిగిన,లీకైన, పగిలిన ప్యాకెట్లను కొనకూడదని అదేవిధంగా , బ్యాచ్ నెంబరు, మ్యానుఫ్యాక్చర్ డేట్, ఎక్స్పైరీ డేట్ ఒకసారి చెక్ చేసుకుని వినియోగదారాలు ఆహార పదార్థాలను కొనుకోవాలని, రంగురంగులుగా ఉండే ఆహార పదార్థాలను కొనకూడదని ఇంట్లో కూడా ఎప్పటికప్పుడు ఆహార పదార్థాలను వండిన వెంటనే భుజించాలని






దీంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు.ఆహారాన్ని భుజించే ముందు ముందు చేతులను, శుభ్రంగా కడుక్కోవాలి వంట చేసేవారు ముందు గా చేతులను, పాత్రలను శుభ్రంగా కడుక్కోవాలి. పచ్చి మాంసం, పౌల్ట్రీ మరియు సీఫుడ్‌ను బాగా ఉడికించాలి, వాటి కోసం విడిగా కట్టింగ్ బోర్డులను ఉపయోగించాలని తెలిపారు మరియు. తగినంత ఉష్ణోగ్రత తో ఆహారాన్ని బ్యాక్టీరియా నశించేంత వరకు (165°ఎఫ్ / 74°సి ) వేడి చేయాలి. (ముఖ్యంగా కార్మోసిన్) ఉన్న ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి, వీటిని కొనకూడదు ఇవి కిడ్నీలను దెబ్బతీస్తాయి... ఆహార పదార్థాలు ఎప్పటికప్పుడు వేడివేడిగా వంట చేసుకొని తినాలన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ( ఎఫ్ ఎస్ ఏ ఐ) హోటళ్లు, రెస్టారెంట్లలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు ఇంకా పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కరుణాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి. రాజు, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ మరియు స్టాఫ్, ముఖ్యంగా స్టూడెంట్స్, డిప్యూటీ. ఇంచార్జి డెమో. కే.మధుసూదన్ రెడ్డి, సీసీ వెంకటేష్, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాంసుందర్,హనుమం తమ్మా, ఎన్‌సీసీ సూపర్‌వైజర్ శోభారాణి, ఎం సి హెచ్ సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి , పీహెచ్‌ఎం హనుమంతు,నరసింహులు, జిల్లా వైద్య సిబ్బందిపాల్గొన్నారు.

# సహజవాయువు కోసం ఉద్యమించాల్సిందే !

సంపాదకీయం

పశ్చిమాసియా యుద్ధం వల్ల ఇంధనం, గ్యాస్ సమస్యలు తీవ్రం అవుతున్నాయి. ప్రధానంగా గ్యాస్ సమస్య తీవ్రత పెరుగుతోంది. ఈ యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియడం లేదు. ట్రంప్ బెదరింపులు, హుంకరింపులతో సమస్య మరింత జటిలం అవుతోంది. ఇరాన్ కూడా తగ్గేది లేదన్నట్లుగా పోరాడుతోంది. అమెరికా యుద్ధ విమానాలను కూల్చేస్తోంది. 48 గంటల గడువు ముగిసిన వేళ, నియంత ట్రంప్ ఏ దుర్మార్గాలకు ఒడిగడతాడో తెలియడం లేదు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రం తీవ్ర గ్యాస్ కొరతను ఎదుర్కొంటోంది. సాధారణ ప్రజలు, చిరు వ్యాపారులు హోటల్ నిర్వాహకులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని తినుబండారాల ధరలు పెరుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచుతుందన్న ప్రచారం కూడా సాగుతోంది. అదే జరిగితే నిత్యావసరాల ధరలు మిన్నంటే ప్రమాదం వుంది. మరోవైపు సహజవాయువు కేటాయింపులు లేక రాష్ట్రంలో గ్యాస్ ఆధారిత విద్యుదుత్పత్తి కేంద్రాలు మూతబడిన దుస్థితి ఏర్పడింది. ఫలితంగా అధిక రేటుకు డిస్కంలు విద్యుత్ కొనాల్సి వస్తోంది.ఈ క్రమంలో దేశీయంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే గ్యాస్ కొరతతో ప్రజలు అగచాట్లు పడుతున్నారు. హోటల్ పరిశ్రమ కుదేలవుతోంది. కట్టెల పొయ్యి లతో కొన్నిచోట్ల నెట్టుకు వస్తున్నారు. విద్యుత్ స్టవ్‌ల ఉత్పత్తి పెరిగింది. అయితే తగినంత విద్యుత్ సరఫరా కూడా కష్టంగానే ఉంది. ఎండాకాలం కావడంతో అడపాదడపా కరెంట్ కష్టాలు మొదలు అయ్యాయి. ఈ క్రమంలో కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఉత్పత్తి అయ్యే చమురు, సహజ వాయువు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక్కడి సహజవాయువును గృహ, హోటల్ అవసరాలకు మళ్లించాలి. అప్పుడు డిమాండ్‌లో కనీసం 50శాతం అయినా అధిగమించగలం. ఒక రకంగా చెప్పాలంటే ఇది ఉభయ తెలుగు రాష్ట్రాల హక్కు. ఇక్కడి వనరులు వీరికే దక్కాలి. ఈ సహజవాయువులో కనీసం సగం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలని సిపిఎం అధ్వర్యంలో వామపక్ష పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, సంస్థలకు చెందినవారు డిమాండ్ చేస్తున్నారు. వీరి డిమాండ్ కూడా న్యాయంగా ఉన్నదే. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే డిమాండ్‌తో జనవిజ్ఞాన వేదికవంటి వివిధ సంస్థలు అనేక రూపాల్లో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాయి. అయితే ఆ తరువాత ఉమ్మడి రాష్ట్ర విభజన కోరుతూ ఆందోళనలు, ఇతరేతర కారణాలతో అది వెనక్కు వెళ్లింది. ఈ గ్యాస్ వల్ల ఎపి ఆర్థిక వ్యస్థ కూడా బలపడుతుంది. ప్రజల సమస్యలు తీరుతాయి.

దీనిపై చంద్రబాబు పట్టుబట్టాల్సిన తరుణం ఇది. అయితే కార్పోరేట్ దిగ్గజాల చేతిలో ఉన్న ఈ వ్యవహారం విషయంలో చంద్రబాబు అంత తొందరగా నోరువిప్పుతారని అనుకోరాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడ రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెట్టాలి. ఇక్కడ లభించే గ్యాస్ ఇక్కడి ప్రజలకు సరఫరా చేస్తే... రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడగలదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం సమకూరుతుంది. ఈ విషయంలో స్థానిక ప్రజలే ఉద్యమాలు చేపట్టాల్సి ఉంది. బ్లో అవుట్‌లతో బాధలు పడుతున్న ప్రజలు, గ్యాస్ వల్ల లాభాలు కూడా పొందాలి. మన గ్యాస్ మనకే అని ఉద్యమించాలి. ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన కృష్ణా-గోదావరి డి6 బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును రోజుకు 21 వేల టన్నులు ఉత్పత్తి అవుతోందని అంచనా. రిలయన్స్ కంపెనీ పైపులైన్ల ద్వారా ఇక్కడ నుండి మహారాష్ట్ర, గుజరాత్‌కు గ్యాస్ సరఫరా చేసుకుని అక్కడ పరిశ్రమలు, ఇతర అవసరాలకు విక్రయించి వేల కోట్ల రూపాయల లాభాలు సంపాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో వంట గ్యాస్ వినియోగం రోజుకు నాలుగు వేల టన్నులు. ఆయిల్ డ్రిల్లింగ్, ఇతర కార్యకలాపాలతో నిత్య కాలుష్యమేగాక బ్లో అవుట్‌లు, ఇతర ప్రమాదాల్లో రాష్ట్రం విలువైన ప్రాణాలను కోల్పోతున్నది. అత్యంత విలువైన సహజ వనరులను రాష్ట్రం కోల్పోతోంది. కనుక నష్టాలు రాష్ట్రానికి, లాభాలు రిలయన్స్‌కు చెందడం సరికాదు. ఇక్కడి సహజవాయువును కనీసం 50శాతం ఇక్కడి ప్రాంత ప్రజలకు కేటాయించిన తరవాతనే మిగతాది తరలించడం న్యాయం. మన తీరంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ రాష్ట్రానికి కేటాయిస్తే కరెంటు కష్టాలు కూడా తగ్గుతాయి. కాబట్టి రాష్ట్రంలో లభించే ప్రకృతి వనరులను సరిగా వినియోగించు కుంటే ఇలాంటి ఇబ్బందులు రావు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మన వాటా మనకు వస్తే రూ.950 ఉన్న సిలిండర్ ధర రూ.300-350కు, యూనిట్ కరెంటు రూపాయికి వచ్చే అవకాశం ఏర్పడుతుంది. పిఎన్‌జి ఇంకా తక్కువ ధరకే లభిస్తుంది. చమురు, సహజ వాయువు జాతీయ సంపద కనుక రాష్ట్రానికి ఇవ్వాల్సిన న్యాయమైన వాటా ఇచ్చి మిగిలినది ఇతర రాష్ట్రాలకు తీసుకెళితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. మన సహజ వనరులను రిలయన్స్‌కు అప్పగించి, మనం ఇబ్బంది పడటం అన్యాయం. కెజి బేసిన్‌లో చట్టబద్ధంగా రావాల్సిన చమురు, సహజవాయువు వాటాను పొందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అవసరమైతే అసెంబ్లీ తీర్మానించాలి. ఈ విషయంలో అఖిలపక్షంలో చర్చించాలి. గతంలోకి వెళితే కృష్ణా-గోదావరి డి6 బేసిన్ ను రిలయన్స్ ఇండిస్ట్రీస్‌కు 20 ఏళ్ల క్రితం అప్పుడున్న ప్రభుత్వాలు చట్టవిరుద్ధం గా కేటాయించాయి. భూగర్భ నిక్షేపాలను కనుగొన్నపుడు లభించే ఉత్పత్తుల్లో ఆయా కంపెనీలు కేంద్ర ప్రభుత్వానికి వాటాగా సరఫరా చేసే చమురు, సహజవాయువులో 50 శాతాన్ని సంబంధిత రాష్ట్రాలకు కేటాయించాలని 12వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కూడా ఈ విషయాన్ని గురించి పెట్రోలియం మంత్రిత్వ శాఖను నిలదీసింది. కనుక ఆంధ్రప్రదేశ్ సముద్ర తీరంలో ఉత్పత్తి అవుతున్న కృష్ణా-గోదావరి బేసిన్ సహజ వాయువులో సగం రాష్ట్ర అవసరాలకు కేటాయించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత. దీనిని చంద్రబాబు లేవనెత్తడం మంచిది. కేంద్రంలో అధికారం పంచుకుంటున్న చంద్రబాబు ఈ విషయంలో ఇప్పటికైనా డిమాండ్ ముందుకు తీసుకుని రావాలి. రాష్ట్రాలకు రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎలాగూ ఇవ్వడం లేదు. విభజన సమస్యలు అలాగే ఉన్నాయి. అయితే చంద్రబాబు కోరిన వెంటనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అందువల్ల సహజ వాయువు విషయంలో ఒత్తిడి పెంచితే కేంద్రం దిగిరాక తప్పదు. ప్రజలు కూడా ఆందోళనలకు దిగితే తప్ప రాష్ట్రానికి చురుకు పుట్టదు.

# దేశాల మధ్య సఖ్యత ఎప్పుడు?



యుద్ధం వలన ఎంత నష్టమో, పౌరులు ఏమైపోతారో దేశాలు గ్రహించనట్లు ఉంది. పంతాలకు, ఆధిపత్యం కొరకు దేశాలు పాకులాడుతున్నాయి. అంతర్జాతీయ చట్టాలు కానీ, సమ న్యాయం కానీ ఏ దేశం పాటించడం లేదు. ఏ దేశం ఎప్పుడు దాడి చేస్తోందో అనే మిషతో పౌరులు ఉన్నారు. అసలు పౌర నివాసా లపై, చిన్నారుల పై దాడులు చేయడం ఏ దేశానికి తగదు. దేశాలు యుద్ధాలతోనే మమేకమవుతుంటే ఇక పౌరుల సంక్షేమం, ప్రగతి ఎలా సాధ్యమవుతుంది. నిత్యం ఆ దేశంలో ఇవి కూలుద్దాం, ఈ దేశంలో ఇవి కూలుద్దాం అనే ధ్యాస తప్పా యుద్ధం ఎంత వినశానమో అవి గ్రహించలేకపోతున్నయి. నాయకులకు ఏమి మాకు ప్రతిష్ట ముఖ్యం అనే ఆలోచన ధోరణిలో ఉన్నారు. పౌరుల భద్రత ఏ దేశం ఆలోచించడం లేదు. ఇప్పటికే రష్యా, ఉక్రైన్ దేశాలలో అనేక కట్టడాలు, చమురు కేంద్రాలు, ముఖ్య విద్యా కేంద్రాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఇక పశ్చిమ ఆసియా నిత్యాగ్ని గుండములా మండుతోంది.

విశ్వం లో పెద్దన్న పాత్ర పోషిస్తూ యుద్ధ నివారణకు కృషి చేయవల్సిన అమెరికా యుద్ధంలో పాల్గొనటం, యుద్ధం ఆపుతాను అన్న వ్యక్తి యుద్ధం వలన ఇరాన్ ను భయ కంపిత మయ్యే వార్తలను ప్రసారం చేస్తూ యుద్ధాన్ని మరో కోణం లోకి తీసుకెళ్లుతోంది. ఇవన్ని భారత్ గమనిస్తోంది. దేశాల మధ్య మైత్రి ఉండాలి అనేది ఒక్క భారతే. భారత్ కు విశ్వంలో అన్ని దేశాలతో సఖ్యత ఉంది. ఒక్క పాక్ తప్పా, పాక్ తో కూడా స్నేహ హస్తం ఇవ్వాలనే భారత్ ఆలోచన. కానీ పాక్ లో ఆ లక్షణాలు కనపడ లేదు. యుద్ధాన్ని ఆపుతాం అని ఇస్లామాబాద్ లో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ తో మేము మధ్యవర్తిత్వం వహిస్తామని పాక్ ఆరాటపడింది. చివరకు అటువంటిది ఏమి లేదు అనే సరికి పాక్ కు శృంగభంగం అయింది. ఏదయినా ప్రకటన చేస్తే దేశాలకు చిత్త శుద్ధి ఉండాలి.పశ్చిమ ఆసియాలో యుద్ధం అన్ని దేశాలకు నష్టమే. మరి ముఖ్యంగా పౌరులు మరణించడం దేనికి సంకేతం. మీరు, మీరు చూసుకోండి మధ్యలో మా కు ఇబ్బంది కలిగించకండి అని పౌరుల ఆలోచన. ఆ మాటకు వస్తే సైనికులకు కూడా పూర్తిగా నిస్తే జం అలుముకుంది. యుద్ధం లో పాల్గొనే నాయకులు ప్రకటనలు బాగానే గుప్పిస్తారు కానీ వారికి యుద్ధం ఎంత నష్టమో తెలియడం లేదు. దేశాల మధ్య శాంతి ఉండాలి. శాంతి స్థాపనకే 1945 అక్టోబర్ 24 న ఐక్యరాజ్య సమితి ఏర్పరిచారు. ఇప్పుడు ఆది మూగబోయింది. ఐక్యరాజ్య సమితి ఎందుకు కొరగకుండా పోయింది. దాని మాటలు ఎవరు వినడం లేదు. అటువంటప్పుడు ఇక ఐక్యరాజ్య సమితి దేనికి? దాని ముఖ్య లక్షణం దేశాల మధ్య శాంతి, సఖ్యత, సహకారం ఉండాలి అనే లక్ష్యం తో ముందుకు సాగుతుంది.

ఇప్పుడు ఐక్య రాజ్య సమితి ఏమి పనిచేయడం లేదు. ఇక దేశాల మధ్య సఖ్యత ఎక్కడ? దేశాలు కూడా మాటల తూటలతో యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి. ఒక దేశంలో ఒక వంతెన కట్టడానికి ఎంత డబ్బు ఖర్చు అవుతుందో ఆలోచించకుండా వాటిని నాశనం చేస్తున్నారు. ఇది ఎవరికి నష్టం. ఆ శిధిలాల కింద అభం శుభం తెలియని వాళ్ళు ఎంత మంది అశువులు బాశారో ఏ నాయకునికి పట్టదు. దాడులను వలన స్త్రీలు, వృద్ధులు, గర్భవతులు, చిన్న పిల్లలు, రోగ గ్రస్తులు వీరి విషయం ఏ దేశం పట్టించుకుంటుంది. ఉహు అవేమి నాయకులకు పట్టవు. కేవలం ఆధిపత్యమే. ఇక సఖ్యత అనే పదం ఎప్పుడు వినిపిస్తుందో.ఇప్పటికే ఆటు అమెరికా, ఇజ్రాయెల్ ఇటు ఇరాన్ లోని అతి ముఖ్య కేంద్రాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఇరాన్ లోని బుషె హర్ పై దాడి చేసి అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. ఇక హోర్ముజ్ లో అమెరికా నౌకలకు ఇబ్బందిగా ఉంది.తమ నౌకలకు ఇబ్బంది కలుగకూడదు అనే అమెరికా యుద్ధాన్ని ఆపుతాం, మేము లక్ష్యం చేరుకున్నామని ప్రగల్బాలు పలుకుతోంది. నిజానికి హోర్ముజ్ లో భారత్ నౌకలకే ఎటువంటి ఇబ్బంది లేదు. ఈ విషయం లో ఇరాన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు భారత్ తెలిపింది. ఇజ్రాయెల్, అమెరికా గట్టిగా చెబితే యుద్ధం ముగిసిపోవచ్చు. కానీ ఇజ్రాయెల్ ను శాసించే శక్తి అమెరికా కు లేదు. ఇజ్రాయెల్ కూడా తమ దేశం గురించి పౌరుల భద్రత గురించి ఆలోచించాలి. ఎందరో పర్యాటకులు ఇజ్రాయెల్ కు వస్తుంది ఉంటారు. అందులో జెరూసలేం ఒకటి. పవిత్ర జెరూసలేం క్రీస్తు వున్న ప్రదేశం. దాని పవిత్రతను కాపాడే బాధ్యత ఇజ్రాయెల్ దేశానికి ఉంది. ఇప్పుడు అక్కడ కూడా పర్యాటకులు గణనీయంగా తగ్గినట్లు భోగట్ట. యుద్ధాన్ని ఇలాగే

సాగ దీస్తే నష్టం అన్ని దేశాల పై పడుతుంది. యుద్ధం ఆగాలి అని ఒక్క భారత్ కే తలంపు ఉంది. యుద్ధం కొనసాగితే నష్టం అపారం. అందుకే భారత్ ప్రధాని మోదీ యుద్ధం వలన దేశాలు వెనక్కి పోతాయి, ప్రగతి, అభివృద్ధి ఉండదు అని చాలా సార్లు పేర్కొన్నాడు. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ తో పాటు లెబనాన్, సౌదీ, మొదలగు దేశాలు కూడా దెబ్బ తింటున్నాయి. జరిగిన నష్టం ఏదో జరిగింది. ఇక పునర్నిర్మాణం పై దేశాల దృష్టి ఉండాలి. ఏ దేశం కూడా గంభీర ప్రకటనలు చేయరాదు. అప్పుడే దేశాల మధ్య సఖ్యత ఉంటుంది. అటువంటి రోజు కోసం విశ్వశాంతి కోసం, సఖ్యత కోసం ఎదురుచూద్దాం. సఖ్యతే మన లక్ష్యమని అందరం కోరుకుందాం.

జై శాంతి.... జై జై శాంతి.

**కనుమ ఎల్లారెడ్డి.**

# విపరీతంగా మందు గోళీల వాడకం

ఇటీవల కాలంలో చాలా మంది అనారోగ్యాల బారిన పడుతున్నారు. చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఏదో ఒక సమస్యతో డాక్టర్ల చుట్టూ తిరుగుతున్నారు. డాక్టర్ వద్దకు వెళితే కొన్ని రకాల పరీక్షలు చేసి వాటికి తగ్గట్లుగా మందులు ఇస్తున్నారు. దీంతో మందులు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. నిత్యం మందులు వాడే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తుంది. ఒక ఇంట్లో ఇద్దరూ లేక ముగ్గురూ వివిధ రకాల జబ్బులతో బాధపడేవారుంటే నిత్యావసర సరుకులకంటే వారు వాడే మందుల ఖర్చు అధికంగా ఉంటుంది.కొంత మందికి శరీరంలో ఏదైనా నలతగా ఉంటే వెంటనే మందుల షాపునకు వెళ్లి మందులు కొని తెచ్చుకుని వేసుకోవడం అలవాటుగా మారింది. ప్రతి చిన్న సమస్యకు వైద్యుల వద్దకు వెళ్లి మందులు వాడటం మరి కొందరికి పరిపాటిగా మారింది. దీంతో రాష్ట్రం లో మందులు వాడే వారి సంఖ్య బాగా పెరిగినట్లు మెడికల్ షాపుల యజమానులు చెబుతున్నారు.

దీర్ఘకాలిక జబ్బుల కారణంగా పలు ఆరోగ్య సమస్యలకు దజనుకు పైగా మందులు వాడే వారి సంఖ్య అధికమయ్యింది. దీనికితోడు అలర్జీ, జలుబు, దగ్గు, జ్వరం, వళ్ళు నొప్పులు వంటివి వస్తే వెంటనే మెడికల్ షాపునకు వెళ్లి మందులు కొని వాడేవారి సంఖ్య ఎక్కువగానే ఉంది. ప్రతి మందుకు ఏదో ఒక సైడ్ ఎఫెక్ట్ ఉంటుంది. ఒక మాత్ర వేసుకోవడం వల్ల వచ్చిన సైడ్ ఎఫెక్ట్‌ను తగ్గించేందుకు మరో మాత్ర.. ఇలా వాడుతూ వెళుతున్నారు. దీనివల్ల మందుల వాడకం పెరుగుతోంది. యాభై ఏళ్లతో పోలిస్తే దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే వారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా బీపీ, షుగర్, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, జీర్ణకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, పలు రకాల క్యాన్సర్లతో బాధపడే వారి సంఖ్య బాగా ఎక్కువయ్యింది. తినే తిండి, తాగే నీరు, పీల్చే గాలి కలుషితం కావడమే ఈ పరిస్థితికి కారణంగా వైద్యులు చెబుతున్నారు. యాంత్రీకరణ పెరగడంతో పిల్లల నుంచి పెద్దల వరకు శారీరక శ్రమ తగ్గిపోయింది. వ్యాయామం అసలే లేదు. మానసిక ఒత్తిళ్లు అధికమయ్యాయి. దీంతో ప్రతి కుటుంబంలో మందులకే ప్రతి నెలా మూడు వేల నుంచి రూ.10 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. ఇలా మందులు వాడే కుటుంబాలు చాలానే ఉన్నట్లు అంచనా.

నేను ఫలానా మందు వేసుకున్నా. నాకు రోగం తగ్గింది. కాబట్టి నువ్వు కూడా ఆ మందు వేసుకో.. అంటూ చెప్పే వారి సంఖ్య తక్కువేమీ కాదు. ఇతరులకు ఉపయోగపడితే నాకు ఉపయోగపడుతుందనే భావన సరికాదు. ప్రతి వ్యక్తి శరీర పరిస్థితి వేరు. అందుకే ప్రతి మందు కూడా వ్యక్తిగతంగా నిర్ణయించాలి. ఇంగ్లీష్ మందులతో, ఆయుర్వేద లేదా హెర్బల్ మందులతో కలిపి వాడే వారి సంఖ్య కూడా ఎక్కువే. ఇవి కొన్నిసార్లు ప్రతికూలంగా మారే అవకాశాలు ఉంటాయి. సరైన వైద్యుల సూచనతోనే మందులు వాడటం ఆరోగ్యకరమైన మార్గం. ఫార్మసీలు కూడా వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఈ మందులను ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

కొత్త సమస్యలు తెచ్చుకోవద్దు

శరీరంలో ఏ విధమైన రుగ్మత కలిగి నా చాలా మంది మెడికల్ షాపునకు వెళ్లి మందులు కొని వేసుకుంటున్నారు. ఇది సరికాదు. ముఖ్యంగా గుండె సమస్యలతో బాధపడేవారు వైద్యుడి సలహా మేరకు మాత్రమే మందులు వాడాలి. తప్పుగానో, అవసరం లేకుండానో వాడితే తీవ్రమైన ఇబ్బందులు తలెత్తవచ్చు. హార్ట్ ప్రొటెక్షన్ కోసం కొందరు రోజూ ఆస్పిరిన్ వేసుకుంటున్నారు. ఇది అవసరం లేకుండా తీసుకుంటే కడుపులో, మెదడులో రక్తస్రావం వంటి ప్రమా దాలు పెరుగుతాయి. గుండె దడ, ఆందోళన ఉన్నప్పుడు కొందరు బీటా బ్లాకర్లు వాడుతున్నారు. ఇది తాత్కాలికంగా ఉపశమనం ఇచ్చినా, రక్తపోటు తగ్గిపోవడం, గుండె స్పందన నెమ్మదించడం, అలసట వంటి సమస్యలు కలగవచ్చు. ఆస్త మా, గుండె వైఫల్యం ఉన్న వారికి ఇది మరింత ప్రమాద కరం. కొలెస్ట్రాల్ తగ్గించే స్టాటిన్ మందులను కొందరు వాడ డం మూలాన కండరాల నొప్పులు, లివర్‌పై ప్రభావం చూపుతాయి. వాపు తగ్గించే మందుల కారణంగా శరీరంలో ఎలక్ట్రో లైట్స్ అసమతుల్యతకు దారి తీసి, కిడ్నీ, గుండె రిథమ్‌లో మార్పులు వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయి. కాబట్టి వైద్యుల పర్యవేక్షణలోనే మందులు వాడాలి. సోషల్ మీడియా ద్వారా తప్పుదారి పట్టించే సమాచారం ఎక్కువగా స్ప్రెడ్ అవుతోంది. కాబట్టి జాగ్రత్తలు పాటించాలి.చాలా మంది అనేక జబ్బులకు ఇష్టానుసారం మందులు వాడుతుంటారు. అది చాలా ప్రమాదకరం. దీనివల్ల అల్సర్, కిడ్నీ సమస్యలు, ఒళ్లు నొప్పులు వస్తుంటాయి. కొన్ని రకాల జబ్బులకు మందులను ఆపడం వల్ల ఆ జబ్బులు మరింత తీవ్రమవుతాయి. అలాంటి వారికి చాలా జాగ్రత్తగా వైద్యం అందించాలి. స్టెరాయిడ్స్ కూడా ఎక్కువ వాడకూడదు. దీనివల్ల లావు అవ్వడం, చర్మ వ్యాధులు, కిడ్నీ సమస్యలు, గుండె సమస్యలు వంటివి వస్తాయి. స్టెరాయి డ్స్ వాడే వారు తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి కిడ్నీ పరీక్షలు చేయించుకోవాలి. యాంటీబయోటిక్స్ ఐదు నుంచి పది రోజులలోపు మాత్రమే వాడాలి. ఎక్కువ రోజులు వాడితే కిడ్నీ, లివర్, గుండె జబ్బులు వంటివి వస్తాయి. సొంత నిర్ణయంతో మందులను వినియోగించకండి.

నకిలీ వైద్యులదే పలు గ్రామాల్లో హవా ఉంది

అనుమతు లు లేని క్లినిక్‌లు, రక్త పరీక్ష కేంద్రాలు, మందుల షాపులు పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఎటువంటి అర్హతలు లేకపోయినా కొందరు నకిలీ వైద్యులు క్లినిక్‌లు నిర్వహిస్తూ ఇష్టానుసారం టెస్టుల చేయి స్తూ.. విచ్చల విడిగా మందులను వేయిస్తూ వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు. వీరికి సీజనల్ వ్యాధులు కాసులు కురిపిస్తున్నాయి. జ్వరం వచ్చి వారి వద్దకు వెళితే టైఫాయిడ్, డెంగీ, మలేరియా అంటూ రకరకాల పరీక్షలు చేయించి వేలల్లో వసూలు చేస్తున్నారు. మరికొందరు చిన్నపిల్లల ప్రత్యేక వైద్యులమని చెబుతూ మోతాదుకు మించిన ఇంజక్షన్‌లు, మందులు ఇస్తున్నారు. మందుల డోసు ఎక్కువై వైద్యం వికటిస్తే కమిషన్ కోసం కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లాలని చెబుతున్నారు. మరికొందరు పలు రకాల వ్యాధులకు ప్రత్యేక చికిత్స అందించే వైద్యులమని పెద్ద ఆస్పతుల్లో పనిచేశామని మోసం చేస్తున్నారు. అనుమతులు లేని రక్త పరీక్ష కేంద్రాలు, నకిలీ క్లినిక్‌లు, మందుల షాపులను పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలి ప్రతి జబ్బులకు మందులు మింగడం తగ్గించాలి ఆహార అలవాట్లలో మార్పులు చేసుకోవాలి

**కామిడి సతీష్ రెడ్డి**
**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా**
**9848445134**

# చంద్రబాబు చేతిలో ఐదూళ్ల భవిష్యత్

## భద్రాచలం అభివృద్ధికి ఐదూళ్లే ముఖ్యం
## మౌనంగా ఐదు మండలాలను కలుపుకున్న బాబు
## మంత్రి తుమ్మల లేఖతో మరోమారు తెరపైకి సమస్య

భద్రాచలం :

భద్రాచలం అభివృద్ధికి, నీటి మునక గండం నుంచి బయటపడడానికి ఇప్పుడు ఐదూళ్ల అవసరం గతంలో విభజన తరవాత ఏకపక్ష నిర్ణయంతో ఐదు మండలాలను ఎపిలో కలిపారు. భద్రాచలానికి ఆనుకొని ఉన్న 5 గ్రామాలను ఏపీ నుంచి వేరుచేసి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరుతోంది. గత కొన్నేళ్లుగా ఈ విషయంలో కేంద్రం నాన్చివేత ధోరణి అవలంబిస్తోంది. ఎపి ప్రభుత్వం కూడా అదే వైఖరితో ఉంది. ఐదు మండలాలను కలపడం వల్లనే పోలవరం సాధ్యం అయ్యిందని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఈ విషయంలో పట్టువిడుపులు ప్రకటించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి తనకు ముఖ్యమని ప్రకటించిన చంద్రబాబు ఈ విషయంలో మాత్రం పెదవి విప్పడం లేదు. చంద్రబాబు తలచకుంటే ఈ సమస్య చిటికెలో పరిష్కారం అవుతుంది. పరిపాలన సౌలభ్యం కోసం ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేసి గిరిజనుల ఇబ్బందులు తొలగించాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కలిపిన యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలు పరిపాలనపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను పదేపదే కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. తెలంగాణలోని రెండు భాగాల మధ్య ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నాయి. మిగిలిన సరిహద్దులు గోదావరి నది, రిజర్వు ఫారెస్టు ప్రాంతాలతో చుట్టుముట్టు ఉన్నాయి. దీంతో పరిపాలనపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామ పంచాయతీలకు పోలవరం ముంపు సమస్యతో ఎలాంటి సంబంధం లేదు. కానీ పరిపాలన, జీవనోపాధి, ప్రజాసేవల కోసం ఆ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే పూర్తిగా ఆధారపడి ఉన్నారు. ఏపీలో కొనసాగటం వల్ల గత 12 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామాల్లోని గిరిజనులు తమ ఊళ్లను తెలంగాణలోనే కలపాలని ఎప్పటి నుంచో కోరుతున్నా, కేంద్రం కానీ, ఎపి కానీ పట్టించుకోవడం లేదు. ఇక, ఆ గ్రామాల ప్రజలు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 282 కివి ల దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఇందుకోసం 8 గంటల సమయం పడుతుందని పేర్కొంటున్నారు. మరోపక్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రం కేవలం 40 కివి ల దూరంలో ఉన్నదని, గంటలో జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చు. ప్రస్తుత సరిహద్దుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, అవసరమైన సరుకులు తరలించేటప్పుడు తరుచుగా తనిఖీలు, అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ ప్రాంతం ఛత్తీస్‌గఢ్-ఒడిసా రాష్ట్రాలకు సమీపంలో ఉండటంతో పోలీసింగ్, శాంతిభద్రతల సమస్యలు కూడా తలెత్తుతున్నదని ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం తెలంగాణలో ఉండగా,ఈ ఆలయానికి సంబంధించిన కొన్ని భూ ములు ప్రస్తుతం పురుషోత్తపట్నం ప్రాంతంలో ఉన్నాయి. ఈ దేవాలయ భూముల విషయంలో గతంలో అక్కడికి వెళ్లిన మహిళా ఇవోపై దాడి జరిగింది. ఇది శాంతిభద్రతల సమస్యగా మారింది. దేవాలయ నిర్వహణ సులభంగా ఉండేందుకు ఈ భూభాగాలను తిరిగి తెలంగాణలో కలపటం అత్యవసరం కూడా. ఈ భౌగోళిక సమస్య కొనసాగితే భద్రాచలం దేవాలయం అభివృద్ధి ప్రణాళికకు ఆటంకం ఏర్పడుతుందని ప్రభుత్వ వర్గాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాక, ఆ ఐదు గ్రామాలు ఐదో షెడ్యూలులో ఉండటంతో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు గిరిజనులకు అందటం లేదని గిరిజన నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఐదు గ్రామ పంచాయతీలు, 19 రెవెన్యూ గ్రామాలు తిరిగి తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి కలపాల్సిన అసవరం ఉఎంతైనా ఉందని. కేంద్ర మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోమారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి జరగబోతతున్నాయి. ఈ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇప్పుడే నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి ఆయన ఓ లేఖ రాశారు. ఆ ఐదు గ్రామాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదివరకే ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే ఇప్పుడు చంద్రబాబు కనుక నిర్ణయం తీసుకుంటే సమస్య సులువుగా పరిష్కారం అవుతుంది. అందుకు ఆయన సానుకూలంగా ముందుకు రావాల్సి ఉంది.



# గ్యాస్ కొరతతో హోటల్ పరిశ్రమ కుదేలు

## వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
## ప్రైవేట్ హోటల్స్ అసోసియేయన్ విజ్ఞప్తి

విజయవాడ : పశ్చిమాసియాలో కొనసాగుతున్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు రాష్ట్రంలోని హాస్పిటాలిటీ రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ముఖ్యంగా స్టార్ హోటల్ విభాగంపై ప్రభావం చూపుతోందని ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మేరకు ఆష ప్రెసిడెంట్ ఆర్‌వి.స్వామి ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం గ్లోబల్ స్థాయిలో ఇంధన ధరలు పెరగడంతో పరిశ్రమ ఖర్చు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రవాణా, విద్యుదుత్పత్తి, సరఫరా వ్యవస్థలు, మొత్తం సేవల నిర్వహణ వ్యయాలు పెరిగాయని, దీనివల్ల స్టార్ హోటళ్లలో ఆపరేటింగ్ ఖర్చులు గణనీయంగా పెరిగాయని తెలిపారు. ప్రధానంగా ఎల్‌పిజి సరఫరా అస్థిరత, ధరల పెరుగుదల తీవ్రమైన సమస్యగా మారిందని పేర్కొన్నారు. పలు హోటళ్లు సిలిండర్ రీఫిల్ ఆలస్యం, సరఫరా లోపాలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధన మార్గాలను అన్వేషించాల్సి వస్తోందని పేర్కొన్నారు. అవి ఎక్కువ ఖర్చుతో కూడుకున్నవని, నిర్వహణ పరంగా సవాళ్లను కలిగిస్తున్నాయని తెలిపారు. కుకింగ్ ఆయిల్, రవాణా ఖర్చులు, ఇతర అవసరమైన సరుకుల ధరలు పెరగడం వల్ల మెనూ ధరలను 20 నుంచి 30 శాతం వరకు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అయినప్పటికీ, వినియోగదారుల సంతృప్తి, సేవా ప్రమాణాలను నిలబెట్టడానికి హోటళ్లు కొంతభాగాన్ని స్వయంగా భరించే ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. నిరంతర ఖర్చు పెరుగుదల లాభాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు హోటళ్లు పలు ఆపరేషనల్ చర్యలను చేపట్టాయని, వాటిలో వంట గది పక్రియలను మెరుగుపరచడం, మెనూలను సరళీకరించడం, శక్తి వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలు ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితి పర్యాటక రంగంపై కూడా పరోక్ష ప్రభావాన్ని చూపుతోందని పేర్కొన్నారు. విమాన ఇంధన ధరలు పెరగడం వల్ల ఎయిర్ ఫేర్‌లు అధికమయ్యాయని, దీనివల్ల కార్పొరేట్, లీజర్ ట్రావెల్‌లో కొంత జాగ్రత్త దృక్పథం కనిపిస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఆక్యుపెన్సీ స్థాయిలు స్థిరంగా ఉన్నప్పటికీ, పరిస్థితి ఇలాగే కొనసాగితే డిమాండ్ తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్టార్ హోటల్ రంగం ప్రస్తుతం ఉద్యోగులను కొనసాగిస్తోందని, దీర్ఘకాలికంగా ఈ పరిస్థితి కొనసాగితే ఉద్యోగ స్థిరత్వంపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఎల్‌పిజి, ధరల సమస్య ప్రస్తుతం హాస్పిటాలిటీ రంగాన్నీ ప్రభావితం చేస్తోన్న పేర్కొన్నారు. హోటల్ పరిశ్రమకు ఎల్‌పిజి సరఫరా నిరంతరంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ క్లిష్ట సమయంలో ఇన్‌పుట్ ఖర్చులను నియంత్రించేందుకు తగిన సహాయ చర్యలను చేపట్టాలని ఆషా విజ్ఞప్తి చేసింది. తక్షణ చర్యలు తీసుకుని పరిశ్రమ కాపాడాలని కోరారు.

# పుదీనా చట్నీతో హెల్త్ మ్యాజిక్..



వేసవిలో అధిక ఉష్ణోగ్రతల నుండి మన శరీరాన్ని రక్షించుకోవడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పుదీనా అద్భుతంగా పనిచేస్తుంది. ఈ కాలంలో ఏది పడితే అది తినడం ఆరోగ్యానికి హానికరం కావచ్చు. అందుకే పుదీనాతో చేసే వంటకాలు, ముఖ్యంగా పుదీనా చట్నీని తీసుకోవడం వల్ల ఆరోగ్యం, చల్లదనం లభిస్తాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అలాగే పుదీనా పానీయాలు వేసవిలో మన శరీరానికి ఉపశమనం కలిగిస్తాయి.

పుదీనా ఆకుల్లో అడాప్టోజెన్ గుణాలు ఉంటాయి. ఇవి వేసవిలో శరీరాన్ని చల్లబరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పుదీనాలోని శీతలీకరణ శక్తి శరీరంలోని వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది. వేసవిలో చల్లగా ఉండటానికి చాలామంది చల్లటి పదార్థాలను ఆశ్రయిస్తారు. కానీ అవి కొన్నిసార్లు ఆరోగ్యానికి హానికరంగా మారవచ్చు. అలాంటి సందర్భాల్లో, రుచి, ఆరోగ్యం రెండింటినీ పుదీనా వంటకాలు, పానీయాలు అందిస్తాయి.



ఆహారపు రుచిని పెంచే పుదీనా చట్నీని వేసవిలో ఎక్కువగా తినమని ఆరోగ్య నిపుణులు ప్రత్యేకంగా సిఫార్సు చేస్తారు. ఇది కేవలం రుచి కోసమే కాకుండా, కడుపు ఆరోగ్యానికి కూడా మంచిదని నమ్ముతారు. పుదీనా చట్నీ కడుపు ఆరోగ్యానికి ప్రయోజనకరమైన ఔషధంగా పరిగణించబడుతుంది. ఇది శరీరాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వేసవిలో జీర్ణక్రియ, ప్రేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

పుదీనాలో సహజసిద్ధంగా యాంటీఆక్సిడెంట్లు, విటమిన్-సి, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పిప్పర్ మెంట్ లోని శీతలీకరణ శక్తి పేగు ఆరోగ్యాన్ని శాంతపరచడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, దీనిలోని యాంటీ-బాక్టీరియల్, యాంటీ-సెప్టిక్ లక్షణాలు పేగు సూక్ష్మజీవులను ఆరోగ్యంగా ఉంచడంలో తోడ్పడతాయి.

పుదీనా చట్నీలో విటమిన్-సి, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఈ సాంప్రదాయ చట్నీ తయారీలో ఉపయోగించే మూలికలు, సుగంధ ద్రవ్యాల మిశ్రమం పేగు ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఇంట్లో పుదీనా చట్నీని తయారు చేసుకోవడం చాలా సులభం.

ముందుగా పుదీనా ఆకులను శుభ్రంగా కడిగి నీటిలో నానబెట్టి, ఆపై వడకట్టి బాగా కడగాలి. ఆ తర్వాత ఒక బ్లెండర్ తీసుకుని అందులో పుదీనా ఆకులు, మూడు వెల్లుల్లి రెబ్బలు, ఒక అంగుళం అల్లం, రెండు పచ్చిమిర్చి వేసి మెత్తగా పేస్ట్ చేయాలి. చాట్ మసాలాతో పాటు ఉప్పు, ఎండుమిర్చి, నిమ్మరసం జోడించి మళ్లీ బ్లెండ్ చేసి తాజా చట్నీని ఆస్వాదించండి. వేసవిలో ఈ చట్నీని ఫ్రిడ్జ్లో నిల్వ చేసి చాలా రోజుల వరకు ఉపయోగించుకోవచ్చు.



# జ్యోతిర్లింగం, శక్తి పీఠం దివ్యక్షేత్రం శ్రీశైలం

## నేడు శ్రీ శ్రీశైలం భ్రమరాంబిక కుంభోత్సవం

తెలుగు నేలపై కొలువైన దివ్యక్షేత్రం శ్రీశైలం. జ్యోతిర్లింగం, శక్తి పీఠం ఒకే గిరి శృంగం మీద వెలసిన పరమ పవిత్ర స్థలంగా భాసిల్లుతున్న క్షేత్రం. పన్నెండు జ్యోతిర్లింగాలలో రెండవది, శ్రీభ్రమరాంబా దేవికి నెలవైన శక్తిపీఠం. శైవక్షేత్రాల్లో తలమానికం. మల్లికార్జున మహాలింగ చక్రవర్తి కొలువై ఉండి, సకల లోకారాధ్యంగా, త్రైలోక్య పూజితంగా విరాజిల్లు తున్నది. సంకల్ప, పూజా సందర్భాలలో శ్రీశైలానికి ఏ దిగ్భాగంలో ఉన్నామో భగవంతునికి తెలియ చేసుకునే సాంప్రదాయాన్ని బట్టి క్షేత్ర ప్రాధాన్యత స్పష్టం అవుతున్నది.

పురాణాల్లో వర్ణితమైన ఎనిమిది శృంగాలతో, నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలతో, చంద్ర, సూర్య కుండాది పుష్కరిణులతో, లతలు, వృక్ష సంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు కలిగి శ్రీశైల మల్లన్న దేవుని సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.

బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభి వందనం చేస్తూ వేదఘోషను ప్రతిధ్వ నింప చేస్తూ, పాతాళగంగ నామాంకిత అయిన కృష్ణవేణీ నది ఈ ప్రదేశంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్నది. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసా ల్లోనూ శ్రీశైల వైభవం వర్ణించ బడింది. కృతయుగంలో హిరణ్య కశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడు. పురాణాల ప్రకారం సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు భక్తితో స్థాపించిన సద్యోజాత లింగం, పంచపాండవ లింగాలు పూజార్హత కలిగి అలరారు తున్నాయి. సంస్కృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్రాన్ని గురించిన వర్ణనలున్నాయి. పలు భాషల కవులు క్షేత్ర ప్రాధాన్యతను అభివర్ణించారు.



స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆది శంకరులు కొంత కాలం ఇక్కడ తపస్సు చేసి, శివానంద లహరిని రచించి, మల్లి కార్జునుడికి సమర్పించి, భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే నృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరి స్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు గురుచరిత్ర చెబుతోంది. నృసింహ సరస్వతి స్వామి ఇప్పటికీ కదళీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తాత్రేయ భక్తులు విశ్వసిస్తారు.

వచ్చే భక్తులకు అతడు రుద్రాక్షలను పంచిపెడు తుండేవాడని స్థానికులు చెబుతుంటారు. నాలుగోదైన సారంగ మఠాన్ని సారంగేశ్వరముని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. దీనికి సంబంధించిన లిఖిత ఆధారంగా క్రీ.శ.1585 నాటి శాసనం మఠంలో లభ్యమైంది. అయిదోదైన నంది మఠంలో నందికేశ్వరుడు అనే యోగి సుదీర్ఘకాలం జీవించాడు. ఇది ఘంటా మఠానికి వైపు ఉండేది. ఇవే కాకుండా శ్రీశైలంలో పలు మఠాలు ఉండేవి. వాటిలో వీరశైవ సిద్ధాంత భిక్షావృత్తి మఠం ప్రసిద్ధమైంది. క్రీ.శ. 1518లో దీనిని సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్యలు ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. దీనికి చాలాకాలం ముందే 3వ



శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి ఇక్కడి మఠాలలో ఉన్న సాధకులు, యోగుల వసతి కోసం క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు ఎన్నో దానాలను గావించి నట్లు శిలాశాసనాలు, చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణు కుండినులు, పల్లవులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా సమేతులైన మల్లికార్జునుణ్ణి దర్శించి భక్తుల సౌకర్యాలకు ఎన్నో ఏర్పాట్లు, అశేష వస్తు సంపదలు సమర్పించారు.

శ్రీశైలంలో పంచ మఠాలు ప్రాచీన మైనవి. మొదటిదైన ఘంటామఠం - శ్రీశైల ఆలయానికి వాయువ్య దిశగా ఉంది. శివ సాధకుడైన ఘంటాకర్ణ సిద్దేశ్వరుడు తన శిష్యులతో కలిసి దీనిని ఏర్పాటు చేశారు. రెండోదైన విభూతి మఠం, శ్రీకృష్ణ దేవరాయల కాలపు వీరశైవుడైన శాంతి మల్లయ్య అనే వ్యక్తి పేరు మీదుగా ఏర్పడినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. మూడోదైన రుద్రాక్ష మఠాన్ని మల్లి శంకరస్వామి అనే భక్తుడు నిర్మించాడని తెలుస్తోం ది. ఇక్కడికి



కుళోత్తుంగ చోళుడు ఒక మఠాన్ని క్రీ.శ. 1178-1216 మధ్య కాలంలో ఏర్పాటు చేసినట్టుగా చరిత్ర చెబుతోంది. వటసిద్ధి మఠం, చంద్రమఠం, కమరీ మఠం అనే మఠాలు భక్తులకు అన్నవసతి ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. ఇంకా అనేక మఠాలు పదహారో శతాబ్దికి పూర్వం నుంచే ఇక్కడ ఉన్నాయి.

ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీశైల క్షేత్రంలో ప్రతీ సంవత్సరం చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్ర వారాలలో (ఏరోజు ముందుగా వస్తే ఆ రోజు) కుంభోత్సవం జరుగుతుంది. శ్రీ భ్రమరాంబా అమ్మవారికి సాత్విక బలి సమర్పించేందుకు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. భారీగా గుమ్మడి కాయలు, కొబ్బరికాయలు, నిమ్మకాయలు, అన్నరాశి మొదలైనవి అమ్మవారికి బలిగా సమర్పించడం ఈ ఉత్సవ సంప్రదాయం. ప్రసిద్ధమైన ఈ ఉత్సవాలలో అమ్మవారికి జరిగే కుంభోత్సవంను శ్రీశైలములో నివసించే స్థానికులందరూ ఈ ఉత్సవాన్ని తమ ఊరిపండుగ (క్షేత్ర పండుగ) అని భావిస్తారు. ఆ రోజు దాదాపుగా స్థానికులందరూ అమ్మవారిని విధిగా దర్శించుకుంటారు. ఉత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయమంతా పలురకాల పుష్పాలతో, నిమ్మకాయదండలతో, వేపమండలతో అలకరించ బడుతుంది.

కుంభోత్సవం నాడు ముందుగా అమ్మవారికి ప్రాత: కాలపూజలు, అర్చకస్వాములు నవావరణ పూజ, త్రిశతి, ఖడ్గమాల, సహస్రనామ, అష్టోత్తరపూజలు, జప పారాయణలను ఏకాంతములో నిర్వహిస్తారు. అర్చకులు తప్ప ఇతరులెవరూ ఈ పూజలను వీక్షించే అవకాశం ఉండదు. కుంభోత్సవం కారణంగా ఆ రోజు తెల్లవారు జామునుండే అమ్మవారి ఆలయ తలుపులు మూసివేయబడి ఉంటాయి. సాయంకాలం సూర్యాస్తమయం అయిన తరువాతనే అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. చెంచులుగా పిలువబడే ఇక్కడి స్థానిక గిరిజనులు భ్రమరాంబాదేవిని తమ ఆడపడుచుగా, స్వామి వారిని తమ అల్లునిగా భావిస్తారు. అందుకే చెంచులు కుంభోత్సవం తమ ఇంటి పండుగా భావించి, ఆనందోత్సవాలతో ఈ ఉత్సవంలో పాల్గొంటారు. పెద్దసంఖ్యలో గుమ్మడి కాయలు, కొబ్బరి కాయలు, నిమ్మ కాయలు అన్నపు రాశులను శక్తి స్వరూపిణియైన భ్రమరాంబ దేవికి స్వాతికమైన పద్ధతిలో బలిని సమర్పించడమే ఈ ఉత్సవం యొక్క ప్రధాన ఉద్దేశం.

అమ్మవారికి కుంభోత్సవం జరుగుతుంటే మరోవైపు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, సర్వదర్శనం నివేదనలు మొదలైనవన్నీ యథావిధిగా జరుప బడతాయి. ఆరోజు స్వామి వారికి ప్రదోషకాల పూజలయ్యాక, పెరుగు కలిపిన అన్నాభిషేకంతో స్వామి వారి మూల మూర్తిని పూర్తిగా కప్పి వేస్తారు. అనంతరం అమ్మవారికి ఉత్తర పూజలు చేసి 9 రకాల పిండివంటలను నివేదించడంతో ఈ ఉత్సవం ముగుస్తుంది.

**- రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595495**

# మహిళలకు చికెన్‌లోని ఈ పార్ట్ ఒక వరం..

సాధారణంగా మనం చికెన్ వండుకునేటప్పుడు ముక్కలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం. కానీ చాలామంది పక్కన పెట్టేసే కోడి కాలేయంలో దాగున్న పోషకాలు తెలిస్తే ఆశ్చర్యపోవా ల్సిందే.ముఖ్యంగా మహిళల శరీర తత్వానికి, వారు ఎదుర్కొనే నెలవారీ సమస్యలకు చికెన్ లివర్ ఒక అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



**రక్తహీనతకు చెక్:**
మహిళల్లో సర్వసాధారణంగా కనిపించే సమస్య రక్తహీనత. శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగ్గడం వల్ల నీరసం, ఆయాసం వంటివి వస్తుంటాయి. చికెన్ లివర్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. మొక్కల ద్వారా లభించే ఐరన్ కంటే, లివర్ ద్వారా లభించే ఐరన్‌ను మన శరీరం చాలా వేగంగా గ్రహిస్తుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచి రక్తహీనత దరిచేరకుండా కాపాడుతుంది.

**పీరియడ్స్ సమయంలో నీరసానికి చెక్:** రుతుస్రావం సమయంలో అధిక రక్తస్రావం కారణంగా చాలామంది మహి ళలు తీవ్రమైన అలసట, నీరసానికి గురవుతుం టారు. చికెన్ లివర్‌లో ఉండే విటమిన్ బి12 శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఇది నాడీ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడమే కాకుండా ఆ సమయంలో కలిగే మానసిక కల్లోలాలను తగ్గించడానికి కూడా సహాయపడుతుంది.

**గర్భిణీలకు మేలు:**
గర్భధారణ సమయంలో శిశువు మెదడు, వెన్నెముక అభివృద్ధికి ఫోలేట్ చాలా అవసరం. చికెన్ లివర్‌లో సహజ సిద్ధమైన ఫోలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది పుట్టుకతో వచ్చే లోపాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే గర్భిణీ స్త్రీలు తమ డైట్‌లో మార్పులు చేసుకునే ముందు ఖచ్చితంగా డాక్టర్ సలహా తీసుకోవాలి.

**ఎలా తీసుకోవాలి?:** చికెన్ లివర్‌లో ఐరన్, విటమిన్లతో పాటు జింక్ కూడా ఉంటుంది. ఇది జుట్టురాలడాన్ని తగ్గించి,చర్మాన్నికాంతివం తంగా ఉంచడంలో తోడ్పడుతుంది. ప్రొటీన్లు కూడా సమృద్ధిగా ఉండటం వల్ల కండరాల పుష్టికి మేలు చేస్తుంది. అయితే దీనిని ఫ్రై చేయడం కంటే తక్కువ నూనెతో కూరలా వండుకుని తింటే అందులోని పోషకాలు పూర్తిగా అందుతా యి.వారానికి ఒకటి లేదా రెండుసార్లు పరిమి తంగా తీసుకోవడం వల్ల ఉత్తమ ఫలితాలు ఉంటాయి.

# సోంపు గురించి తెలిస్తే నోరెళ్లబెడతారు..

## అన్నం తిన్న తర్వాత ఎందుకు తినాలంటే..?

**గ్యాస్, ఉబ్బరానికి చెక్:**
భారీ భోజనం చేసినప్పుడు మన జీర్ణవ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది. ఆ సమయంలో సోంపు గింజలు అద్భుతంగా పనిచేస్తాయి. వైద్య నిపుణుల ప్రకారం.. సోంపులో అనెథోల్, ఫెంచోన్, ఎస్ట్రాగోల్ వంటి ముఖ్యమైన నూనెలు ఉంటాయి. ఇవి కడుపులోని గ్యాస్‌ను బయటకు పంపడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా కడుపు ఉబ్బరం, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఇవి తక్షణ ఉపశమనం కలిగిస్తాయి.

**సహజమైన మౌత్ ఫ్రెషనర్:**
నోటి శుభ్రత విషయంలో సోంపు గింజలు ఒక సహజ సిద్ధమైన ఔషధం. వీటిని నమలడం వల్ల నోటిలో లాలాజల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది నోటిలోని హానికర బ్యాక్టీరియాను తొలగించడమే కాకుండా చిగుళ్ల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. సోంపులోని సుగంధ తైలాలు మీ శ్వాసను రోజంతా తాజాగా ఉంచుతాయి.



**ప్రేగులకు ఉపశమనం:**
చాలామందికి తిన్న వెంటనే కడుపులో అసౌకర్యంగా లేదా తిమ్మిర్లు వచ్చినట్లు అనిపిస్తుంది. సోంపు గింజలకు యాంటిస్పాస్మోడిక్ గుణాలు ఉన్నాయి. అంటే, ఇవి ప్రేగులలోని కండరాలను సడలించి, ఆహారం సులభంగా ముందుకు కదిలేలా చేస్తాయి. దీనివల్ల జీర్ణరసాల స్రావం పెరిగి, మనం తిన్న ఆహారం త్వరగా విచ్ఛిన్నం అవుతుంది.

**బరువు తగ్గడంలో కూడా సహాయం:**
సోంపు గింజలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీవక్రియను వేగవంతం చేయడంలో తోడ్పడుతుంది. భోజనం తర్వాత సోంపు తీసుకోవడం వల్ల అనవసరమైన ఆకలి కలగదు, తద్వారా అతిగా తినడాన్ని నియంత్రించవచ్చు. ఇది పరోక్షంగా బరువు తగ్గాలనుకునే వారికి కూడా మేలు చేస్తుంది.

**డాక్టర్ సలహా ఏంటంటే?:**
ప్రతీరోజూ భోజనం ముగిసిన తర్వాత ఒక టీస్పూన్ సోంపు గింజలను బాగా నమిలి తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. సోంపును నేరుగా నమలడం శ్రేయస్కరం. కావాలంటే కొంచెం పటిక బెల్లం కలుపుకోవచ్చు, కానీ చక్కెర కోటింగ్ ఉన్న సోంపు కంటే సహజమైన గింజలే ఆరోగ్యానికి మంచివి. ఒకవేళ గింజలు నమలడం ఇష్టం లేని వారు, సోంపును నీటిలో మరిగించి సోంపు టీ లాగా కూడా తీసుకోవచ్చు.

## సీజ్ ఫైర్‌పై ఆశలు.. నష్టాల నుంచి భారీ లాభాల్లోకి సూచీలు

**ముంబయి:**
**దేశీయస్టాక్ మార్కెట్ సూచీలు యూటర్న్ తీసుకున్నాయి. సోమవారం ఉదయం నష్టాల్లో ట్రేడైన సూచీలు.. మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి వచ్చాయి. అమెరికా- ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరొచ్చన్న అంచనాలు మార్కెట్ రికవరీకి దోహదం చేశాయి. సెన్సెక్స్ కనిష్ఠాల నుంచి 1378 పాయింట్ల మేర కోలుకుంది. దీంతో మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.5 లక్షల కోట్లు పెరిగి రూ.427 లక్షల కోట్లకు చేరింది.**



సెన్సెక్స్ ఉదయం 73,477.53 (క్రితం ముగింపు 73,319.55) పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 72,728.66 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. కాల్పుల విరమణకు సంబంధించిన వార్తలు రావడంతో లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 74,207.46 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 787.30 పాయింట్ల లాభంతో 74,106.85 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 255.15 పాయింట్ల లాభంతో 22,968.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 93.05గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్ స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. రిలయన్స్, హెచ్‌సీఎల్ టెక్నాల జీస్, సన్‌ఫార్మా స్టాక్స్ నష్టపో యాయి. అంతర్జాతీ య విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 108 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4689 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవీ..**
**ఇరాన్-అమెరికా మధ్య శాంతి చర్చలు:**
పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరాన్, అమెరికా మధ్య కాల్పుల విరమణ కోసం ఒక ఒప్పంద ప్రణాళిక సిద్ధమైన ట్లు వచ్చిన వార్తలు ఇన్వెస్టర్లలో ఉత్సాహాన్ని నింపాయి. హార్ముజ్ జలసంధి ద్వారా వాణిజ్యం మళ్లీ ప్రారంభమయ్యే అవకాశం ఉండటం మార్కెట్‌కు పాజిటివ్‌గా మారింది.
**తగ్గిన క్రూడాయిల్:**
శాంతి చర్చల వార్తలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 110 డాలర్ల కంటే దిగువకు చేరింది. ఇది మన దేశ ఆర్థిక వ్యవస్థకు, ద్రవ్యోల్బణం నియంత్రణకు ఉపకరిస్తుంది.
**పుంజుకున్న రూపాయి:**
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యల వల్ల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 93.04 స్థాయికి వచ్చింది. కరెన్సీ మార్కెట్‌లో ఒడుదొడుకులు తగ్గడం స్టాక్ మార్కెట్ రికవరీకి దోహదపడింది. దీనికితోడు ఆసియా మార్కెట్లైన జపాన్ నిక్కీ, దక్షిణ కొరియా కోస్పి రాణించడమూ మన మార్కెట్ సూచీలకు కలిసొచ్చింది

నినాదం మార్కెట్

## ప్యాకేజీ రూ.80 లక్షలు.. అందులో సగం కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్: ప్లేస్‌మెంట్ స్టోరీ వైరల్




సంవత్సరానికి ప్యాకేజీ రూ.80 లక్షలు.. కానీ అందులో రూ.40 లక్షలు కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్ అంటూ ఓ పాడ్‌కాస్టర్ చెప్పిన స్టోరీ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఐఐఎం కలకత్తాలో ప్లేస్‌మెంట్ సందర్భంగా వచ్చిన ఆఫర్ గురించి వెల్లడించారు. ఇంతకీ విషయం ఏంటంటే..?

వ్యాపారవేత్త అమన్ ధత్తర్వా ల్‌తో పాడ్‌కాస్టర్ కుశాల్ లోధా మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ఒక చిత్రమైన ప్లేస్‌మెంట్ గురించి వెల్లడిం చారు. "ఒకసారి ఐఐఎం కలకత్తాలో నిర్వహించిన ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఒక ఆఫ్రికా కంపెనీ కూడా భాగమైంది. అది రూ.80 లక్షలు ప్యాకేజీ ఆఫర్ చేసింది. పేపర్‌లో ఆ లెక్కలు ఆకట్టుకునేలా ఉన్నాయి. అయితే అందులో సగం కిడ్నాపింగ్ ఇన్సూరెన్స్ కోసం కేటాయించింది. ఆ లెక్కన చూసుకుంటే సదరు ఉద్యోగికి వచ్చేది రూ.40 లక్షలే. ఆఫ్రికాలో ఆ కంపెనీ సమీప ప్రాంతాల్లో కిడ్నాప్‌లు తరచూ జరుగుతుంటాయట. ఒకవేళ ఆ ఉద్యోగిని అపహరిస్తే.. కిడ్నాపర్లకు ఆ ఇన్సూరెన్స్ మొత్తం ఇచ్చి విడిపించుకు వస్తారు" అంటూ లోధా చెప్పిన మాటలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేశారు.

**తమ ఉద్యోగాలను కాపాడుకోవడానికి.. సహోద్యోగులకు ఎసరు:**

కొత్త ఏఐ ట్రెండ్..! ఒకవేళ కిడ్నాపర్లు రూ.41 లక్షలు డిమాండ్ చేస్తే.. ఆ ఉద్యోగి వచ్చే ఏడాది క్లెయిమ్ చేసుకోవాలా..? అని ఓ నెటిజన్ ప్రశ్నించారు. ఆ డబ్బుల కోసం ప్రతిఏడాది ఉద్యోగి స్నేహితులే కిడ్నాప్‌లు ప్లాన్ చేయొచ్చుగా అంటూ మరొకరు ఫన్నీగా కామెంట్ పెట్టారు. కొందరు ఆ కంపెనీ పేరు కూడా షేర్ చేశారు.

## ప్రతిరోజూ రూ.166 డిపాజిట్ చేస్తే చాలు

# రూ.20 లక్షలు మీ సొంతం.. !

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ బీమా సంస్థ అయిన ౹ా×జ అనేక అద్భుతమైన పథకాలను అందిస్తోంది. ఇవి మీ డబ్బుకు పూర్తి భద్రతను, బలమైన రాబడులను అందిస్తాయి.

ఈ రోజు అటువంటి ఒక ఎల్ఐసీ పాలసీ గురించి తెలుసుకుందాం. దీనిలో మీరు ప్రతిరోజూ కేవలం రూ.166 జమ చేయడం ద్వారా 20 లక్షల రూపాయల కార్పస్‌ను నిర్మించుకోవచ్చు. ఈ పాలసీ ఏమిటో? మీరు 20 లక్షల రూపాయల కార్పస్‌ను ఎలా నిర్మించుకోగలరో తెలుసుకుందాం.

ఈ ఎల్ఐసీ పాలసీని జీవన్ లాభ్ స్కీమ్ అని పిలుస్తారు. ఇది అత్యంత ప్రజాదరణ పొందిన పాలసీలలో ఒకటి. ఇది మీ పెట్టుబడిపై పన్ను ప్రయోజనాలను అందించడమే కాకుండా, ఇది ప్రభుత్వ నిధులతో నడిచేది కాబట్టి, మీ డబ్బును కోల్పోయే ప్రమాదం కూడా చాలా తక్కువ. అందుకే దీని వివరాలను తెలుసుకుందాం..




మీరు ఎన్ని సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది?: ఒక వ్యక్తికి 30 సంవత్సరాల వయస్సు ఉందని, అతను 25 సంవత్సరాల కాలానికి ఈ పాలసీని కొనుగోలు చేశాడని అనుకుందాం. ఈ సందర్భంలో వారు కేవలం 16 సంవత్సరాలు మాత్రమే ప్రీమియంలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ పాలసీ ప్రకారం, వారి హామీ మొత్తం రూ.10 లక్షలు ఉంటుంది. ఈ పాలసీకి వార్షిక ప్రీమియం సుమారుగా రూ.60,000 నుండి రూ.65,000 వరకు ఉంటుంది. దీనిని నెలవారీగా లెక్కిస్తే అది దాదాపు రూ.5,000 నుండి రూ.5,500 వరకు వస్తుంది. రోజువారీగా లెక్కిస్తే, ఈ మొత్తం సుమారుగా రూ.166 అవుతుంది.

మొత్తంగా ఎంత డబ్బు జమ చేయాల్సి ఉంటుంది?: మీరు డిపాజిట్ చేయవలసిన మొత్తం గురించి చర్చిద్దాం. మీరు సంవత్సరానికి రూ.5,000 ప్రీమియం చెల్లిస్తే, మొత్తం 16 సంవత్సరాల పాలసీ కాలంలో మీరు సుమారుగా రూ.9.6 లక్షలు డిపాజిట్ చేసి ఉంటారు.

20 లక్షల రూపాయలు ఎలా పొందాలి?: మీరు రూ.9.6 లక్షలు డిపాజిట్ చేస్తే మీకు రూ.20 లక్షలు ఎలా వస్తాయని ఇప్పుడు మీరు ఆశ్చర్యపోవచ్చు. ఈ ప్లాన్‌లో హామీ ఇచ్చిన మొత్తం రూ.10 లక్షలు. కంపెనీ రూ.8 నుండి రూ.10 లక్షల వరకు బోనస్‌ను కూడా అందిస్తుంది. అందుకే హామీ ఇచ్చిన రూ.10 లక్షల మొత్తాన్ని, రూ.10 లక్షల బోనస్‌ను కలిపితే మెచ్యూరిటీ సమయంలో మీకు సుమారుగా రూ.20 లక్షలు అందుతాయి.

## కౌన్సిలర్లను సన్మానించిన అసెంబ్లీ కోఆర్డినేటర్



**వికారాబాద్, ఏప్రిల్ 6(నినాదం :** మున్సిపల్ కౌన్సిల్ లో ప్రమాణ స్వీకారం చేసిన వికారాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు వరుసగా 33 వ వార్డు కౌన్సిలర్ గా బిజెపి కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అనిల్ యాదవ్,5 వ వార్డ్ కౌన్సిలర్ స్రవంతి శ్యామ్ రెడ్డి,24 వ వార్డ్ కౌన్సిలర్ రుచిత సాయి చరణ్ రెడ్డి,28 వ వార్డు కౌన్సిలర్ లావణ్య సురేందర్లను బీజేపీ అసెంబ్లి కౌన్సిలర్ వడ్ల నందు సోమవారం వికారాబాద్ లో సన్మానించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే స్పందించి కౌన్సిల్ మాట్లాడి ప్రజల తరపున పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి,మల్లా రెడ్డి,నర్సిములు,రాంచందర్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అల్వాల్, ఏప్రిల్ 6( నినాదం):** అల్వాల్ సర్కిల్ పరిధిలో బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలనువాడవాడల ఘనంగా నిర్వహించుకున్నారు. జెండావిష్కరణ చేసి స్వీట్లు పంచుకున్నారు అందరూ కలిసిమెలిసి భారతీయ జనతా పార్టీని ముందంజలో కొనసాగే విధంగా కలిసికట్టుగా పనిచేయాలని ప్రతి కార్యకర్త పార్టీకి పట్టుకొమ్మ నిలబడాలని కార్యకర్తలులేపార్టీ పట్టుకొమ్మలని అభిప్రాయపడ్డారు ,.ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన మాణిక్య రెడ్డి , పరాంకుశం మాధవ్, శ్రీనివాస వర్మను సత్కరించిన సీనియర్ నేత లక్ష్మణ్ ముదిరాజ్ . ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి , అశోక్ రెడ్డి ,మాధవ్, మల్లికార్జున గౌడ్, శ్రీనివాస్ వర్మ, రామ్మోహన్ గౌడ్ ,లక్ష్మణ్ ,కార్తీక్ గౌడ్ ,అనిల్ యాదవ్ ,అరవింద్ రెడ్డి, రామ్ సింగ్, రవి ,రాజు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి



**వికారాబాద్, ఏప్రిల్ 6(నినాదం ):** ఉదయం మధ్యంసేవించిన వ్యక్తి ట్రాక్టర్ నిర్లక్ష్యంగా నడపడంతో వ్యక్తిని బలంగా ఢీ కొనడంతో అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం జిల్లా పరిధిలోని మోమిన్ పేట ఎన్కతల రెవెన్యూ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం మర్పల్లి మండలం కోటమర్పల్లి గ్రామానికి చెందిన కావలి శేఖర్ (32) మరికొంత మంది కలిసి ఎండు గడ్డిని కోసి కుప్పలుగా చేర్చి విక్రయించుకుని ఉపాధి పొందుతున్న నేపథ్యంలో గడ్డి కోసం సోమవారం ఉదయం ఎన్కతల రెవెన్యూ పరిధిలో ఉన్న పేరం గ్రూప్స్ వెంచర్లో గడ్డి కోయడానికి వచ్చిన శేఖర్ బైక్ దిగి నడుచుకుంటూ అంతర్గత రోడ్డులో వెళు తున్నాడు. ఈ క్రమంలో తప్పతాగిన మైకంలో ఎన్కతల గ్రామానికి చెందిన వడ్డె రాజశేఖర్ నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపి నడుచుకుంటూ వెళు తున్న కావలి శేఖర్ ను బలంగా ఢీ కొట్టి దాదాపు కొంతదూరం ఈడుచుకుంటు వెళ్లడంతో బలమైన గాయాలకు గురైన శేఖర్ అక్కడికి అక్కడే మృతి చెందాడు. పొట్టకూటికోసం పొలిమేర్లు దాటి వచ్చి నిర్లక్ష్యపు డ్రైవింగ్ భారీనా పడి అసువులు బాయటం బాధాకరమని స్థానికులు వాపోయారు. పేరం గ్రూప్స్ లో జరిగిన ఈ ఘటనకు వెంచర్ యాజమాన్యం కూడా బాధ్యత వహించాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. మృతుడు శేఖర్ కు భార్య యాదమ్మ, బాబు (12) పాప ఉంది. బాబు మూగని తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం కూడా ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు మోమిన్ పేట ఎస్ ఐ భరత్ భూషణ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమన్వయంతో పని చేయాలి

### కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 06 (నినాదం):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో నిర్వహిస్తున్న "హెల్త్ వీక్" కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేసి, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. జిల్లాలో ఆరోగ్య సేవల బలోపేతం, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపు లక్ష్యంగా ఈనెల 6 నుండి 11 వరకు నిర్వహిస్తున్న "హెల్త్ వీక్" కార్యక్రమాలపై సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డ్రగ్స్ కంట్రోల్, ఫుడ్ సేఫ్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులు, మెడికల్ మరియు నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. హెల్త్ వీక్ సందర్భంగా రోజువారీగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు, జిల్లా స్థాయి



కార్యాచరణ, ప్రజలకు అవగాహన కల్పించే చర్యలపై సమీక్షించి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 6 నుండి 11 వరకు జరగనున్న హెల్త్ వీక్ కార్యక్రమాలను అన్ని శాఖలు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఆయా కార్యక్రమాలలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిర్వహించే ర్యాలీలను విస్తృతంగా నిర్వహించి ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం కల్పించాలని సూచించారు. హెల్త్ వీక్‌లో భాగంగా ఏప్రిల్ 6 ఆహార భద్రత దినం, 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, 8 న సురక్షిత తల్లి దినం, 9న ఎయిడ్స్ అవగాహన ఒ నివారణ దినం 10న హోమియోపతి, ఆయుష్ దినం ఏప్రిల్ 11 న ఔషధ నియంత్రణ బలోపేత దినం కార్యక్రమాల సందర్భంగా సంబంధిత అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాలపై ఫోటోలు, వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, డిఎంఅండ్ హెచ్ ఓ వసంత్ రావు, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ, జిజిహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, డీసీహెచ్ఎస్ కవిత, ప్రోగ్రాం అధికారులు, డాక్టర్ నాగనిర్మల, డాక్టర్ శశాంక్ ,డీడబ్ల్యుఓ లలిత కుమారి, డ్రగ్స్ కంట్రోల్, ఫుడ్ సేఫ్టీ, జైలు శాఖాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి

### ఆకుల సతీష్ డిమాండ్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం) :** మెడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ భూములు భారీ స్థాయిలో అన్యాక్రాంతం అవుతున్నాయని ఆకుల సతీష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. నిజాంపేట్ -- సర్వే నెం. 233/22, 24, 25, 26, 27 అంశం: 1964--65 సంవత్సరాల్లో సుమారు 14 ఎకరాల లావణ్య పట్టా భూమిని నిజాంపేట్ ప్రాంతానికి చెందిన కొంతమంది రైతులకు వ్యవసాయం కోసం కేటాయించారు. అసైన్ రైతులు సంబంధిత అధికారుల నుంచి ఎన్‌వోసీ పొందకుండా ఈ భూమిని అక్రమంగా వెంచర్‌గా(2008) మార్చి ప్లాట్లుగా విక్రయించారు. ఈ అక్రమాలపై అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భూమి బదిలీలను/ప్లాట్స్ చేయడం (2010)రద్దు చేశారు. అనంతరం అమృత రావు హైకోర్టులో( డబ్ల్యూ పి : 34867/2011)( డబ్ల్యూ పిఎంపి నంబర్. 3586/2014, డబ్ల్యూ ఏ నెంబర్. 191822/2014) కేసు వేయగా, అధికారులు సరైన కౌంటర్ దాఖలు చేయకపోవడంతో కేసు అనుకూలంగా వెళ్లలేదు. ప్రస్తుతం ప్రైవేట్ వ్యక్తులు గత 5 రోజులుగా ఈ భూమిని ఆక్రమించి భూమి చదును చేయడం, నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతోంది.

**ప్రగతి నగర్ -- సర్వే నెం. 186**

ప్రగతి నగర్‌లోని సర్వే నెం. 186లో సుమారు 15 గుంటల ప్రభుత్వ భూమిని సర్వే నెం. 182గా చూపిస్తూ అక్రమంగా ప్లాట్లుగా రిజిస్ట్రేషన్ చేశారు. అనంతరం ఈ భూమిని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి.వి. రాఘవులకు గిఫ్ట్ డీడ్ ద్వారా బదిలీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇంకా, ప్రభుత్వ భూమిలోనే నిర్మాణ



అనుమతులు కూడా పొందినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే ఫిర్యాదు చేసినప్పటికీ, అధికారులు కేవలం సర్వే నిర్వహించి అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదు. నిజాంపేట్‌లోని 14 ఎకరాల ప్రభుత్వ భూమిపై జరుగుతున్న ఆక్రమణలను వెంటనే నిలిపివేయాలని హైకోర్టులో తక్షణమే అప్పీల్ పిటిషన్ దాఖలు చేయాల ఫిర్యాదుల సూచించారు. భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలి (మినీ స్టేడియం/హాస్పిటల్/ జూనియర్ కాలేజ్) నిర్మాణాలు చేపట్టాలి. ప్రగతి నగర్ సర్వే నెం. 186లోని ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోని హెచ్ఎండీఏ ఇచ్చిన అక్రమ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలి. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి కాబట్టి వాటిని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఈ అంశాలపై జిల్లా కలెక్టర్ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాండు, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్, ఏప్రిల్ 6(నినాదం):** ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజవాణి కార్యక్రమంలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిస్కారం చేయాలని సంబంధించిన అధికారులకు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదు పై తక్షణ చర్యలు అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా భూసంబంధిత సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహనిర్మాణ పథకాలు, ఉపాధి అంశాలపై 120 వినతులు అందాయన్నారు. ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుపై సమయపాలనతో చర్యలు తీసుకొని సమస్య లను పరిష్కరించాలని అన్నారు. ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆర్ డి ఓ మంగీ లాల్, జడ్ పి సి ఇ ఓ సుధీర్,ఆర్ డి ఓ వాసు చంద్ర,డి ఆర్ డి ఓ శ్రీనివాస్, వివిధ శాఖ ల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



**సిద్దిపేట ఏప్రిల్ 6 (నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ పోరాటాలు చేస్తోందని బీజేపీ జిల్లా కార్యదర్శి వాసర యాదమల్లు తెలిపారు.ప్రపంచ దేశాలు యుద్ధంతో అట్టుడుకుతున్నా,దేశ ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధిలో ముందుకు వెళుతోందని అన్నారు.వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీ పార్టీయేనని అన్నారు.నంగునూరు మండలంలోని మగ్దూంపూర్ గ్రామంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.నాయకులు మంత్రి కొమురయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బెండల రాజలింగం,మయోజు రాజయ్య,అచ్చిన రవి,జాప అంజయ్య,బండారు భూపతి పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు..
# తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం







**• బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని డీప్ రూట్స్ హై స్కూల్ ఆవరణలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు రూపకల్పనలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని, తల్లిదండ్రులు ప్రతిరోజు కొంత సమయాన్ని పిల్లలతో కేటాయించి మాట్లాడితే పిల్లల్లో మానసిక ధైర్యం పెంపొందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేషు కుమార్, ప్రిన్సిపల్ ఛాయాదేవి, నాయకులు నదీమ్ రాయ్, ఆటో బలరాం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి



**వికారాబాద్, ఏప్రిల్ 6(నినాదం):** రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ ద్వారా తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, హైదరాబాద్, తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ మైనారిటీ యువతకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించుటకు పలు దేశాలలో ఉద్యోగావకాశాలు అందుబాటులో ఉన్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ అధికారిని ఎస్ రాజేశ్వరి సోమవారం ఒక ప్రకటన జారి చేస్తూ తెలియజేశారు. జిల్లాలోని అర్హత గల మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా సూచించారు. అందుబాటులో ఉన్న విదేశీ ఉద్యోగ అవకాశాలు ఈ విధంగా ఉన్నాయని చెప్పారు. జర్మనీ నర్సింగ్ ఉద్యోగాలు, పోస్టు రిజిస్టర్డ్ నర్సులు (పురుషులు, మహిళలు) అర్హత జి ఎన్ ఎం, బిఎస్సీ నర్సింగ్ సంబంధిత అనుభవం ఉండాలని అన్నారు. వార్షిక వేతనం సుమారు రూ 22 లక్షల నుండి 25 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. అదనపు ప్రయోజనాలు ఓ టీ ఇతర అలవెన్సులు కూడా ఉంటాయాని అన్నారు. ఇంగ్లీష్ బాషా నైపుణ్యం ఉండాలని అన్నారు. అవసరమైతే జర్మన్ శిక్షణ ఉంటుందని చెప్పారు. జర్మనీ, ఎలక్ట్రికల్, పవర్ లైన్, టెక్నీషియన్, ఉద్యోగాలు అర్హత డిప్లొమా,బి.టెక్, సంబంధిత సాంకేతిక కోర్సు వేతనం నెలకు సుమారు రూ 2910 (భారత కరెన్సీలో సుమారు 3 లక్షలు) ఉచిత వసతి సౌకర్యం ఉంటాయని అన్నారు. ఖతార్ దోహా నర్సింగ్ ఉద్యోగాలు ఉన్నాయని రిజిస్టర్డ్ నర్సులు జి ఎన్ ఎం, బి ఎస్సీ నర్సింగ్ హర్హత ఉండాలని అన్నారు. కనీసం రెండు సంవత్సరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. వేతనం నెలకు 5000 క్యూ ఎ ఆర్ సుమారు 1,21,000 పైగా, ఉచిత వసతి, రవాణా, విమాన టికెట్, మెడికల్ ఇన్సూరెన్సీ స్,హాస్పిటాలిటీ, ఇతర ఉద్యోగాలు క్రింది పోస్టులకు ఉద్యోగావకాశాలు ఉన్నాయిని తెలిపారు. హౌస్ కీపింగ్ ,వెయిటర్లు , బార్టెండర్లు ,కుక్స్ , హోటల్ రిసెప్షనిస్ట్ , స్పా థెరపిస్టులు ,ఎలక్ట్రిషియన్లు ప్లంబర్లు , లైఫ్ గార్డులు ,గార్డెనర్లు , బెల్ బాయ్స్ ,ఫిషర్‌మెన్వే వేతనం: సుమారు రూ 97,000 నుండి రూ 1,22,000 వరకు నెలకు ఉంటుందని చెప్పారు. సాధారణ నిబంధనలు ఈవిధంగా ఉన్నాయని అన్నారు. వయస్సు 21 నుండి 35 సంవత్సరాలు, ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం తప్పనిసరి, రెండు నుండి 3 సంవత్సరాల అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. వసతి, ఆహారం, మెడికల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా కల్పించబడును. అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీ అభ్యర్థులు తమ బయోడేటా, సీవీని వెంటనే tomcomglob-al@gmail.com , tomcom.resume@gmail.com, tom-com.resume@gmail.comలో సమర్పించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు నంబర్లు 7993357103 సంప్రదించాలని సూచించారు.

# ఔషధ పరిశోధనలో సమగ్ర శిక్షణ

### గీతంలో ప్రారంభమైన నాలుగు రోజుల ఫార్మాఎక్స్ ప్లోర్-2026

**పటాన్చెరు, ఏప్రిల్ 06(నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు బి.ఫార్మ్ చివరి ఏడాది విద్యార్థుల కోసం 'ఫార్మాఎక్స్ ప్లోర్-2026: అధునాతన ఔషధ పరిశోధన అంతరంగం' అనే నాలుగు రోజుల ప్రయోగశాల సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అత్యాధునిక పరిశోధనా సదుపాయాలు, వర్ధమాన ఔషధ అభివృద్ధి సాంకేతికతలను ఔత్సాహిక ఫార్మసిస్టులు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక విశిష్ట వేదికను కల్పించింది. ఇందులో పాల్గొంటున్నవారు అధ్యాపకులు, పరిశోధకులతో చురుకుగా సంభాషిస్తూ, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో విస్తృతంగా ఉపయోగించే ఆధునిక పరికరాలు, వినూత్న పరిశోధన సాధనాలతో ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతున్నారు. సమగ్ర అభ్యాస అనుభవంలో భాగంగా, విద్యార్థులను మార్గదర్శక ప్రయోగశాల పర్యటలకు తీసుకెళ్లి, అత్యాధునిక విశ్లేషణాత్మక పరికరాలను ప్రత్యక్షంగా చూసేందుకు వీలు కల్పిస్తున్నారు. మోల్ సాఫ్ట్ సాధనాలను ఉపయోగించి కంప్యూటేషనల్ డ్రగ్ డిజైన్ పై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. అలాగే అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలలో త్రీడీ ప్రింటింగ్ అనువర్తనంపై ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శిస్తున్న కీలక సాంకేతికతలలో హై-ఫెర్ఫార్మెన్స్ లిక్విడ్ క్రోమాటోగ్రఫీ (హెచ్పీఎల్సీ), ప్రిపరేటివ్ హెచ్పీఎల్సీ, హై-ప్రెజర్ హోమోజనైజర్స్ (హెచ్.పీ.హెచ్), రియోమీటర్ల వంటి అధునాతన ఫార్ములేషన్ అభివృద్ధి పరికరాలతో పాటు, ఇతర అత్యాధునిక ఔషధ విశ్లేషణ



పరికరాలున్నాయి. ఈ కార్యక్రమం అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలు, ఫార్ములేషన్ అభివృద్ధి, ఔషధ ఉత్పత్తులు ప్రయోగశాల స్థాయి పరిశోధన నుంచి పారిశ్రామిక తయారీకి మారే కీలక పరివర్తనపై లోతైన అవగాహనను కల్పిస్తోంది. ఔషధ ఉత్పత్తుల భద్రత, సమర్థతను నిర్ధారించడంలో కీలకమైన అంశాలైన ప్రక్రియ ఆప్టిమైజేషన్, నాణ్యత హామీ, నియంత్రణ నిబంధనలు అమలుపై ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ పర్యవేక్షణలో, అధ్యాపక బృంద సహకారంతో డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ పూజా మిట్టల్ తదితరులు ఈ కార్యక్రమాన్ని సమర్థంగా సమన్వయం చేస్తున్నారు. ఇది గురువారం వరకు కొనసాగనుంది. అనుభవపూర్వక అభ్యాసం పట్ల గీతం యొక్క నిబద్ధతకు, విద్యా పరిజ్ఞానానికి, పరిశ్రమ ఆధారిత ఔషధ పరిశోధనలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడానికి చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ఈ కార్యక్రమం ఓ నిదర్శనంగా నిలుస్తోంది.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన శిల్పారెడ్డి



**కాప్రా, ఏప్రిల్ 6 (నినాదం ):** రాగిరి జ్యోతి మోహన్ రెడ్డి సేవా సంస్థ చైర్మన్ రాగిరి మోహన్ రెడ్డి, అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి ప్రధాన కార్యదర్శి పవన్ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాచారం హెచ్ఎంటి నగర్ ప్రధాన రహదారి బస్సు కూడలి వద్ద చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాజపా మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా.మేకల శిల్పారెడ్డి, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్, హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, మాజీ అధ్యక్షులు మల్కా ప్రకాష్, జిల్లా నాయకులు మల్లెల నర్సింగ్ రావు, బెక్కరి రవీందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అనిత పద్మారెడ్డి , అభిషేక్ గౌడ్, విరూపాక్ష, నవీన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, పాదం వెంకటేష్, రమేష్ గౌడ్, కె శ్రీనివాస్ యాదవ్, బాలు, భాస్కర్, కిషోర్, వెంకటేశ్వర్లు, వెంకటేష్ , ఓ వెంకటేష్, నరసింహారెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సురేందర్, మహిళా నాయకురాలు వరలక్ష్మి ,డింపుల్, కల్పన, జ్యోతి రెడ్డి, అఖిల పార్టీ నాయకులు సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ గౌడ్, రామకృష్ణ, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి , మధుసూదన్ రెడ్డి, రాంబాబు, చారి, నాగరాజు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సామాజిక వర్గం రాజకీయంగా రాణించాలి

### ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి వితరణ



**జవహర్ నగర్, ఏప్రిల్ 6 (నినాదం):** ముదిరాజ్ సామాజిక వర్గం రాజకీయంగా రాణించాలని సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అనిల్ కుమార్ ముదిరాజ్ అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ కు చెందిన అరికెల అనిల్ కుమార్ ముదిరాజ్ సోమవారం రూ. 1,00,116( లక్ష నూట పదహారు రూపాయలు) వితరణ చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ యాదగిరిగుట్టలో నిర్మాణం చేస్తున్న ముదిరాజ్ సంఘం భవనానికి కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులకు చెక్కును అందజేశారు. లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు అనిల్ కుమార్ కు ఎల్లప్పుడూ ఉండాలని సొసైటీ సభ్యులు ఆకాంక్షించారు.

## రాజీవ్ వీకర్ సెక్షన్‌లో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం



**అల్వాల్, ఏప్రిల్ 6 (నినాదం):** అల్వాల్ సర్కిల్ రాజీవ్ పీక సెక్షన్ లో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు. కొత్తచెరువు గుర్రపు డెక్క తొలగింపు తర్వాత ఇళ్లలోకి నీరు చేరుతున్నందున సమస్య గుర్తించి. అధికారులకు ఆదేశించారు.స్వచ్ఛ సర్వేక్షన్ లో క్లీన్ సిటీ -గ్రీన్ సిటీ లో భాగంగా రాజీవ్ వీకర్ సెక్షన్ లో ప్రతి ఇంటింటికి తిరుగుతూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా పై కాలనీవాసులకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ చెత్తను స్వచ్ఛ ఆటో కు మాత్రమే వేయాలని బహిరంగ ప్రదేశాలలో వేయొద్దని ఆటోకు మాత్రమే ఇవ్వాలని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ,డిప్యూటీ కమిషనర్ బోగేశ్వర్లు, డి ఈ ఈ సత్యనారాయణ, జవాన్ మహేందర్, వెంకటేష్, గణేష్, రాజు, శంకర్, దశరథ్, హనుమంతరావు, ఆరిఫ్, జావేద్, జ్యోతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదించడం అభినందనీయం



**సిద్దిపేట ఏప్రిల్ 6 (నినాదం):** తెలంగాణ అసెంబ్లీ లో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్లు ఆమోదించడం అభినందనీయమని, చరిత్రాత్మకం అని సిద్దిపేట లీగల్ సెల్ అత్తారిటీ ప్యానల్ అడ్వకేట్ రియాజుద్దీన్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా అడ్వకేట్స్ పై దాడులు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో ఆమోదించిన బిల్లు వల్ల అడ్వకేట్స్ లకు ఉపశమనం కలుగుతుందని అన్నారు. అన్యాయంగా న్యాయవాదులపై దాడులు చేస్తా చట్ట రీత్యా చర్యలు తీసుకోవచ్చాన్నారు ఇలాంటి బిల్లును ఆమోదించిన ప్రభత్వనికి ధన్యవాదాలు తెలిపారు. ఇదొక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.

## ఘనంగా మరకత లక్ష్మీ గణపతి ఆలయంలో బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, ఏప్రిల్ 6 (నినాదం):** కానాజీ గూడా డైరీ ఫార్మ్ రోడ్ ల వెలసినమరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం దశమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి సుప్రభాత సేవ విశేష అభిషేకంలు భక్తులచే స్వయంగా హోమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. బ్రహ్మోత్సవ హోమ కార్యక్రమంలో పాల్గొనే భక్తుల కు ఏలినాటి శని దోషాలతో శని బాధపడుతున్న వారందరికీ నవగ్రహ దోషాలు అభీష్ట సిద్ధి ఆటంకాలు తొలగి సకల శ్రేయస్సును కలుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అనేక భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిర్కరించిన కేంద్ర సహాయ హోంమంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్,ఏప్రిల్6(నినాదం):** కరీంనగర్ నగరంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా చైతన్యపురి కాలనీలోని తన నివా సంలో కేంద్ర సహాయ హోంమంత్రి బండి సంజయ్ కుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతి నిధి, ఉప మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, గరకార్పొరేటర్లు,ముఖ్యనాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. జెండా ఆవిష్క రణ అనంతరం నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు.

# పత్తిపాక పాఠశాలను సందర్శించిన జర్మనీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఓడేట్టే మేజమే కల్డవల్



**ధర్మారం,ఏప్రిల్6 (నినాదం):** మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలను ఈరోజు జర్మని దేశానికి చెందిన మై వాయిస్ ఫర్ పూర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఓడేట్టే మేజమే కల్డవెల్ సందర్శించారు. ఈ సంద ర్భంగా పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, బోధనా విధానాలు,పాఠశాల మౌలిక వసతులు, ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సదుపాయాలు పరిశీలించారు. విద్యార్థులతో పాఠశాలలో బోధన విధానం, ఫలితాల సాధన, కావాల్సిన వసతుల వంటి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న పాఠశాల గురించి పవర్ పాయింట్ ప్రెజెం టేషన్ ద్వారా వివరిస్తూ గత డెబ్బై ఏళ్ల క్రితం ప్రారంభించిన ఈ పాఠశాలకు పత్తిపాక గ్రామంతో పాటు చుట్టుపక్కల పది గ్రామాల నుండి విద్యార్థులు కాలినడకన వచ్చి ఈ పాఠశాలలో విద్యనభ్యసిం చేవారని వేలాది మంది విద్యార్థులకు అక్షర జ్ఞానం అందించిన గొప్ప వారసత్వ సంపద ఈ పాఠశాల స్వంతం అనీ, ఇది ఒక పాఠశాలనే కాకుండా పేద విద్యార్థులకు ఒక అక్షర దేవాల యం అనీ అన్నారు. ఈ పాఠశాల 1989 లో బైఫర్ కేట్ అయ్యి ప్రాథమిక, ఉన్నత పాఠశా లలుగా ఏర్పడ్డాయన్నారు. ఇలాంటి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గత విద్యాసంవత్సరం వరకు నలభై రెండుగా ఉండగా ఉపాధ్యాయ బృందం, యువత, గ్రామ ప్రముఖుల సహకారంతో గత సంవత్సరం బడిబాటలో తల్లిదండ్రులకు నమ్మకం కలిగించి ఒక ఆటో ఏర్పాటు చేసుకొని యాభై నాలుగు మంది వివిధ ప్రవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులను చేర్చుకొని ప్రస్తుతం తొంభై ఆరుకు చేరుకున్నామన్నారు. ప్రస్తుతం పాఠశాలకు వాటర్ ప్లాంట్, ప్లే జోన్, టీచింగ్ ఆర్టికల్స్ తో పెయింటింగ్, విద్యార్థుల రవాణా సౌకర్యానికి చేయూత కావాల్సిందిగా ఓడేట్టే మేజమే కల్డవల్ ను కోరగా వారు తప్పకుండా తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా వసతుల కల్పనకు సహకారం అందిస్తామని తెలిపారు. రీడింగ్ ఛాంపియన్‌గా జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన ఆధ్యంత్ ను, స్పోర్ట్స్ పోటీలో రాష్ట్ర స్థాయికి వెళ్లిన ప్రజ్వల్ ను, గురుకుల పాఠశాలలో సీట్లు సాధించిన హనీస్ సుల్తానా, అక్షదలను అభినందించారు. అలాగే ఓడేట్టే ను పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువా, మెమోంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు నూతి మల్లన్న, ఉమెన్ డెవలప్ మెంట్ వెల్ఫేర్ రాష్ట్ర కార్యదర్శి జమున రాణి,ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు విఠల్,ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత,అనుమల్ల శారద, సిరిపురం సునీల్, ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్ ద్విటి హైమావతి, అరుణశ్రీ,చొప్పదండి బాయ్స్ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ,నర్సింగాపూర్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి,కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,అంగన్వాడీ టీచర్ వినోద, విద్యార్థుల తల్లిదండ్రులు,అనిల్, లచ్చిరెడ్డి, కవిత, చంద్రకళ, అంజలి, నర్సవ్వ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిసిఎంబి సందర్శించిన పారమిత విద్యార్థులు

### శాస్త్ర ప్రపంచంపై అవగాహన పెంపు
### ప్రాజెక్టు ఆధారిత అభ్యాస విజేతలకు ప్రాయోగిక శాస్త్ర అనుభవం




**కరీంనగర్, ఏప్రిల్ 6(నినాదం ):** హైదరాబాద్‌లోని సిఎస్ఐఆర్-సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సిసిఎంబి)ను పారమిత విద్యాసంస్థల ప్రాజెక్టు ఆధారిత అభ్యాస (పి.బి.ఎల్) విజేతల బృందం సందర్శించింది. తరగతి గది అభ్యాసం మరియు ఉన్నత స్థాయి శాస్త్రీయ పరిశోధన మధ్య అంతరాన్ని తగ్గించే లక్ష్యంతో ఈపర్యటనను నిర్వహించారు. పాఠశాల వార్షిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతిగా ఈ అవకాశాన్ని కల్పించారు. పి.బి.ఎల్ విభాగాధిపతి లలిత్ మోహన్ సాహు నాయకత్వంలో 12 బృందాలకు చెందిన 60 మంది విద్యార్థులు, వారి మార్గదర్శకులతో కలిసి ఈ పర్యటనలో పాల్గొన్నారు.సిసిఎంబి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వేణుగోపాల్‌తో విద్యార్థులు సంభాషించి శాస్త్ర పరిశోధనలపై అవగాహన పెంపొందించుకున్నారు. పయోగశాలల సందర్శనతో పాటు శాస్త్రీయ చిత్ర ప్రదర్శనను వీక్షించారు. జంతు సంరక్షణ కేంద్రం, ఈగల ప్రయోగ శాల, జీబ్రా చేపల పరిశోధన విభాగా లను పరిశీలించారు. సంస్థ చైర్మన్ డా.ఇ. ప్రసాద్‌రావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి పెంపొందించడానికి ఇటువంటి పర్యటనలు అవసరమని తెలిపారు. ఈ అనుభవం ద్వారా విద్యార్థుల్లో జీవశాస్త్రంపై లోతైన అవగాహన, ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.పర్యటన అనంతరం విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, శాస్త్రీయ ప్రయోగాలను ప్రత్యక్షంగా చూడడం ద్వారా భవిష్యత్తులో బయోటెక్నాలజీ, వైద్య రంగాల్లో అవకాశాలపై స్పష్టత లభించిందని తెలిపారు. విజయవం తంగా పర్యటన పూర్తి చేసుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, ప్రశాంత్, బాలాజీ, శ్రీకర్ తదితరులు అభినందించారు.

### గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల
# పాత్ర అత్యంత కీలకం

### కందుగుల గ్రామ ఉపసర్పంచ్ మండ సతీష్



**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం) :** గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని కందుగుల గ్రామ ఉపసర్పంచ్ మండ సతీష్ అన్నారు. సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు జనరల్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సతీష్ మాట్లాడుతూ... పంచాయతీ సమావేశాలలో తీర్మానాలను ప్రవేశపట్టడంలో వార్డు సభ్యులకు అధికారం ఉంటుందన్నారు. పంచాయతీ రికార్డులను సైతం పరిశీలించవచ్చునని చెప్పారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఐక్యంగా ఉండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టంపై వార్డు సభ్యులు అవగాహన పెంచుకోవాలన్నారు. వార్డు సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవలన్నారు. వార్డుల్లోని పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. గ్రామ పంచాయతీల్లో వార్డు సభ్యుడు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని సమన్వయం చేసుకుంటూ అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

# కుక్కకాటు బాధితురాలికి ఆర్థికసాయం



**బుగ్గారం, ఏప్రిల్ 6(నినాదం):** బుగ్గారం మండలం యశ్వంతరావుపేట్ గ్రామపంచాయతీ సిబ్బందిగా పనిచేస్తున్న మహిళ దూడ లచ్చవ్వ ఇటీవల కుక్క కాటు కి గురైంది. ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనియంగా ఉండడంతో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ విషయాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోసం సహాయపడతామని హామీ ఇచ్చారు. తదనంతరం గోపులాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన రవీందర్,లింగన్న కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై మహిళ రైతులకు అవగాహన సదస్సు



**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం):** ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఇల్లంతకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో డెమో ఫార్మర్ ఇంగిలే పద్మ నాగయ్య వ్యవసాయ క్షేత్రం వద్ద సోమవారం మహిళ రైతులకు భూమి సుపోషణ సంరక్షణ పద్ధతులపైన బి ఆర్ సి ఇంచార్జ్ మురళీధర్ రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేలను సంరక్షించు కోవడానికి అలాగే భూమిలో జీవ వైవిద్యం పెరగడానికి నవధాన్యాలు చల్లు కోవాలని అదేవిధంగా ఘన జీవామృతం ద్రవ జీవామృతం పారించు కోవాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లో పంట వ్యర్థాలను తగలబెట్టవద్దని మహిళ రైతులకు సూచించడం జరిగింది. ఇందులో సుమారుగా 30 మంది మహిళా రైతులు ఫీల్డ్ ఫెసిలెటర్స్ మమత, కుమార్ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



**జమ్మికుంట,ఏప్రిల్ 6 (నినాదం):** భారతీయ జనతా పార్టీ 48వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం లోని కనగర్తి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామ బూత్ అధ్యక్షుల చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో అత్యంత ప్రముఖ రాజకీయ పార్టీగా నిలిచి, దేశ అభివృద్ధి, జాతీయ సమగ్రత, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. "సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే నినాదంతో సమాన అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి అవకాశాలు మహిళా సాధికారత వంటి అంశాలలో అనేక పథకాలను అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతుందని పేర్కొన్నారు. అలాగే దేశ భద్రత, ఆర్థికాభివృద్ధి, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తోంది. పార్టీ సిద్ధాంతాలు, విలువలు గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని పార్టీ స్థాపకుల సేవలను స్మరించుకున్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి,బండి సాంబరాజు,వట్టపెల్లి శరత్ చంద్ర,మట్ట బాల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,దురిశెట్టి ఓంకార్,కలకోట సమ్మయ్య,దేవునూరి కిరణ్,బుర్ర మల్లయ్య,వంగ లింగారెడ్డి, ఉయ్యాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడికి ఘన సన్మానం




### గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేయాలి
### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి
### దొంతరవేన రమేష్ యాదవ్‌ను సన్మానించిన జడ్పీ మాజీ చైర్మన్

**జమ్మికుంట,ఏప్రిల్6 (నినాదం) :** జమ్మికుంట మండల బిజెపి అధ్యక్షుడిగా ఎన్నికైన మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన దొంతరవేన రమేష్ యాదవ్ ను కరీంనగర్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ కనుమల్ల విజయ గణపతి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో జమ్మికుంట మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రమేష్ కు సూచించారు. కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న యువతీ యువకులకు బిజెపి అందించిన పథకాలను తెలుపుతూ గడప గడప కు వివరించాలని కోరారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాలు మెచ్చుకునేలా భారత ప్రధాని పాలన కొనసాగుతుందని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కూడా బిజెపిపార్టీ అధికారంలోకి వస్తుందని ఇప్పటి నుండే ప్రతికార్యకర్త ఒకసైనికుడు వలె పని చేసి బిజెపిని బలోపేతంచేయాలని తెలిపారు.

### పార్టీని నమ్ముకుంటే పదవులు వస్తాయి... జడ్పీ మాజీచైర్మన్ కనుమల్ల విజయ గణపతి

భారతీయ జనతా పార్టీలో కష్టపడి పని చేసిన నాయకుడికి పదవులు లభిస్తాయని క్రమశిక్షణ కలిగిన పార్టీగా భారతీయ జనతా పార్టీకి పేరు ఉందని ఆపేరు నిలబెట్టేలా పార్టీ అభివృద్ధి కోసం శ్రమించాలని నూతన మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రమేష్ యాదవ్ ను సన్మానించారు. బీసీ బిడ్డగా ప్రజల మనసు గెలిచిన రమేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని మండలంలోని ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగిరే విధంగా కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని అందుకోసం మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆమె పేర్కొన్నారు.

### పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తా.. రమేష్

ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జమ్మికుంట పార్టీ మండల అధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్‌కి జమ్మికుంట పట్టణ మండల జిల్లా బిజెపి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో గ్రామీణ ప్రాంతాలలో పార్టీని బలోపేతం చేస్తానని క్రమశిక్షణతో పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు పోతానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదం వల్ల ఈ స్థితికి వచ్చానని వారికి సేవ చేసుకునే అదృష్టం కలిగించిన బిజెపి నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జూబ్లీనగర్‌లో కవల ఆడబిడ్డల హత్య కేసు ఛేదన

### ఆస్తి, లింగ వివక్ష కారణంగా తండ్రితో పాటు ముగ్గురు కుటుంబ సభ్యుల అరెస్ట్




**కరీంనగర్, ఏప్రిల్ 6(నినాదం):** కరీంనగర్ రూరల్ మండలం జూబ్లీనగర్‌లో కవల ఆడబిడ్డలను హత్య చేసిన కేసును పోలీసులు ఛేదించారు. ఈఘటనలో తండ్రి సహా నలుగురు కుటుంబ సభ్యులను అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, కచ్చు శ్రీశైలం (28) తన భార్య మౌనికతో 2020లో వివాహం చేసుకోగా, 2022లో గీతంశి, గీతన్విక అనే కవల ఆడబిడ్డలు జన్మించారు. అయితే మగబిడ్డ కావాలనే కోరికతో పాటు,ఆస్తిఆడబిడ్డల పెళ్లిళ్లకే ఖర్చవుతుందనే భావనతోశ్రీశైలం తన తల్లిదండ్రులు అశోక్, లావణ్య, తమ్ముడు రాకేష్‌తో కలిసి హత్యకు పథకం రచించాడు. ఏప్రిల్ 3న పిల్లలను పొలం వద్దకు తీసుకెళ్లిన శ్రీశైలం, ఇతర నిందితుల సహకారంతో ఇద్దరు చిన్నారులను వ్యవసాయ బావిలోకి తోసి హత్య చేశాడు. అనంతరం అనుమానం రాకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు నటించాడు. గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితులను గోపాల్‌పూర్‌లో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించారు. అరెస్టైన వారిలో కచ్చు శ్రీశైలం, కచ్చు అశోక్, కచ్చు లావణ్య, కచ్చు రాకేష్ ఉన్నారు. హత్యకు ఉపయోగించిన ద్విచక్ర వాహనం, మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును వేగంగా ఛేదించిన పోలీసు అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు. నిందితులను న్యాయస్థాన రిమాండ్‌కు తరలించారు.

# చెల్పూర్‌లో అంగన్వాడీ కేంద్రాల సందర్శన

### గర్భిణీలకు పూర్తి సహకారం: సర్పంచ్ వంతడుపుల కస్తూరి



**హుజురాబాద్ , ఏప్రిల్ 5(నినాదం):** హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాలను గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను పరిశీలించి, గర్భిణీలు, బాలింతలకు అందించే టేక్ హోమ్ రేషన్ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీలకు గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న బాలామృత్ ప్యాకెట్లు మరియు గుడ్లను అర్హులైన లబ్ధిదారులు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు. గర్భిణీలు ,బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, కేంద్రాల భవనాలను త్వరలోనే మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిద్ధాంతం, కార్యకర్తలే బీజేపీ బలం: కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్, ఏప్రిల్ 6(నినాదం ):** గన్నేరువరం మండలం గుండ్లపల్లి స్టేజ్ వద్ద సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్టీ జెండా గద్దెను ఆవిష్కరించి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ తన సిద్ధాంతం, భావజాలంతోనే ఈ స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా బీజేపీ నిలిచిందని, ఇది కార్యకర్తల ఆధారిత పార్టీ అని తెలిపారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన పార్టీ నేడు దేశాన్ని నాయకత్వం వహించే స్థాయికి చేరిందని, వరుసగా మూడు సార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని అన్నారు. అంత్యోదయ సిద్ధాంతంతో పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. "దేశం ముందు, పార్టీ తరువాత, వ్యక్తి చివర" అనే నినాదంతో బీజేపీ ముందుకు సాగుతోందని వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరవేయాలని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరం పోరాటం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈను కొండ నాగేశ్వర్ రెడ్డి, కరివేద మైహిపాల్ రెడ్డి, పుల్లెల పవన్ కుమార్, సొల్లు అజయ్ వర్మ, ముత్యాల జగన్ రెడ్డి, సోమరాజు రెడ్డి, పకిడి మహేందర్, పుల్లెల రాము, బొమ్మిడి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం గన్నేరువరం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ పార్టీ జెండాను ఎగరవేశారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుక

### జెండా ఆవిష్కరించిన పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు



**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం):** భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, కార్యకర్తలకు స్వీట్ పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు, కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, గణపతి మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం పుట్టిన పార్టీ బిజెపి పార్టీ అని, ఇది పూర్వం ఉన్న భారతీయ జనసంఘ్ నుండి ఉద్భవించిందని, జనసంఘ్ ప్రధానంగా హిందుత్వ భావజాలం సాంస్కృతిక, సంప్రదాయ పరిరక్షణ, జాతీయతను ప్రోత్సహించింది. ఇది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సిద్ధాంతాల ప్రభావంతో ఏర్పడింది. తరువాత 1977లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించిన తరువాత, దానిని వ్యతిరేకిస్తూ జనసంఘ్ ఇతర పార్టీలతో కలిసి జనతా పార్టీగా మారిందని, 1980 ఏప్రిల్ 06 వ తేదీన స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి మరియు గౌరవ లాల్ కృష్ణ అద్వాని గార్లు భారతీయ జనతా పార్టీని స్థాపించి, మొదటి అధ్యక్షులుగా అటల్ బిహారీ వాజపేయి సేవలందించారని, వారి ఆలోచనలకు అనుగుణంగా ఈరోజు వారు కన్న కలలు సాకారం చేస్తూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా, 350 పైగా లోకసభ ఎంపీలను గెలుచుకొని, మూడు సార్లు మోడీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు, ఈకార్యక్రమంలో జిల్లా, పట్టణ పధాదికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ ఏఈ ఆయూబ్‌ఖాన్‌కు ఘన వీడ్కోలు



**కరీంనగర్, ఏప్రిల్ 6(నినాదం ):** కరీంనగర్ నగరపాలక సంస్థలో సహాయ ఇంజనీర్‌గా దీర్ఘకాలం సేవలందించిన ఎం.డి. ఆయూబ్ ఖాన్ పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని కళాభారతి వేదికగా కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి యాదగిరి సునీల్‌రావు హాజరై, ఆయూబ్ ఖాన్‌ను దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సామీతో పాటు మహేందర్, తిరుమల రాజేశం, కొత్త అనిల్, శ్రీనివాస్, కర్రె అనిల్, పద్మ (48వ డివిజన్ కార్పొరేటర్) తదితరులు పాల్గొని ఆయూబ్ ఖాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ ఏఈ రాజశేఖర్‌ని సన్మానించిన పాలకవర్గం



**బుగ్గారం, ఏప్రిల్ 6(నినాదం ):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం విద్యుత్ ఏఈ రాజశేఖర్ ను సోమవారం నాడు సర్పంచ్ నక్క రాజవ్వ-రాజయ్య,ఉపసర్పంచ్ జంగా లావణ్య- శ్రీనివాస్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్ మాట్లాడుతూ విద్యుత్ ఏ ఈ రాజశేఖర్ బుగ్గారం మండలంలో సుమారు 150 పైగా విద్యుత్ పోల్లు ఏర్పరిచి రైతులకు మండల ప్రజలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా లైన్మెన్ మరియు ఇతరేతర విద్యుత్ సిబ్బందిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సూచనలు సలహాలు అందజేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పునరుత్థాన వేడుకలు

### ఇంద్రానగర్‌లో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు.. ప్రేమ, ఆశ సందేశం పంచిన సంఘ పాస్టర్



**గోదావరిఖని ఏప్రిల్ 6 (నినాదం):** రామగుండం ఇంద్రానగర్‌లోని హోలీ ఫైర్ ఫెలోషిప్ సంఘంలో పునరుతాన ఆదివారాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రభువైన యేసుక్రీస్తు మృతిపై విజయం సాధించి తిరిగి లేచిన మహిమను స్మరించుకుంటూ విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు పాస్టర్ దేవవర కుమార్ సందేశమిస్తూ, పునరుత్థానం క్రైస్తవ విశ్వాసానికి మూలస్తంభమని, అది నూతన జీవితం, ఆశ, ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ధర్మమార్గంలో నడుచుకుంటూ సేవాభావంతో జీవించాలని పిలుపునిచ్చారు. సిస్టర్ సంధ్యా రాణి ప్రార్థనలు నిర్వహించి సమాజ శ్రేయ స్సు కోసం దేవుని ఆశీర్వాదాలు కోరారు. కార్యక్రమంలో సంఘసభ్యులు ఎస్తేర్, జోసెఫ్,పద్మ, స్వప్న, సీను, కుమార్ తదితరులు పాల్గొని ఆరాధనలో భాగస్వా ములయ్యారు. భక్తి గీతాల గానం, సాక్ష్య వాక్యాలు కార్యక్రమానికి ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించాయి. చివరగా సంఘ పెద్దలు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## విప్లవాత్మక సంస్కరణలు బిజెపితోనే సాధ్యం

-బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 06 (నినాదం):** భారతీయ జనతా పార్టీ 47వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా బీజేపీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు భారతీయ జనతా పార్టీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు, ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని ప్రపంచంలో మూడో ఆర్థిక శక్తిగా నిలిపిన ఘనత భారతీయ జనతా పార్టీదని అన్నారు. పార్టీ స్థాపించినపుడు 2 స్థానాలతో మొదలై నేడు వరుసగా మూడు సార్లు కేంద్రంలో అధికారంలోకి రావడంలో కార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో సైతం అధికారంలో వచ్చే దిశగా కార్యకర్తలు సమిష్టిగా సమాయత్తం అవ్వాలని సూచించారు. పల్లెల నుండి పట్టణాల వరకు పార్టీ బలోపేతానికి ఇంకా కృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారు వారి ఇంటి పై పార్టీ జెండాను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, పట్టణ బీజేపీ కౌన్సిలర్లు,జిల్లా మరియు పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 06 (నినాదం):** నిర్మల్ నియోజక వర్గంలోని నిర్మల్ టౌన్, నిర్మల్ రూరల్, సారంగాపూర్, దిలావర్ పూర్, నర్సాపూర్, లక్ష్మణ్ చందా, మామడ, సోన్ మండలాలకు చెందిన 102 మంది లబ్దిదారులకు లిరూ. 25,86,000/- ల జవీ=ఖీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, జిల్లా పట్టణ బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు, పట్టణ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఆహార నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండ కూడదు

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఈట్ రైట్ కార్యక్రమాన్ని కచ్చితంగా అమలు చేయాలి

సోషల్ మీడియాలో చిన్న విషయాలు కూడా పెద్ద సమస్యలుగా మారుతున్నాయి

మెనూ ప్రకారం 100 శాతం ఆహారం అందించాలి





**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ 06(నినాదం):** జిల్లాలో సుమారు 12 వేల మంది విద్యార్థులు రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో చదువు తున్నందున, వారికి అందించే ఆహార నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కేజీబీవీ,గురుకుల విద్యా సంస్థలు, ఆదర్శ పాఠశాలల వంట మనుషులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆహార విషబాధ, వాంతులు, తాగునీటి సమస్యలు వంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం చిన్న చిన్న విషయాలు కూడా సామాజిక మాధ్య మాల్లో పెద్ద సమస్యలుగా మారుతున్నా యని, రాజకీయ కారణాలతో అవి మరింత విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంచిర్యాల జిల్లాలో విద్యార్థులు బయట ఆహారం తీసుకొని అస్వస్థతకు గురైన ప్పటికీ, ప్రభుత్వ పాఠశాలలపై విమర్శలు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వంటలో ఉపయోగించే కూరగాయలు, గుడ్లు, మాంసం వంటి పదార్థాలను పరిశుభ్రమైన వాతావరణంలో నిల్వ చేయాలని, వంట విధానం, పదార్థాల నాణ్యతపై వంట మను షులు అత్యంత జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా మాంసాహార వంటకాలు మరింత శ్రద్ధతో తయారు చేయాలని సూచిం చారు. విద్యార్థుల వ్యక్తి గత పరిశుభ్రత, ముఖ్యంగా గోర్లు వంటి అంశాలపై కూడా పర్యవేక్షణ అవసరమని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న నేప థ్యంలో మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశమున్నందున,వంట ప్రక్రియలో ద్విగుణిత జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. చిన్న పొరపాట్లు కూడా పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం డైట్ ఛార్జీలు పెంచి,చెల్లింపులు సమయానికి చేస్తున్నందున, నిర్ణయించిన మెనూను ఎట్టి పరిస్థితు ల్లోనూ 100 శాతం పాటించాలని, అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు ఒకే సాధారణ మెనూను అమలు చేయాలని ఆదేశిం చారు. గత ఏడాది ముత్తారం కేజీబీవీలో జరిగిన ఆహార విషబాధ ఘటన పునరా వృతం కాకుండా,ప్రతి రోజు అప్రమత్తంగా ఉండాలని వంట మనుషులకు సూచిం చారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అరవింద్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ 06(నినాదం) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వాక్ థాన్ కార్యక్రమం ను, స్థానిక ప్రభుత్వ ఐ.టి.ఐ, మైదానం నుండి జిల్లా ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె.ప్రమోద్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈ నేల 6 నుండి 11 వరకు వివిధ కార్యక్ర మాల ద్వారా ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా ఈ రోజు ఫుడ్ సేఫ్టీ డే,నిర్వహించామని తెలిపారు. అలాగే ఈ రోజు ఫుడ్ రిజిస్ట్రేషన్ మేళా,హాస్టల్ లలో వుండే ఫుడ్ హ్యాండ్లర్స్ కు శిక్షణ, సంబంధిత శాఖ ద్వారా హోటల్ ల తనకి నిర్వహిస్తాం అని అన్నారు. సరైన ఆహారం ను, సరైన సమయంలో,సరైన మోతాదులో తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడు కోవాలి అని సూచించారు. జంక్ ఫుడ్ మానెయ్యాలి,తక్కువ ఉప్పు,తక్కువ చక్కెర వాడాలి అన్నారు. ఆహారం లో ప్రతిరోజూ పండ్లు,కూరగాయలు ఉండేలా చూసుకోవాలి అన్నారు. వంటల్లో అధిక ఆయిల్ వాడకం అంటే ప్రమాదం అన్నారు. బయట ఫుడ్ కంటే ఇంటి ఆహారం మంచిది. ఖరీదు అయిన పండ్లు యే తినాలి అని ఏమి లేదు, ఆ యా సీజన్ లో లభించే పండ్లు తిన్నా మంచి పోషక విలువలు లభిస్తాయి అన్నారు. సరియైన ఆహారం తీసుకోవడం, రోజు 30 నిముషములు కనీస వ్యాయామం లేదా నడవడం చాలా మంచిది దీని వలన అసంక్రమిత వ్యాధులు ముఖ్యంగా మధుమేహం,రక్తపోటు, క్యాన్సర్, ఊబకాయం,పోషకాహార లోపం,రక్త హీనత ల నుండి కాపాడు కోవచ్చు అని అన్నారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్ రాజమౌళి,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కావేటి రాజగోపాల్,లయన్స్ క్లబ్ సభ్యులు బోడ కుంట రామకృష్ణ,మీచాల సత్య నారాయణ, రేకులపల్లి శశాంక్ పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న

## రెండు టిప్పర్ల పట్టివేత

ఎస్సై చంద్రకుమార్

ముగ్గురు పై కేసు నమోదు



**సుల్తానాబాద్, ఏప్రిల్ 06(నినాదం):** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామ శివారులో నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్నారు అన్న సమాచారం మేరకు ఎస్సై చంద్రకుమార్ తన సిబ్బంది తో సహా వెళ్లి రెండు మట్టితో కూడినటు వంటి టిప్పర్లు పట్టుకొని డ్రైవర్లు మరియు ఓనర్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ఎవరైనా అనుమతులు లేకుండా మట్టి లేదా ఇసుక అక్రమ రవాణా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ 06(నినాదం):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి పట్టణం రాజీవ్ నగర్ కు చెందిన ఆర్.రాధ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ,దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్, తహసిలార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అంతర్గాం మండలం విస్సంపేట గ్రామానికి చెందిన పి.కిట్టయ్య తాము బర్రెలు కాసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తమకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో శక్తివంతమైన రాజకీయ పార్టీ బిజెపి

-బిజెపి జిల్లా మన్‌కి బాత్ కన్వీనర్ మిట్టేపల్లి ప్రవీణ్‌కుమార్



**సుల్తానాబాద్, ఏప్రిల్ 06(నినాదం):** భారతదేశంలోనే భారతీయ జనతా పార్టీ అతిపెద్ద శక్తి వంతమైన రాజకీయపార్టీగా ఎదిగిందని బిజెపి యువ నాయకుడు, పెద్దపల్లి జిల్లా మన్ కి కన్వీన ర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పూసాల రోడ్డులో గల బిజెపి ఆఫీస్ ముందు ఆ యన జెండా ఆవిష్క రించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,1980 ఏప్రిల్ ఆరవ తేదీన ఆవిర్భవించి న బిజెపిపార్టీ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్దరా జకీయపార్టీగా మహావృక్షంగాఎదిగిందని అన్నా రు. భారతదేశ అభివృద్ధిలో బిజెపి పార్టీ కీలక పా త్ర పోషిస్తుందనీ అన్నారు. రాబోవు కాలంలో పెద్ద పల్లి జిల్లాలో అన్ని శాసనసభస్థానాలు బిజెపి కైవ సం చేసుకుంటుందని, ఆదిశగా బిజెపి నాయకు లు, కార్యకర్తలు తీవ్రంగా శ్రమిస్తున్నారని అన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, మున్సిపాలిటీ నాయకులు కార్యక ర్తలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ఆరోగ్య వారోత్సవాల్లో యోగా కార్యక్రమం నిర్వహణ

ప్రపంచ హోమియో దినోత్సవం

10న ప్రత్యేక వైద్య శిబిరం



**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్ 06(నినాదం):** 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఆరోగ్యంపై శ్రద్ధ పెంచుకొని ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని, జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఆరోగ్య వారోత్సవాల సందర్భంగా సోమవారం,జిల్లా కలెక్టర్ ఆయుష్ వైద్యులతో కలిసి తన కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఈనెల ఏప్రిల్ 10,శుక్రవారం రోజున ఉదయం 6:30 గంటలకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో యోగా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రపంచ హోమియో దినోత్సవాన్ని పురస్కరించుకుని అదే రోజు ఉదయం 9:30 గంటలకు పెద్దపల్లి పట్టణంలోని ఆయుష్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో నిష్ణా తులైన ఆయుర్వేద, హోమియో,యునాని వైద్యులచే ఉచిత కన్సల్టేషన్ అందించబడుతుందని, అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయబడతాయని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులైన కీళ్ల వాతం,కీళ్ల నొప్పులు, నడుము నొప్పి,మెడ నొప్పి, చర్మ వ్యాధులు,జీర్ణకోశ సమస్యలు, శ్వాసకోశ వ్యాధులు,పైల్స్,ఫిస్టులా, స్త్రీల ఋతు సంబంధ వ్యాధులు, సంతాన సమస్యలు,బీపీ,షుగర్ తదితర వ్యాధులకు సంబంధించి చికిత్సలు అందించబడతాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ముఖ్యంగా పెద్దపల్లి పట్టణం పరిసర గ్రామాల ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్లు పాల్గొన్నారు.

మంచిరామి గ్రామాన్ని సందర్శించిన

## ఎంపీడీవో దివ్య దర్శన్ రావు




**సుల్తానాబాద్, ఏప్రిల్ 06(నినాదం):** మంచిరామి గ్రామాన్ని ఎంపీడీవో దివ్య దర్శన్ రా వు సోమవారం సందర్శించారు. జన గణన 20 27లో భాగంగా సుల్తానాబాద్ మండలం మంచ రామి గ్రామంలో ఎంపిడిఓ, స్పెషల్ టెక్నికల్ అసిస్టెంట్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గృహ గణన నిర్వహణపై గ్రామస్థులకు అవసర మైన సూచనలు, సలహాలు అందించారు. ఈ కా ర్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యం వహించగా ఎంపిడిఓని శాలువాతో ఘనంగా స న్మానించారు. అనంతరం గ్రామ సమస్యలు, అభి వృద్ధి కార్యక్ర మాలపై అధికారులు, ప్రజాప్రతి నిధు లతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టం అంచనా వేసి

## రైతులకు నష్ట పరిహారం చెల్లించండి

-కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన ఆకుల స్వామి వివేక్ పటేల్



**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 06(నినాదం) :** ఇటీవల కురిసిన అకాల వర్షం, ఈదురుగాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జాతీయ బిసి సంఘం నేషనల్ కోఆర్డినేటర్ స్వామి డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు రైతులను ఆదుకోవాలని వినతిపత్రం అందించారు. వ్యవసాయ అధికారులతో వెంటనే మండలాల్లో పంట నష్టాన్ని అంచనా వేసి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించి, రైతులకు నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. చేతికొచ్చిన పంట కళ్ళముందే రాలిపోతుంటే ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో రైతన్నలు కన్నీరు మున్నీరవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మక్కజొన్న,పప్పుధాన్యాలు నేలకూలిపోవడం,తడిసిపోవడం, మామిడి రాలిపోవడం వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టపోయారని,ముఖ్యంగా మిర్చి,పత్తి వంటి వాణిజ్య పంటలు నాణ్యత కోల్పోయి రైతులు నష్టపోయారని కలెక్టర్ కి వివరించారు. ప్రధానంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో దాదాపుగా 1000 ఎకరాలకు మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందని, నష్టపరిహారం క్రింద రూ. 40 వేల రూపాయలు ప్రభుత్వం తరపున అందజేయాలన్నారు.

## విద్యార్థినుల భద్రతకు అధిక ప్రాధాన్యత

చెన్నూరులో షీ టీమ్ అవగాహన సదస్సు



**చెన్నూర్ ఏప్రిల్ 06 (నినాదం) :** చెన్నూరు పట్టణంలో నీ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశా లలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు డీసీపీ ఎ.భాస్కర్ పర్యవేక్షణలో చెన్నూరు పట్టణ సీఐ బన్సీలాల్ షీ టీమ్ ఎస్.ఐ.లు హైమ ఉషారాణి ఆధ్వర్యంలో చెన్నూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల కళాశాలలో ఇటీవల చోటుచే సుకున్న సంఘటనలు ఒక విద్యార్థిని క్రిమిసం హారక మందు తాగి మృతి చెందడం మరో ఎనిమిదో తరగతి విద్యార్థిని హాస్టల్‌లో ఆత్మహ త్యాయత్నం చేయడం వంటి ఘటనలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థినుల్లో మనోధైర్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్, షీ టీమ్ అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ బన్సీలాల్ ఎస్.ఐ.లు మాట్లాడుతూ పరీక్షల్లో తక్కువ మార్కులు రావడం లేదా ఏదైనా విషయంలో ఓడిపోవడం జీవితాంతం ప్రభావం చూపదని, అది ఒక నేర్చుకునే ప్రక్రియ మాత్రమే నని వివరించారు. ప్రతి సమస్యను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని విద్యార్థినులకు సూచించారు. విద్యార్థినులకు యోగా, ధ్యానం మరియు శ్వాస వ్యాయామాల ద్వారా ఒత్తిడిని ఎలా తగ్గించుకోవచ్చో వివరించారు. తమ సమస్యలను మనసులో దాచుకోకుండా నమ్మక మైన స్నేహితులు, ఉపాధ్యాయులతో పంచుకోవా లని సూచించారు. షీ టీమ్ సేవలు మరియు వాటి ఉద్దేశాన్ని వివరించి, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్ నంబర్ 871 26 59385లను సంప్రదించాలని సూచించారు సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తత అవసరమని, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో గుర్తుతెలియని వ్యక్తులతో స్నేహం చేయడం, వ్యక్తిగత వివరాలు మరియు ఫో టోలు పంచుకోవడం వంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సిబ్బంది, పట్టణ పోలీసులు పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

తెలంగాణలో

## బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



**మంచిర్యాల, ఏప్రిల్ 6(నినాదం):** వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి ఖాయం అని రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పల డివిజన్లలో జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్ తో కలిసి జెండా గద్దెలను ప్రారంభించి బిజెపి జెండాలను ఎగురవేయడం జరిగింది. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...కార్యకర్తల కృషి వల్లే బిజెపి పార్టీ కేంద్రంలో మరియు అత్యధిక రాష్టాల్లో అధికారంలో ఉందని అన్నారు. మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అంత్యోదయ అనే సిద్ధాంతంతో చిట్ట చివరి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజల కోసం పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని అన్నారు.

## పెద్దవాగు వద్ద హెచ్చరిక బోర్డులు

**కాగజ్ నగర్ ఏప్రిల్ 6(నినాదం):** కాగజ్ నగర్ మండలం బట్టుపల్లిలో పెద్దవాగు ప్రాంతంలో నీటి లోతు ఎక్కువగా ఉండటం, నీటి ప్రవాహం అంచనా వేయలేకపోవడం వల్ల తరచూ విషాద సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీనిని తీవ్రంగా పరిగణించిన ఎస్ఐ సందీప్ సోమవారం నాడు స్వయంగా వెళ్లి అక్కడ హెచ్చరిక బోర్డులను అమర్చారు. కేవలం బోర్డులు పెట్టడమే కాకుండా, గ్రామస్థులు మరియు ముఖ్యంగా యువత ఈ విషయాన్ని గమనించి తమ ప్రాణాలను ప్రమాదంలో పడేసుకోవద్దని, పోలీసు యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంథని టౌన్ ఏప్రిల్ 06 (నినాదం):** కేంద్ర ,రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మంథని పట్టణంలో బిజెపి మండల అధ్యక్షుడు సబ్బాని సంతోష్, వీరబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్స్ పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పురవీధుల గుండా పార్టీ జెండాలు చేతపట్టి పార్టీ నినాదాలతో కార్యకర్త లు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఏకాత్మ మానవతా వాదం , నేషనల్ ఫస్ట్ , జాతి సమైక్యత, విలువలతో కూడిన రాజకీయం , అంత్యోదయ పథకం వంటి సిద్ధాంతాలతో 1980 ఏప్రిల్ 6వ తేదీన దేశసేవకై పురుడు పోసుకున్న భారతీయ జనతా పార్టీ నేటికీ 46 వసంతాలు పూర్తి చేసుకుని 47 వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా పార్టీ కార్యకర్తలకు మంథని నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్ , చిలువేరు సతీష్ , ఎడ్ల సదాశివ్ నారమళ్ళ కృష్ణ , బూడిద తిరుపతి ,పట్టణ ప్రధాన కార్యదర్శులు సామల అశోక్ ,ఎడ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సీఐ, ఎస్సై



**చెన్నూర్ ఏప్రిల్ 06 (నినాదం) :** కోటపల్లి మండలంలోనీ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థినులకు కోటపల్లి పోలీసులు విద్యార్థులలో ఆత్మ ధైర్యాన్ని నింపడానికి మరియు పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంచే దిశగా పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. కృష్ణ కోటపల్లి ఎస్సై రాజశేఖర్ ఈ కార్యక్రమం చేపట్టారు. సోమవారం కోటపల్లి మం డల కేంద్రంలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌ను వారు సంద ర్శించి, విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ధైర్యంగా ఉండండి. ఆత్మహత్యలు పరిష్కారం కాదు ఈ సందర్భంగా సీఐ కృష్ణ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి భవిష్యత్తు ప్రణాళికలు, చదువు ప్రాముఖ్యత క్రమశిక్షణ గురించి వివరించారు.



# ప్రజావాణి ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 6 (నినాదం)**

ప్రజావాణికి వివిధ సమస్యలపై వచ్చిన ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసి సమావేశపు మందిరంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 103 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలోనే సంబంధిత అధికారులు ఫిర్యాదులను పరిష్కరిస్తే ప్రజలు చిన్న చిన్న సమస్యలకే ఇక్కడి వరకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. ఆయా శాఖల అధికారులు క్రమం తప్పకుండా తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించుకుని తమ శాఖల పరిధిలో వచ్చిన ప్రజావాణి ఆర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 6వ తేదీ నుంచి ఆరోగ్య వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ, ఎయిడ్స్, యోగా, తదితర అంశాలపై వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్యలు ఉత్పన్నమవకుండా అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ప్రజలు ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు అవగాహన కలిగిస్తూ, అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేయాలన్నారు. తహసిల్దార్ లు, ఎంపీడీవోలు ఇతర ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలను తరచూ సందర్శిస్తూ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా పాత ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినప్పటికీ కొన్ని శాఖల అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడం సరికాదన్నారు. సెన్సస్ పై ఆయా మండలాల సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్ లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సంబంధిత శాఖల అధికారులు సహకరించాలన్నారు.

# అక్రమ ఇసుక రవాణా ఎఫెక్ట్

## ఇద్దరు కానిస్టేబుల్‌ల సస్పెండ్?

**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం)**



జమ్మికుంట మండల పరిధిలోని నాగంపేట గ్రామం వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ నుండి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్స్ వాటిని ఆపక పోవడం పై జిల్లా ఉన్నతాధికారులకు కొంతమంది వీడియోలు తీసి పంపడం వల్ల విచారణ జరిపిన జిల్లా పోలీస్ అధికారి ఇద్దరు కానిస్టేబుల్ సస్పెండ్ చేసినట్లు సమాచారం.? జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగపేట గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఇద్దరు కానిస్టేబుల్ లు ఒకేసారి సుమారు 40 ఇసుక ట్రాక్టర్లను చెక్ పోస్ట్ దాటించడం దానిని కొంతమంది వీడియోలు తీసి సబ్ డివిజన్ అధికారితో పాటు జిల్లా సిపి కి పంపడంతో దానిపై విచారణ జరిపిన పోలీస్ కమిషనర్ డ్యూటీలో ఉన్న ఇద్దరు కానిస్టేబుల్ లను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. ఈ సంఘటన జరిగి సుమారు నాలుగు రోజులు అవుతున్నప్పటికీ సోమవారం ఇద్దరి పోలీసులపై సిపి క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిసింది.?

# పేదవారి సొంతింటి కలను నెర వేర్చిన

# మహోన్నత నాయకుడు కేసీఆర్

## ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమే.... బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్







**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 6 (నినాదం)**

జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి బహదూర్ పల్లిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంను ఆదివారం సాయంత్రం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నెరవేర్చేందుకు విలువైన ప్రభుత్వ భూములను కేటాయింప చేసి విశాలవంతమైన రెండు పడక గదులను నిర్మింప చేసి పేదవాడి ఆత్మగౌరవాన్ని చాటేలా వారి సొంతింటి కలను నెరవేర్చిన మహోన్నత నాయకులు కేసీఆర్ అని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలోని మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఇప్పటికే విద్యుత్ మీటర్ల, ఆస్తి పన్ను, మంజీరా నీటి సరఫరా వంటి ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలిస్తూ పరిష్కరిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలోని లబ్ధిదారులంతా ఒక తాటిపై ఉన్నట్లయితే అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మా రావు, మాజీ కౌన్సిలర్లు సగ్గిడి శ్రీనివాస్, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సగ్గిడి క్రిష్ణ, కొమురయ్య యాదవ్, నాయకులు శ్యామ్, ద్వారక్, నర్సింగ్ రావు, జనార్దన్, శ్రీకాంత్, శ్రవణ్, సద్దాం, 2బిహెచ్కే సొసైటీ సభ్యులు ప్రసాద్, దేవ కుమార్, ముస్తఫా, జహంగీర్ భాయ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలుపై

# కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నలగొండ ప్రతినిధి ఏప్రిల్ 6 (నినాదం)**

2025– 26 రబీ ధాన్యం సేకరణ ప్రారంభమైనందున ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 9963407064 నెంబర్ కు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.సోమవారం ఆయన జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో రబీ ధాన్యం కొనుగోలుపై ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం రబీలో రైతులు పండించిన ధాన్యానికి క్వింటాలకు గ్రేడ్ "ఏ" రకానికి 2389/- రూపాయలు, సాధారణ రకానికి 2369/- రూపాయల కనీసం మద్దతు ధరను ప్రకటించిందని, ఇదే కాకుండా సన్నధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాల్ కు 500/- రూపాయలు బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, దాన్యంలో ఎలాంటి తాలు,తరుగు, తేమ వంటివి లేకుండా చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలతో పాటు, టార్పాలిన్లు, అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ధాన్యం అమ్మకంలో సమస్యలుంటే పైన పేర్కొన్న కంట్రోల్ రూమ్ కు ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని ఆయన రైతులకు



సూచించారు. ఫిర్యాదుల విభాగానికి వచ్చే ఫోన్ నెంబర్లు అన్నింటిని రికార్డు రూపంలో నమోదు చేయాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే వెంటనే అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని, కంట్రోల్ రూమ్ లో 24 గంటలు విధులు నిర్వహించే విధంగా సిబ్బందికి విధులు కేటాయించాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ రాంపతి తదితరులు ఉన్నారు.



# ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్

**నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 6 (నినాదం)**

జిల్లాలో రైతుల ధాన్యానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను చెల్లించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రైస్ మిల్లు ఓనర్లను ఆదేశించారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని మహా తేజ రైస్ మిల్లునుఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గన్ని బ్యాగుల నిల్వ గదులను బియ్యం నిల్వలను పరిశీలించారు. మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మిల్లర్లు అందరూ ప్రభుత్వానికి పూర్తి సహకారం అందిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని కోరారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి కనీసం రెండు నుండి మూడు రైస్ మిల్లులను అనుసంధానం చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.ఈ సీజన్ ముగిసే వరకు మిల్లర్లు కలిసికట్టుగా పనిచేసి, ధాన్యం కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ఎటువంటి రాజీ ఉండదని ఆయన తెలిపారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, డిఎం రామ్ పతి నాయక్, రైస్ మిల్లర్స్ బండారు కుశలయ్య, గౌరు శ్రీనివాస్ శ్రీరామ్, బాబి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# లవ్ ఇన్సూరెన్స్ ప్రేక్షకులకు

# నచ్చుతుంది: దిల్ రాజు

'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అంటూ ప్రేక్షకులను కొత్త కాన్సెప్ట్ మూవీతో అలరించేందుకు సిద్ధమయ్యారు ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి. వీరిద్దరూ జంటగా నటించిన ఈ చిత్రాన్ని విఘ్నేశ్ శివన్ తెరకెక్కించారు. నయనతార, ఎస్ఎస్ లలిత్ కుమార్ నిర్మించారు. ఈనెల 10న రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు దిల్ రాజు, అనిల్ రావిపూడి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ.. ప్రదీప్ రంగనాథన్ నటించిన 'లవ్ టుడే' ప్రేక్షకులకు నచ్చుతుందని ముందే ఊహించినట్లు తెలిపారు. అందుకే తెలుగులో డబ్ చేయించినట్లు చెప్పారు.



# పెద్ది డిజిటల్ హక్కుల కోసం

# నెట్‌ఫ్లిక్స్ పోటీ

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం రిలీజ్‌కు ముందే టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టిస్తుంది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ అంచనాలను మరింత పెంచేలా ఓటీటీ హక్కుల విషయంలో భారీ డీల్ కుదిరినట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'పెద్ది' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం ఏకంగా రూ.130 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక వినిపిస్తోంది. తెలుగుతో పాటు ఇతర భాషల హక్కులు కలిపి ఈ డీల్ కుదిరిందని చెబుతున్నారు. ఒక తెలుగు సినిమా కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే ఇంత భారీ మొత్తాన్ని రాబట్టడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది.ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే, సినిమా థియేటర్లలో సాధించే విజయాన్ని బట్టి అదనంగా రూ.20 కోట్ల బోనస్ ఇవ్వాలని కూడా నెట్‌ఫ్లిక్స ప్రతిపాదించిందట. అంటే 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిస్తే, మొత్తం డిజిటల్ డీల్ విలువ రూ.150 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది రామ్ చరణ్‌కు ఉన్న గ్లోబల్ మార్కెట్ క్రేజ్‌ను మరోసారి నిరూపిస్తోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఈ కాంబినేషన్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుని, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్ చరణ్ 'పెద్ది పహిల్వాన్'గా, అలాగే క్రికెటర్‌గా రెండు భిన్నమైన షేడ్స్‌లో కనిపించబోతున్నాడు. నటన, బాడీ లాంగ్వేజ్ పరంగా ఇది ఆయన కెరీర్‌లో మరో కొత్త ఛాలెంజ్‌గా భావిస్తున్నారు అభిమానులు. ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, థియేటర్లలో విడుదలైన నాలుగు వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉంది.

NINADAM CINEMA

# వారాణాసిలో మరో

# బాలీవుడ్ నటి

మహేష్ బాబు హీరోగా రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న అడ్వెంచర్ ఎపిక 'వారణాసి'. ఈ చిత్రాన్ని రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఐమ్యాక్స ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తుండగా, ఆర్. మాధవన్ కూడా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీ పై రోజుకో ఆసక్తికర వార్త



బయటకు వస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ లోని రామోజీ ఫిలిం సిటీలో వేసిన భారీ వారణాసి సెట్‌లో మహేష్ బాబు (రుద్ర), ప్రియాంక చోప్రా (మందాకిని)లపై కీలక సన్నివేశాలను రాజమౌళి చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ ముగియగానే ఒక గ్రాండ్ సాంగ్ షఉటింగ్ జరగనుందని, అందులో మహేష్ బాబు సరసన నటించేందుకు మరో బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌ను చిత్రబృందం సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రియాంక చోప్రా తన పాత్ర కోసం ఒక అదిరిపోయే డ్యాన్స్ నెంబర్ ఉండాలని కోరగా, ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ఇక హాలీవుడ్ స్థాయి విజువల్స్ కోసం అంటార్కిటికా వంటి లొకేషన్లలో కూడా షఉటింగ్ జరిపిన జక్కన్న, ఈ స్పెషల్ సాంగ్‌ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దబోతున్నారట. ఏప్రిల్ 7, 2027న ఉగాది కానుకగా విడుదల కాబోతున్న ఈ చిత్రం, భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



# భాషల మధ్య హద్దులు

# చెరిపేయాలన్నదే

# నా ఎజెండా

## మృణాల్ ఠాకూర్

''ప్రేమకథలు నాకు కొత్త కాదు. అందులో ఈ సినిమా భిన్నం. 'సీతారామం'లో పోషించిన సీత తరహా పాత్రలో నన్ను చూడాలని చాలామందికి ఉంటుంది. దానికి భిన్నమైన ఓ కొత్త పాత్రలో చూడాలనుకునేవాళ్లూ చాలా మందే. అలాంటివాళ్ల కోసమే ఈ సినిమా. హిందీ, తెలుగు భాషల్లో చిత్రీకరణ చేశాం. దాంతో ప్రతీ సన్నివేశాన్ని రెండు సార్లు చేస్తున్నప్పుడు ఓ రివిజన్‌లా అనిపించేది. ఈ ప్రయాణాన్ని చాలా ఆస్వాదించా. భాషల మధ్య హద్దులు చెరిపేయాలన్నదే నటిగా నా ఎజెండా. ఈమధ్య ఓ వేడుకలోనూ ఇదే విషయాన్ని చెప్పా. 'మాకు దక్షిణాది సినిమాల్నీ బాగా పరిచయం చేశావు' అంటూ ఒకరు నన్ను హత్తుకుని మెచ్చుకున్నారు. నా సినిమాని ఏ భాషలో చూసినా ప్రేక్షకులు ఆ భావోద్వేగాల్ని ఆస్వాదించాలన్నదే నా తపన. అది దృష్టిలో పెట్టుకునే కథల్ని ఎంపిక చేసుకుంటున్నా. మరాఠీ అమ్మాయినైన నేను నా ప్రాంతం, భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులకు చేరువయ్యాననే విషయం గుర్తొచ్చినప్పుడల్లా ఎంతో గర్వంగా ఉంటుంది'' అన్నారు మృణాల్.

# రాకాసకు మంచి ఓపెనింగ్స్

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. తాజాగా ఆమె నిర్మించిన 'రాకాస' సినిమా విడుదలైన తొలి రోజునుంచే సూపర్ హిట్ టాక తెచ్చుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తోంది. 'రాకాస' చిత్రాన్ని ఓటీటీ సిరీస్‌లతో గుర్తింపు తెచ్చుకున్న మానస శర్మ తెరకెక్కించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్ హీరోగా నటించగా, నయన్ సారిక హీరోయిన్‌గా మెప్పించారు. హారర్, కామెడీ, ఫాంటసీ మేళవింపుతో రూపొందిన ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, గెటప్ శ్రీను, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి కీలక పాత్రల్లో నటించారు. ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదలైన 'రాకాస' సినిమా, గ్లింప్స్, టీజర్, ట్రైలర్‌తో ముందుగానే మంచి అంచనాలు ఏర్పరచుకుంది. విడుదలైన తర్వాత ఆ అంచనాలను మించి ప్రేక్షకులను అలరించడంతో తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఓవర్సీస్‌లో కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'రాకాస' సినిమా కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.10.30 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. శుక్ర, శనివారాల్లో వచ్చిన రెస్పాన్స్ ఆదివారం మరింత పెరగడంతో వసూళ్లు వేగంగా పెరుగుతున్నాయి. ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా, విడుదలైన తొలి 24 గంటల్లోనే 60 వేలకు పైగా టికెట్స్ అమ్ముడవడం విశేషం.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787